అనుదినం... జనస్వరం

www.navatelangana.com

# నవతెలంగాణ

శనివారం 30-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 269 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

## పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి

### 59 మంది మృతి వంద మందికిపైగా గాయాలు



కరాచీ : పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో శక్తిమంతమైన బాంబు పేలుడు సంభవించింది. ఓ మసీదు ప్రాంగణంలో జరిగిన ఈ ఘటనలో దాదాపు 55 మంది మరణించినట్టు పాక్ మీడియా కథనాలు వెల్లడించాయి. మృతుల్లో ఓ పోలీసు ఉన్నతాధికారి ...13లో

## ఇండియాలోనే కొనసాగుతాం

### పొత్తు ధర్మానికి కట్టుబడి ఉంటాం



- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఇండియా కూటమి విషయంలో పూర్తి నిబద్ధతతో ఉన్నామనీ, పొత్తుకు ధర్మానికి కట్టుబడి ఉన్నామని ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇటీవల పంజాబ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరా డ్రగ్స్ కేసులో అరెస్టు కావడంతో కాంగ్రెస్, ఆప్ మధ్య విభేదాలు ఏర్పాడ్డాయి. ఈ క్రమంలో శుక్రవారం నాడిక్కడ ఢిల్లీ సచివాలయంలోని మీడియా సెంటర్‌లో విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడారు. 'ఇండియా' కూటమితో పొత్తు విషయంలో స్పష్టత ఇచ్చారు. 'ఇండియా కుటమికి పూర్తిగా కట్టుబడి ఉన్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ కూటమికి దూరంగా ఉండేది లేదు. పంజాబ్ పోలీసులు కొందరు కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసిన విషయం నా దృష్టికి వచ్చింది. అందుకు సంబంధించిన వివరాలు నా దగ్గర లేవు. పంజాబ్ పోలీసులే చెప్పాలి. వారినే మీరు అడగండి. మాదకద్రవ్యాలపై భగవంత్ సింగ్ ...13లో

## రాష్ట్రపతి ఆమోదం

### చట్టంగా మారిన మహిళా రిజర్వేషన్ బిల్లు



- గెజిట్ విడుదల చేసిన కేంద్రం

న్యూఢిల్లీ : పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొందిన 'మహిళా రిజర్వేషన్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ఆమోదముద్ర వేశారు. దీంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియమ్ బిల్లు'ను పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో భాగంగా సెప్టెంబర్ 19న లోక్‌సభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం లోక్‌సభ బిల్లును ఆమోదించింది. సెప్టెంబర్ 21న రాజ్యసభలో బిల్లు ప్రవేశపెట్టగా పెద్దలసభ సైతం బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఉభయ సభల ఆమోదం పొందిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. అయితే, చట్టం తక్షణం అమల్లోకి వచ్చే అవకాశాలు మాత్రం లేనట్టే. జనగణన, డీలిమిటేషన్ తరువాత చట్టాన్ని అమల్లోకి తెస్తామని బిల్లుపై చర్చ సందర్భంగా ప్రధాని మోడీ లోక్‌సభకు తెలుపగా, 2024 ఎన్నికలు పూర్తికాగానే జనగణన ప్రారంభిస్తామని హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ప్రస్తుత డీలిమిటేషన్ ...13లో

# 2024లో అసాధ్యం





### రాజ్యాంగ పరమైన సవరణలు చేయాలి

**2024లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అటు లోక్‌సభతో పాటు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని లా కమిషన్ అభిప్రాయప డుతున్నట్టు తెలిసింది. జమిలీ ఎన్నికల నిర్వహణకు సంబంధిం చిన సాధ్యాసాధ్యాల పరిశీలన ప్రక్రియ కొనసాగుతున్నదని న్యాయ కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ రితు రాజ్ అవస్తి తెలిపారు. నివేదికకు కొంత సమయం పడుతుందనీ, ఇందుకు సంబంధించిన పని ప్రస్తుతం జరుగుతోందని చెప్పారు.**

న్యూఢిల్లీ : ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని లా కమిషన్ అభిప్రాయపడింది. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై నివేదిక సమర్పణకు తుది గడువు ఏమీ లేదని న్యాయ కమిషన్ అధ్యక్షులు రితు రాజ్ అవస్తి చెప్పారు. కాగా, లా కమిషన్ వర్గాల సమాచారం ప్రకారం, జమిలి ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగ పరమైన సవరణలు చేయాలని లా కమిషన్ తన నివేదికలో సూచించనుంది. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణపై 2022 డిసెంబర్ 22న లా కమిషన్ ఆరు ప్రశ్నలను జాతీయ రాజకీయ పార్టీలు, కేంద్ర ఎన్నికల కమిషన్, బ్యూరోక్రాట్లు, విద్యావేత్తలు, నిపుణుల ముందు ఉంచింది. దీనిపై ప్రస్తుతం కసరత్తు జరుపుతున్న లా కమిషన్, 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు తమ నివేదికను కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ శాఖకు సమర్పించనుంది.

2029 నుంచి లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేలా లా కమిషన్ ఒక ఫార్ములా రూపొందిస్తున్నట్టు విశ్వనీయ వర్గాలు వెల్లడించాయి. వివిధ రాష్ట్రాల శాసనసభల కాలపరిమితిని పెంచడం, తగ్గించడంతో ఒకేసారి ఎన్నికలు నిర్వహించే సిఫార్సులను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. మరోవైపు లోక్‌సభ, అసెంబ్లీలతో పాటు స్థానిక సంస్థలకు (మున్సిపాలిటీ, జిల్లా పరిషత్, మండల పరిషత్) కూడా ఒకేరకమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు లా కమిషన్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. తద్వారా ఖర్చు, మానవ వనరులను తగ్గించుకోవచ్చని భావిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం వాటిని కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు రాష్ట్రాల ఎన్నికల కమిషన్లు రూపొందిస్తున్నాయి. అయితే, ఈ విషయాలు బయటకు వచ్చినప్పటికీ, కొన్ని సమస్యలు పరిష్కారం కానందున దీనిపై లా కమిషన్ తుది నివేదిక సిద్ధం చేయలేదని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందించే పనిలో ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

దీనికి ముందు, 2018లో 21వ లా కమిషన్ ముసాయిదా నివేదికను కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ శాఖకు సమర్పించింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజాధనం ఆదా అవుతుందని, అడ్మినిస్ట్రేషన్ పైన, భద్రతా బలగాలపైన భారం తగ్గుతుందని, ప్రభుత్వ పథకాలను మరింత కట్టుదిట్టంగా అమలు చేసేందుకు వీలవుతుందని ఆ నివేదికలో తెలిపింది. అయితే ప్రస్తుతం ఉన్న రాజ్యాంగ ఫ్రేమ్‌వర్క్‌లో జమిలి ఎన్నికలు సాధ్యం కాదని కమిషన్ అభిప్రాయపడింది. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లో సంబంధిత నిబంధనలను సవరించాలని కూడా సిఫారసు చేసింది.

## సమ్మతి వయస్సు తగ్గించొద్దు

- పోక్సో చట్టంలో సవరణలు చేయాలి : కేంద్రానికి నివేదిక సమర్పించిన లా కమిషన్

న్యూఢిల్లీ : లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం కింద సమ్మతి వయస్సును 18 ఏండ్ల నుంచి 16కు తగ్గించొద్దని కేంద్ర ప్రభుత్వానికి లా కమిషన్ సూచించింది. ఈ మేరకు పోక్సో చట్టం, ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్‌లపై కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు 22వ లా కమిషన్ నివేదికలను అందజేసింది. అందులో ఇద్దరు వ్యక్తుల మధ్య లైంగిక సంబంధం విషయంలో సమ్మతి వయస్సుపై లా కమిషన్ కీలక సూచనలు చేసింది. లైంగిక కార్యకలాపాల్లో పాల్గొనడానికి అంగీకారం తెలిపే కనీస వయస్సును 18 ఏండ్ల నుంచి 16 ఏండ్లకు తగ్గించాలనే వాదనలను వ్యతిరేకించింది. పోక్సో చట్టం ప్రకారం ప్రస్తుతమున్న సమ్మతి వయస్సును మార్చడం అంత మంచిది కాదని అభిప్రాయపడింది. 'ప్రస్తుతం ఉన్న బాలల రక్షణ చట్టాలు, వివిధ తీర్పులను జాగ్రత్తగా సమీక్షించాం. సమాజాన్ని పీడిస్తున్న పిల్లల దుర్వినియోగం, పిల్లల అక్రమ రవాణా, పిల్లల వ్యభిచారం వంటి వాటిని పరిగణనలోకి ...2లో

## ప్రజలను మోసగించేందుకే..

### మోడీ పర్యటనపై సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ

- విభజన హామీలపై నిర్దిష్ట ప్రకటన చేయాలని డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన ప్రజలను మోసగించడం కోసమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ విమర్శించింది. విభజన సందర్భంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ప్రధాని మోడీకి రాష్ట్రంలో పర్యటించే అర్హత ఉందా?అని ప్రశ్నించింది. విజ్ఞులైన తెలంగాణ ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోడీ వచ్చేనెల ఒకటిన మహబూబ్‌నగర్, మూడున నిజామాబాద్ జిల్లాల పర్యటనకు వస్తున్నారని తెలిపారు. ఇది కేవలం ఎన్నికల ప్రచారం కోసమేనని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సందర్భంలో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, ఎన్టీపీసీ నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, నిమ్జ్, ఐటీఐఆర్, కృష్ణాజలాల నీటి పంపకం, తెలంగాణకు ఇవ్వాల్సిన మెడికల్ కాలేజీలు, రైల్వేలైన్లు వంటి హామీలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. నేటికీ వాటి అమలు ఊసేలేదని విమర్శించారు. అలాగే పోలవరం తరహాలోనే గోదావరి లేదా కృష్ణా నదులపై ప్రాజెక్టులు చేపట్టాలని తెలిపారు. ఇవికాక మరెన్నో వనరులు తెలంగాణకు రావాల్సి ఉందని పేర్కొన్నారు. కానీ వాటిపై ఎలాంటి నిర్దిష్టమైన కార్యాచరణ లేకుండా రాష్ట్రంలో పర్యటించడం ప్రజలను మోసగించడమేనని తెలిపారు. వెనకబడి వలసలకు నెలవైన మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. తుంగభద్రపై నీటి అనుమతి లేని ప్రాజెక్టుకు కర్నాటక ఎన్నికల కోసం జాతీయ హోదా ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ మాత్రం కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కేటాయించకపోవడం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడమేనని విమర్శించారు. రాష్ట్ర పర్యటనకు ముందే విభజన హామీలపై ప్రధాని నిర్దిష్ట ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంగన్‌వాడీల సమ్మె యథాతథం : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె యథాతథంగా కొనసాగుతుందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కారాములు, పాలడుగు భాస్కర్, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె సునీత, పి జయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మె విరమించినట్టు వస్తున్న వార్తల్లో నిజం లేదనీ, అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ రానందున సమ్మె కొనసాగుతుందని తెలిపారు.



తాండూరులో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

## కాంగ్రెస్‌కు 80 సీట్లు ఖాయం

### టీపీసీసీ స్ట్రాటజీ కమిటీ చైర్మెన్ ప్రేమ్‌సాగర్‌రావు ధీమా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 80 సీట్లు వస్తాయని టీపీసీసీ స్ట్రాటజీ కమిటీ చైర్మెన్ ప్రేమ్‌సాగర్‌రావు చెప్పారు. ఈసారి పక్కా ప్రణాళికతో ముందుకుపోతున్నామన్నారు. అవసరమున్న వారితో మాత్రమే పొత్తులుంటాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీలతో పొత్తుల అంశం అధిష్టానం చూసుకుంటుందన్నారు. ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బేగంపేట్ చిరాన్ ఫోర్ట్ క్లబ్‌లో స్ట్రాటజీ కమిటీ సమావేశమైంది. సభ్యులు సాగర్, ఈర్లపల్లి శంకర్, జంగయ్య యాదవ్, ఆడం సంతోష్‌కుమార్, కేఎస్ యాదవ్‌తోపాటు పలువురు కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ ఎన్నికల వ్యూహాలపై రూపొందించిన నివేదికను అక్టోబర్ మొదటి వారంలో అందజేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తుఫాన్‌లా దూసుకుపోతోందన్నారు. పదేండ్ల కాంగ్రెస్ హయాంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. అప్పుడే వడ్ల కొనుగోలు కేంద్రాలున్నాయనీ, ప్రస్తుతం వడ్ల కొనుగోళ్లల్లో పెద్ద స్కాం జరుగుతోందని ఆరోపించారు. సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజల్లో విపరీతమైన స్పందన వస్తోందని చెప్పారు.



## త్వరలో అందరికీ మేలు చేసే శుభవార్త

### ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే మ్యానిఫెస్టో

- కేసీఆర్ నాయకత్వాన్ని మరోసారి బలపరచండి : ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన వివరాలు 13లో..

## కేంద్రంలో మన ప్రమేయంతోనే ప్రభుత్వం

### తెలంగాణ అంటే మోడీకి ఎందుకింత కక్ష?



- వనపర్తిలో పదేండ్ల ప్రగతి మహాసభలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ- వనపర్తి

"రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి తిరిగి అధికారం ఇవ్వాలి.. కేంద్రంలో మన ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏర్పడొద్దు. కేంద్రంలో మనం ఉంటేనే మనకు రావాల్సిన హక్కులు వస్తాయి.. కాంగ్రెస్ అంటే కన్నీళ్లు.. బీఆర్ఎస్ అంటే సాగునీళ్లు" అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం 'పదేండ్ల ప్రగతి' మహాసభలో కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అంటే మైగ్రేషన్, బీఆర్ఎస్ అంటే ఇరిగేషన్ అన్నారు. పాలమూరుకు వస్తున్న ప్రధాని మోడీ పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన 575 టీఎంసీలను కేటాయించాలన్నారు. మోడీకి తెలంగాణ అంటే ఎందుకంత కక్ష అని ప్రశ్నించారు. వాల్మీకీ ...13లో



## అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలి

- అధికారులకు సీఎస్ ఆదేశం
- 3న ఎలక్షన్ కమిషన్ అధికారుల రాక వివరాలు 13లో..

# మెదక్‌లో మైనంపల్లి ఎఫెక్ట్..!

### ఊరూర అనుచరగణం

**బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సొంత జిల్లాలో పట్టు సాధించేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మెదక్ నుంచే మైనంపల్లి తన రాజకీయ ప్రస్తానాన్ని మొదలుపెట్టారు. ఇక్కడ ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన, మారిన రాష్ట్ర రాజకీయ పరిస్థితుల రీత్యా మల్కాజిగిరిలో రాజకీయంగా స్థిరపడ్డారు. అక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన హనుమంతరావు కొడుకు డాక్టర్ రోహిత్‌రావును మెదక్ వేదికగా రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. బీఆర్ఎస్ నుంచి మెదక్ టికెట్ ఆశించి భంగపడ్డారు. దీంతో తిరుగుబాటు జెండా ఎగరేసి 'తన తడాఖా చూపిస్తా' అంటూ మంత్రి హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి హస్తం గూటికి చేరిన ఆయన.. కొడుకుతో సహా పోటీకి సిద్ధమవుతున్నారు. సొంత జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో మైనంపల్లి ఎఫెక్ట్ బీఆర్ఎస్‌పై ఏ మేరకు ఉంటుందన్న అంశం ఇప్పుడు ఆసక్తిగా మారింది.**



- మెదక్, నర్సాపూర్‌లో పట్టుబిగించేందుకు వ్యూహం
- కాంగ్రెస్ నుంచి అసెంబ్లీ బరిలో తండ్రీకొడుకులు
- రెండు టికెట్లకు అధిష్టానం ఓకే..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో మంతనాలు
- తడాకా చూపిస్తానంటూ హరీశ్‌రావుకు గతంలో సవాల్

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రోజుకో మలుపు తిరుగుతున్న రాష్ట్ర రాజకీయాల్లో మైనంపల్లి తండ్రీకొడుకుల వ్యవహారం చర్చనీయాంశమవుతోంది. మైనంపల్లి కుటుంబంలో తండ్రీకొడుకులిద్దరికీ ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడం కుదరదని కేసీఆర్ తేల్చి చెప్పడంతో బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌కు దగ్గరయ్యారు. రెండు టికెట్లు ఇచ్చేట్టు కాంగ్రెస్ పెద్దలతో ఒప్పందం కుదుర్చుకున్న ఆయన మెదక్ జిల్లాపై దృష్టి సారించారు. హరీశ్‌రావుకు విసిరిన సవాల్ మేరకు బీఆర్ఎస్‌కు నష్టం చేసేందుకు ఆయన మెదక్, నర్సాపూర్ రెండు నియోజకవర్గాల్లో పట్టు బిగించాలని చూస్తున్నారు. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న మైనంపల్లి కుటుంబం కాంగ్రెస్‌కు లబ్ది చేకూర్చేందుకు సర్వశక్తులూ ...13లో

## రాహుల్ గాంధీని కలిసిన మైనంపల్లి

వివరాలు 13లో..

# కేంద్రం ఇవ్వదు.. రాష్ట్రం అడగదు

## బీఆర్‌ఎస్‌, బీజేపీ బంధమిది !

- రోడ్లు, సాగునీటి, భగీరథ శాఖలకు అందని కేంద్రం సాయం
- ఒక్క కేవీని ఇవ్వని వైనం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా వివక్షను కొనసాగిస్తూనే ఉంది. పైసా విదల్చడం లేదు. చివరకు ఇటీవల మంజూరు చేసిన కేంద్రీ య విద్యాలయాలను సైతం తెలంగాణకు ఒక్కటీ ఇవ్వని దుస్థితి ఏర్పడింది. తెలంగాణ పట్ల మోడీ సర్కారు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నది. మాటలు చెబుతూ కాసులు ఇవ్వకుండా కరకుగా వ్యవహరిస్తున్నది. సైంధవుడిలా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకుంటున్నది. ఆయా పథకాలకు అత్తెసరు సాయంతో కాలయాపన చేస్తున్నది. సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, భగీరథ శాఖ, విద్యా సంస్థలు, ఇతర అంశాల్లో పూర్తిగా శీతకన్నేసింది. జాతీయ ప్రాజెక్టులేవీ రాష్ట్రానికి మంజూరు చేయకుండా తొక్కి పట్టింది. స్వార్థ రాజకీయమే తప్ప ప్రజా సంక్షేమాన్ని గాలి కొది లేసింది. చిత్తశుద్ధి కరువైంది. ఇదిలా వుండగా ఎన్నికలు సమీస్తున్న కొద్దీ బీఆర్‌ఎస్‌, బీజేపీ బంధం అంతర్గతంగా బలపడు తున్నది. పైకి రాజకీయ విమర్శలు ఒకరిపై మకో కరు చేనుకుంటున్నా, లోపల అలయ్‌బలయ్‌ కొనసాగుతు న్నట్టు రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. నువ్వు తిట్టినట్టు చేయి, నేను కొట్టినట్టు చేస్తా పద్ధతిలో గులాబీ, కమలం పార్టీల న నేతల వ్యవహారం నడుస్తున్నది. నిధుల్లేకపోవడంతో రాష్ట్రంలోని భారీ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం తీవ్ర ఆలస్యమవుతున్నదని ఉన్నతాధికారులు చెబుతుంటే, ఇటీవల కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి మాత్రం గత తొమ్మిదేండ్లల్లో కేంద్రం నుంచి రూ. తొమ్మిది లక్షల కోట్లు ఇచ్చినట్టుగా గొప్పగా ప్రకటించారు. భారీగా నిధుల కేటాయింపు ప్రకటనలే తప్ప, ఆచరణ అంతంతే. సాగు నీటి శాఖ, రోడ్లుభవనాల శాఖ, భగీరథ, విద్యాశాఖకు సం బంధించి అంశాల్లో తెలంగాణకు పూర్తిగా మొండిచేయి చూపుతున్నది. సుమారు లక్ష కోట్లకుపైగా నిధులు వస్తే గానీ, వచ్చే మూడేండ్లల్లో సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యే అవకాశం లేదని సాగునీటి శాఖ ఇంజినీరింగ్ అధికారులు కుండబద్దలు కొడుతున్నారు. రకరకాల నిబంధనలు, మార్గ దర్శకాల పేరుతో అప్పులు తీసుకోవడానికి సైతం అడ్డు పడుతున్నది. నిధులు అందుబాటులో లేక వర్కింగ్ ఏజెన్సీ లకు సాగునీటి శాఖలో దాదాపు రూ. ఐదు వేల కోట్లకు పైగానే బకాయిలు చెల్లించాల్సి ఉందని సమాచారం.

### రెండేండ్లుగా..

గత రెండేండ్లుగా రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టు పనులు నిధుల్లేక నెమ్మ దించాయి. ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పదే పదే ఢిల్లీ వెళ్లడమే తప్పితే, పైసా విదల్చడం లేదు. ఉత్తచేతులతో తిరిగి రావల్సి వస్తున్నది. అప్పు లడిగితే ఎఫ్‌ఆర్‌బీఎం నిబంధనలను ముందుకు తెచ్చి అప్పులు పుట్టకుండా చేసే పరిస్థితి. బీజేపీ అధికారం లో ఉన్న గుజరాత్‌కు మాత్రం గప్‌చుప్‌గా వేల కోట్లు ధారాదత్తం చేస్తున్న సంగతి తెలి సిందే. కేరళ, మహా రాష్ట్ర, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాలను కేంద్రం పెడచెవిన పెడుతున్నది.

### రూ.1.18 లక్షల కోట్లేవి ?

రాష్ట్రంలోని జాతీయ రహదారులకు సంబంధించిన నిధులను భారీగానే పెండింగ్‌లో పెట్టింది. ప్రస్తుతం జరుగుతున్న పనులకుగాను రూ.1.18 లక్షల కోట్లు అవసరం. ఇచ్చింది మాత్రం కేవలం రూ. 18 వేల కోట్లే. దీంతో జాతీయ రహదారుల అథారిటీ శాఖ (ఎన్‌హెచ్‌ఏఐ) తల పట్టుకుంటున్నది. పదే పదే లేఖలు రాస్తున్నా, కేంద్రం నుంచి స్పందన రావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది. ఈ శాఖలోనూ రూ.రెండు వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇక పోతే మిషన్ భగీరథలోనూ. రూ. 800 కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉంది. గతంలో నిటిఅయోగ్ భగీరథ ప్రాజెక్టు రూ. 17 వేల కోట్లు ఆర్థి సాయం చేయాలని సూచించినా మోడీ సర్కారు పట్టించుకోలేదు. ఇటీవల కేంద్ర విద్యాలయ్యాలను దేశంలో పలురాష్ట్రాలకు మంజూరు చేసింది. తెలంగాణకు మాత్రం మొండిచేయి చూపింది. ఏండ్ల తరబడి నిధులు ఇవ్వకుండా, కేంద్రీయ విద్యాలయ లాంటి సంస్థలను సైతం మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నా బీఆర్‌ఎస్ సర్కారు ఆశించిన స్థాయిలో స్పందించడం లేదు. రాజకీయ విమర్శలు మినహా అభివృద్ధి కోసం కేంద్రంతో తలపడేందుకు ససేమిరా అనే విధానాన్ని అనుసరించిడం గమనార్హం.

## అక్టోబర్ 8న ఢిల్లీలో విప్లవ విద్యార్థుల సమ్మేళనం





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చేనెల ఎనిమిదిన అఖిల భారత విప్లవ విద్యార్థుల సమ్మేళనం ఢిల్లీలో జరగనుంది. అందుకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం హైదరాబాద్‌లో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరశురాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో విద్యారంగం, న్యాయమైన ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తున్న 16 విద్యార్థి సంఘాలు కలిసి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈనెల ఎనిమిదిన ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద భారీ ప్రదర్శన, సభను నిర్వహిస్తామని చెప్పారు. పలువురు ప్రొఫెసర్లు, ప్రజాస్వామికవాదులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. అనంతరం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. అసమానతల్లేని సమాజం కోసం, శాస్త్రీయ విద్య సాధనే లక్ష్యంగా చేసుకుని సమరశీల పోరాటాలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు రియాజ్, గణేష్, నాగరాజు, హైదరాబాద్ నాయకులు నవీన్, శ్యామ్, యశ్వంత్‌రెడ్డి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



## సమ్మతి వయస్సు తగ్గించొద్దు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్నాం. "పోక్సో చట్టం ప్రకారం ప్రస్తుత మున్న సమ్మతి వయస్సు 18 ఏళ్లను మార్చడం సరి కాదు. ఒకవేళ, సమ్మతి వయస్సును తగ్గిస్తే.. అది బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణాకు వ్యతి రేకంగా జరుగుతున్న పోరాటాలపై ప్రతికూల ప్రభా వం చూపిస్తుంది" అని లా కమిషన్ తమ నివేదికలో పేర్కొంది. అయితే, 16-18 ఏళ్ల పిల్లలకు సంబం ధించిన ఇలాంటి కేసుల్లో.. వారు ఇష్టపూర్వకంగానే లైంగిక కార్యకలాపాలో పాల్గొంటే.. అలాంటి కేసుల పరిష్కారానికి చట్టంలో కొన్ని సవరణలు అవసర మని న్యాయ కమిషన్ అభిప్రాయపడింది. అలాంటి కేసుల్లో శిక్షలు విధించేటప్పుడు న్యాయస్థానాలు విచక్షణ మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచిం చింది. "16-18 ఏళ్ల పిల్లలకు సంబంధించిన కేసు ల్లో వారు తమ సమ్మతిని తెలియజేస్తే.. అది కౌమార దశలోని అనియంత్రిత ప్రేమనా? లేదా క్రిమినల్ ఉద్దేశాలున్నాయా అని గుర్తించడంలో న్యాయ స్థానా లు అప్రమత్తంగా వ్యవహరించాలి" అని లా కమిషన్ నివేదికలో వెల్లడించింది. పోక్సో కేసుల్లో ఎక్కువ మంది నేరస్థులు పిల్లలకు తెలిసిన, సన్నిహితులు, కొన్నిసార్లు ఆ కుటుంబానికి చెందిన వ్యక్తులేనని ప్రతి బింబించే డేటాను ప్యానెల్ స్పష్టం చేసింది. "పోలీసు దర్యాప్తు చాలా అసమర్థతలతో బాధపడుతోంది. సమ్మతి ఉందో లేదో నిర్ధారించేది దర్యాప్తు ఏజెన్సీలైతే, పోక్సో చట్టం కింద ప్రాసిక్యూట్ చేయాల్సిన చాలా కేసులు విచారణకు నోచుకోకపోవచ్చు. దర్యాప్తు సం స్థలే వాటిని ఏకాభిప్రాయంతో కూడిన లైంగిక సంబ ంధ కేసులుగా ప్రకటించడం వల్ల విచారణకు నోచు కోవని కమిషన్ పేర్కొంది. దీనివల్ల పోక్సో చట్టం కాగితపు చట్టంగానే మిగిలిపోతుందని తెలిపింది.

### సవరణలు అవసరం

కర్నాటక హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రీతూ రాజ్ అవస్తీ నేతృత్వంలోని కమిటీ 16 నుంచి 18 ఏండ్ల మధ్య వయసున్న వారికి సంబం ధించిన కేసులపై ఇచ్చిన అన్ని అభిప్రాయాలు, సూచ నలను పరిగణనలోకి తీసుకున్నట్టు తెలిపింది. "16 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్ల లలో కొంత భాగం చట్టంలో సమ్మతించనప్పటికీ, వాస్తవానికి నిశ్శబ్ద ఆమోదం ఉన్న సందర్భాలలో పరిస్థితిని పరిష్కరించడానికి పోక్సో చట్టంలో కొన్ని సవరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని కమిషన్ పరిగణించింది" అని నివేదిక పేర్కొంది.

### దశల వారీగా ఈ-ఎఫ్ఐఆర్

దేశవ్యాప్తంగా ఈ-ఎఫ్ఎస్ఐఆర్ నమోదును దశల వారీగా అమల్లోకి తీసుకురావాలని కేంద్రానికి లా కమిషన్ సిఫారసు చేసింది. తొలి దశలో మూడేళ్ల వరకు శిక్షపడే నేరాలకు సంబంధించి కేసుల్లో ఈ విధానాన్ని అమల్లో తేవాలని సూచించింది. ఈ-ఎఫ్ఎస్ఐఆర్ నమోదు కోసం కేంద్రీకృత జాతీయ పోర్టల్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. దీని వల్ల కేసుల నమోదులో ఆలస్యం ఉండదని, నేరం జరిగిన వెంటనే పౌరులు ఫిర్యాదులు చేసేందుకు వీలుంటుందని లా కమిషన్ అభిప్రాయపడింది.

### స్వలింగ వివాహాలకు యూసీసీ వద్దు

అటు ఉమ్మడి పౌరస్మృతి పైనా కమిషన్ తమ నివేదిక కేంద్రానికి సమర్పించింది. ఇందులో స్వలింగ వివాహాలను మినహాయించినట్టు తెలుస్తోంది. ఉమ్మ డి పౌరస్మృతిలో మతంపై ఆధారపడకుండా దేశ పౌరులందరికీ ఒకే చట్టం వర్తిస్తుంది. వారసత్వం, దత్తత, వారసుల ఎంపిక తదితర అంశాల్లో వివిధ మతాలకు ఉండే 'పర్సనల్ లా'లు అన్ని ఈ చట్టంతో ఒకే ఉమ్మడి స్మృతి కిందకు వస్తాయి. స్వలింగ వివా హాలు యూసీసీ కిందకు రావని లా కమిషన్ తమ నివేదికలో పేర్కొ న్నట్టు తెలుస్తోంది.

## ఎన్నికలకు సన్నద్ధంగా ఉండండి :డీజీపీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

వచ్చే శాసనసభ ఎన్నికల బందోబస్తుకు తమ యంత్రాంగాలను సిద్ధం చేయాలని అన్ని జిల్లాల ఎస్పీలు, నగర కమిషనర్లకు రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం పైఅధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ రాబోతున్నదని ఆయన అన్నారు. దీనికి సంబంధించి రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం ఏ మేరకు సిద్ధంగా ఉన్నదనేది పరిశీలించటానికి కేంద్ర ఎన్నికల కమిషన్ తరపున ఒక ఉన్నతస్థాయి ప్రతినిధి వర్గం అక్టోబర్ 3 నుంచి 5వ తేదీ వరకు రాష్ట్రంలో పర్యటించనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల్లో ఈ ఉన్నతస్థాయి కమిటీ పర్యటించి జిల్లాల ఎస్పీలు, నగర కమిషనర్లతో సమావేశం కానున్నదని డీజీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో పకడ్బందీ బందోబస్తు వ్యూహాలను రూపొందించుకొని శాంతియుతంగా ఎన్నికల పర్వాన్ని నిర్వహించటానికి తాము తీసుకుంటున్న చర్యలను ప్రతినిధి వర్గానికి క్షుణ్ణంగా వివరించాలని ఆయన సూచించారు. అలాగే, తమకున్న ప్రస్తుత పోలీసు బలగాలను వివరిస్తూ అవసరమైన అదనపు బలగాల గురించి కూడా ప్రతినిధి వర్గానికి తెలియజేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయడానికి తాము తీసుకుంటున్న చర్యలను అవసరమైతే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇవ్వాలని ఆయన తెలిపారు. కాగా, గత రెండ్రోజులుగా హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్లతో పాటు ఇతర జిల్లాల్లో గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా నిర్వహించటం పట్ల పోలీసు అధికారులు మొదలుకొని సిబ్బందిని పేరు పేరునా అభినందిస్తున్నట్టు ఆయన చెప్పారు. ముఖ్యంగా, పోలీసు శాఖలో కొత్తగా విధుల్లో చేరిన ఎస్పీలు మొదలుకొని ఇతర అధికారులు, సిబ్బంది వరకు వారికి లక్షలాది మందితో కూడిన గణేశ్ బందోబస్తు ఒక అనుభవం వంటిదని ఆయన అన్నారు. గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా నిర్వహించటానికి ప్రజలు అందించిన సహకారం కూడా ఎనలేనిదని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో సీఐడీ అదనపు డీజీ మహేశ్ భగవత్, టీఎస్ఎస్పీ అదనపు డీజీ స్వాతి లక్రా, రాష్ట్ర శాంతి భద్రతల విభాగం అదనపు డీజీ సంజయ్ కుమార్ జైన్, ఐజీ రమేశ్‌లు పాల్గొన్నారు.





## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏండ్ల శిక్ష

- రూ.10వేల జరిమానా విధించిన నాంపల్లి కోర్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏండ్ల జైలుశిక్షతోపాటు రూ.10వేల జరిమానాను హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ సేషన్ కోర్టు విధించింది. శుక్రవారం నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.. నానమ్మ వద్ద చదువుకుంటున్న ఓ బాలిక పాఠశాలకు సెలవులు రావడంతో 2018, ఏప్రిల్‌లో సికింద్రాబాద్‌లో నివాసముండే తండ్రి వద్దకు వెళ్లింది. బాలిక ఇంట్లో డ్రెస్ మార్చుకుంటున్న సమయంలో అక్కడే నివాసముంటున్న చింతాల మాణిక్యరావు దొంగచాటుగా ఫొటోలు, వీడియోను తీశాడు. వాటిని అడ్డుపెట్టుకుని బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. తాను చెప్పి నట్టు వినకుంటే ఫొటోలను యూట్యూబ్, ఫేస్‌బుక్‌లో పెడతానని బెదిరించి లైంగిక దాడి చేశాడు. విషయం ఎవరికైనా చెబితే బాలిక తండ్రిని, సోదరున్ని చంపేస్తానంటూ హెచ్చరించాడు. ఇదిలా ఉండగా సెలవులు పూర్తికావడం తో బాలిక నానమ్మ వద్దకు వెళ్లిపోయింది. కానీ, బాలిక ప్రవర్తనలో మార్పు రావడంతో నానమ్మ ఆరా తీసింది. విషయం చెప్పడంతో చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితునిపై అప్పట్లో ఎస్.ఐ కె.వెంకట్ రెడ్డి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. బాధితురాలిని భరోసా సెంటర్‌కు తరలించారు. ఏసీపీ పి.వెంకటరమణ ఆదేశాలతో కేసును ఎస్ఐ అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. నాంపల్లి కోర్టులో ఛార్జ్‌షీట్ వేశారు. అన్నికోణాల్లో విచారించిన స్పెషల్ సెషన్ న్యాయమూర్తి టి.అనిత.. నిందితుడికి 20ఏండ్ల జైలు శిక్షతోపాటు రూ.10వేల జరిమానా విధించారు.







## రాష్ట్రంలో అడ్వెంట్ ఇంటర్నేషనల్ రూ.16,500 కోట్ల పెట్టుబడులు



హైదరాబాద్ : నగర కేంద్రంగా తన కార్యకలాపాలను మరింతగా విస్తరించేందుకు ప్రముఖ ప్రవేట్ ఈక్విటీ పెట్టుబడిదారు సంస్థ అడ్వెంట్ ఇంటర్నేషనల్ ముందుకు వచ్చింది. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ రంగంలో రెండు బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో రూ.16,650 కోట్లు) మేర భారీ పెట్టుబడులను పెట్టేందుకు ముందుకు వచ్చింది. శుక్రవారం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పంకజ్ పట్వారి, ఆపరేటింగ్ పాట్నర్ వైదీష్ అన్నస్వామి, మంత్రి కెటిఆర్‌తో ప్రగతి భవన్లో సమావేశమై తమ సంస్థ పెట్టుబడులను, విస్తరణ ప్రణాళికలను చర్చించారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా తమ సంస్థ ఏపీఐ, కాంట్రాక్ట్ డెవలప్మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో అగ్రస్థానంలో నిలిచేందుకు దోహదపడుతుందని తెలిపింది. తమ పెట్టుబడితో పాటు జినోమ్ వ్యాలీలో 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ల్యాబ్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అడ్వెంట్ ఇంటర్నేషనల్ తెలియజేసింది. అడ్వెంట్ ఇంటర్నేషనల్ సంస్థ హైదరాబాద్ సువెన్ ఫార్మస్యూటికల్ కంపెనీలో దాదాపు 9,589 కోట్లను పెట్టుబడిగా పెట్టనున్నది. దీంతోపాటు తన కోహన్స్ ప్లాట్ఫారం ద్వారా మరిన్ని సంస్థలలో పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణయం తీసుకుంది.

# కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## కొత్త సొసైటీలు ఏర్పాటు చేయాలి

- 'నీరాకేఫ్' బిడ్డింగ్ నోటీసు ఉపసంహరించుకోవాలి : టీకేజీకేఎస్ రౌండ్ టేబుల్‌లో వక్తలు




**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలకు ముందు అధికారపార్టీ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కే తారకరామారావు అనేక హామీలు ఇచ్చారనీ, ఇప్పటి వరకు వాటి అమలు మరిచారని విమర్శించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (టీకేజీకేఎస్) ఆధ్వర్యంలో శుక్రవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. టీకేజీకేఎస్ అధ్యక్షులు ఎమ్వీ రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గౌడ, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగొని బాలరాజ్‌గౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములయ్య గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక కార్యదర్శి వంగ రాములు, జై గౌడసేన జాతీయ అధ్యక్షులు ఎమ్ ఏడుకొండలు, గౌడ ఐక్యవేదిక అధ్యక్షులు కే ప్రభులింగంగౌడ్, జై గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు బీ మనోహర్‌గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, గౌడ కార్మిక వృత్తిదారుల సంఘం నాయకులు ఐలి వెంకన్న, శ్రీమాత గౌడసంఘం అధ్యక్షులు మామిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీరాకేఫ్ బిడ్డింగ్ (టెండర్లు) వేసే ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేఫ్ ఏర్పాటు చేసి ఐదు నెలలు కూడా కాకముందే, పర్యాటక శాఖ బిడ్డింగ్ కోసం నోటీసు ఇచ్చిందనీ, తక్షణం దాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. రాష్ట్రంలో కల్లుగీత కార్పొరేషన్ ఉందనీ, నీరా కేఫ్ నిర్వహణ బాధ్యతల్ని దానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. టెండర్లు పిలిచి, నీరా కేఫ్‌ను ప్రయివేటుకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇస్తామనీ, మద్యం దుకాణాల్లో 15 శాతం సొసైటీలకు ఇస్తామనీ, గీతన్న బంధు అమలు చేస్తామని ప్రభుత్వం వాగ్దానాలు ఇచ్చిందని గుర్తుచేశారు.

వాటిలో ఏ ఒక్కటీ ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గీత కార్మిక సొసైటీలకు ఇచ్చిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయనీ, వాటి రక్షణ కోసం కంచెలు నిర్మించాలని కోరారు. ప్రతి సొసైటీకి ఐదెకరాల భూమి ఇవ్వాలనే 560 జీవోను అమలు చేయాలనీ, హైబ్రీడ్ తాటి, జీలుగ, ఖర్జూర, ఈత చెట్లను అభివృద్ధి చేసి, సొసైటీలకు ఇవ్వాలని చెప్పారు. కల్లుగీత కార్మికులకు ఇస్తున్న పెన్షన్‌ను రూ. ఐదువేలకు పెంచాలనీ, బడ్జెట్‌లో కేటాయించిన రూ.30 కోట్లు విడుదల చేయాలని కోరారు.

గౌడ కుల సభ్యులందరికీ సొసైటీల్లో సభ్యత్వం ఇవ్వాలనీ, కొత్త సొసైటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 18 డిమాండ్లతో కూడిన ప్రతిపాదనను రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో టీకేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్ష, కార్యదర్శులు వీ వెంకటనర్సయ్య, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉరి శిక్ష పడ్డ సాగర్



హత్యకు గురైన బాలుడు దీక్షిత్ రెడ్డి

## బాలుడి హత్య కేసులో హంతకునికి ఉరిశిక్ష

- మహబూబాబాద్ కోర్టు సంచలన తీర్పు
- బాధిత కుటుంబ సభ్యుల హర్షం
- పోలీసుల కృషి ప్రశంసనీయం : ఎస్పీ చంద్రమోహన్

**నవతెలంగాణ-మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లాలోని కృష్ణ కాలనీలో 9 ఏండ్ల బాలుడు కుసుమ దీక్షిత్‌రెడ్డి హత్య కేసులో జిల్లా కోర్టు సంచలన తీర్పు చెప్పింది. హంతకుడు మందసాగర్‌కు జడ్జి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ ఉరిశిక్ష విధించినట్టు జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలిస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు.

మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామానికి చెందిన మందసాగర్ పట్టణంలోని మూడు కోట్ల సెంటర్‌లో ఆటో మెకానిక్‌గా చేసేవాడు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన రంజిత్‌రెడ్డి కుమారుడు దీక్షిత్‌రెడ్డిని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. 2020 అక్టోబర్ 18న సాయంత్రం 5గంటల సమయంలో మహబూబాబాద్ పట్టణంలోని కృష్ణ కాలనీలో ఉంటున్న జర్నలిస్ట్ కుసుమ రంజిత్‌రెడ్డి- వసంత దంపతుల కుమారుడు దీక్షిత్‌రెడ్డిని కిడ్నాప్ చేశాడు. సీసీ కెమెరాలు లేని ప్రాంతం నుంచి వెళ్లి తాళ్ళ పూసపల్లి వద్ద దానమయ్య గుట్టపైకి బాలున్ని తీసుకెళ్లాడు. అప్పటికే చీకటి పడుతుండగా బాలుడు భయపడి ఇంటికి వెళ్దామని చెప్పగా నిద్ర మాత్ర ఇచ్చాడు. మత్తులోకి జారుకోగానే బాలుని టీషర్ట్ విప్పి దాంతోనే ఉరేశాడు. అనంతరం పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అదే రోజు రాత్రి 10.30గంటలకు బాలుడి తల్లిదండ్రులు పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ అరుణ్ కుమార్ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో నిందితుడు మందసాగర్ తన ఆనవాలు తెలియకుండా డింగ్ టోన్ అనే ఇతర దేశాలకు చెందిన యాప్‌ను ఉపయోగించి బాలుని తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. తానే కిడ్నాప్ చేశానని, రూ.45 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అదే రోజు మహబూబాబాద్‌కు వస్తూ రంజిత్ రెడ్డికి మళ్లీ ఫోన్ చేస్తే.. అతని భార్య వసంత ఫోన్ ఎత్తగా గొంతు మార్చి డబ్బులు డిమాండ్ చేశాడు. ఇలా మూడ్రోజులపాటు హైడ్రామా సాగించాడు. దీంతో 21వ తేదీన కుసుమ రంజిత్‌రెడ్డి డబ్బులు, బంగారం తయారు చేసుకొని మందసాగర్ చెప్పినట్టుగా మూడుకోట్ల సెంటర్ వద్ద నిలబడ్డాడు. అది గమనించిన సాగర్ రంజిత్‌రెడ్డికి ఫోన్ చేసి పోలీసులకు ఎందుకు చెప్పావంటూ బెదిరించాడు. మళ్లీ సాయంత్రం తాళ్ళ పూసపల్లి దగ్గర ఉన్న స్టోన్ క్రషర్ మిల్లు వద్దకు రమ్మని చెప్పాడు. రంజిత్ రెడ్డి అదే మాదిరి చేసినా కూడా పోలీసులు ఉండటంతో మందసాగర్ వెళ్లిపోయాడు. ఈ కేసులో వరంగల్ కమిషనరేట్ నుంచి హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో సంప్రదించారు. ఇతర దేశాలకు చెందిన డింగ్ టోన్ యాప్ యాజమాన్యానికి ఫోన్ చేసి కాల్స్ రికార్డు ద్వారా నిందితుడు సాగర్‌ను గుర్తించి 22వ తేదీన అరెస్టు చేశారు. విచారించగా నేరం ఒప్పుకున్నాడు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమర్రి వెంకటేశ్వర్లు కేసు వాదించారు. చివరకు మందసాగర్‌కు జడ్జి ఉరిశిక్ష విధించారు. దీంతో బాలుని కుటుంబ సభ్యులు మానుకోటలో కోర్టు, పోలిస్‌స్టేషన్ ఎదుట బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. నిందితుని అరెస్టు చేయడంలో అప్పటి జిల్లా ఎస్పీ కోటిరెడ్డి కీలక పాత్ర పోషించారని ఎస్పీ చంద్రమోహన్ తెలిపారు. పోలీసులు చెప్పే విధంగా నడుచుకుంటే బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కేసులో కీలక పాత్ర పోషించిన సీఐలు రవి కుమార్, సతీష్ ఎస్ఐలు అరుణ్ కుమార్, వెంకటాచారి, కోర్టు కానిస్టేబుల్ సంపత్ రెడ్డి, మోహన్, లింగయ్య తదితరులను అభినందించారు.



## 'ఇల్లు మా హక్కు' నినాదంతో ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యులు శివదాసన్
- పస్రాలో భారీ ర్యాలీ.. సదస్సు

**నవ తెలంగాణ-గోవిందరావుపేట**

'ఇల్లు మా హక్కు' అనే నినాదంతో పేదలు ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యుడు శివదాసన్ అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో భూపోరాటం నేపథ్యంలో శుక్రవారం కుమ్మరి కొమురయ్య స్థూపం వద్ద నుంచి పీఎస్ఆర్ గార్డెన్ వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గార్డెన్‌లో కడారి నాగరాజు అధ్యక్షతన 'గుడిసె వాసుల పోరాటాలు- పాలకుల వైఖరి' అంశంపై నిర్వహించిన సదస్సులో శివదాసన్ మాట్లాడారు. ప్రజలు హక్కులను సాధించుకోవడం కోసం ఐక్యంగా ఉద్యమించాలని చెప్పారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. పేదలందరూ ఐక్యమై ఇల్లు నిర్మించి ఇచ్చేవరకు పోరాటం చేయాలని సూచించారు. ఒకపక్క పేదలు భూమికోసం, ఇంటి స్థలాల కోసం పోరాడుతుంటే.. వారిని ఆ భూముల నుంచి వెళ్లగొట్టేందుకు పాలకులు కుటిల యత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా ప్రజలు వెనక్కి తగ్గకుండా భూములు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. భూస్వాములకు, బడా పెట్టుబడుదారులకు, అంబానీ ఆదానీలకు వేల ఎకరాల భూమి కట్టపెడుతూ.. కోట్లాది రూపాయల రాయితీలు ఇస్తున్నారని చెప్పారు. అదే పేదలు గుడిసె కోసం జాగా అడిగితే విముఖ వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళలో సీపీఐ(ఎం) పాలనలో ఇండ్లు నిర్మించి ఇచ్చామని చెప్పారు. వ్యవసాయ కూలీలకు నెలకు రూ.1025 ఇస్తున్నట్టు తెలిపారు. క్వింటాల్ వరి ధాన్యానికి రూ.3000, వ్యవసాయ కూలీలకు రోజువారి కనీస వేతనం రూ.600 ఇస్తున్నట్టు చెప్పారు. ఎర్రజెండా నాయకత్వంలో ప్రజలందరూ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, నాయకులు చిట్టిబాబు, గొంది రాజేష్, ఎండీ దావుద్, సోమ మల్లారెడ్డి, అంబాల పోషాలు, ఐద్వా జిల్లా కార్యదర్శి కారం రజిత, ఉపాధ్యక్షులు మంచాల కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం

- నూనెల దిగుబడి తగ్గించుకుందాం
- ఐదేండ్లలో 20 లక్షల ఎకరాల సాగు లక్ష్యం : ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్
- పంటల మార్పిడికి శ్రీకారం : వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- సంకిరెడ్డిపల్లి వద్ద ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన



**నవతెలంగాణ - వనపర్తి**

'వరి ధాన్యం పెద్దఎత్తున ఉత్పత్తి చేసి దేశానికి దారి చూపించినట్టే.. వంట నూనెల దిగుమతిని తగ్గించేందుకు ఆయిల్ పామ్ సాగులోనూ ముందుకెళ్దాం.. అందుబాటులో ఫ్యాక్టరీలు నిర్మించి రైతును ప్రోత్సహిస్తాం.. ఆధునిక సాగు వైపు కలిసి నడుద్దాం..' అని ఐటీ మున్సిపల్ పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం సుంకిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షత జరిగిన సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు.

రైతు బీమాతో రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. నాడు పాలమూరు అంటే మైగ్రేషన్ అని, నేడు తెలంగాణ వచ్చాక పాలమూరు అంతా ఇరిగేషన్‌గా మారిపోయిందని తెలిపారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలతో ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం అయిందన్నారు. సంప్రదాయ పంటలతో రైతులు వ్యవసాయానికి దూరమయ్యే అవకాశం ఉందని గుర్తించి పంటల మార్పిడితో వ్యవసాయం బలోపేతం చేస్తున్నామన్నారు. కృష్ణా నీళ్లను బొట్టు బొట్టు ఒడిసిపట్టి రైతుల పొలాలకు మళ్లిస్తున్నామని చెప్పారు. దేశంలో అవసరమైన 70 శాతం వంటనూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని చెప్పారు. వరి ఉత్పత్తిలో విజయం సాధించినట్టే వంట నూనెల దిగుమతిని తగ్గించేందుకు తెలంగాణ దారి చూపాలని కేసీఆర్ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నారన్నారు. ఐదేండ్లలో 20 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్వయంగా ఆయిల్ పామ్ సాగు చేసి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. 14 కంపెనీలతో కలిసి ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకం అందిస్తామని, అందుబాటులో ఫ్యాక్టరీలు నిర్మించి రైతులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆయిల్ పామ్ పంట చేతికి వచ్చే నాలుగేండ్లలో అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని చెప్పారు. వరి సాగు నుంచి రైతులు బయటకు రావాలని, ఆధునిక వ్యవసాయం వైపు కలిసి నడవాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి అధికారంలోకి వస్తామన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మళ్లీ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల్లో స్థానికులకే ఉపాధి, అవసరమైతే యువతకు ప్రభుత్వం నుంచి నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేస్తామన్నారు. ఆహారశుద్ధి పరిశ్రమలకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పారు.

మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని బలోపేతం చేసే క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పంటల మార్పిడికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగానే ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. దేశంలో ఏటా 22 మిలియన్ టన్నుల నూనెలు అవసరం అవుతున్నాయన్నారు. ఇందులో ఎక్కువ మొత్తం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహానికి జిల్లాల వారీగా జోన్లను విభజించి కంపెనీలకు అప్పజెప్పామన్నారు. రెండేండ్లలోనే లక్ష 22 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టామన్నారు.

త్వరలోనే రెండు లక్షల ఎకరాలకు చేరుకుంటామన్నారు. ఆయిల్ పామ్ సాగు రైతుకు భరోసానిచ్చే క్రమంలో 40 ఎకరాల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో తొలి ఫ్యాక్టరీ సంకిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్యాక్టరీకి అవసరమైన మేరకు ఆయిల్ పామ్ పంట కోసం రైతులను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు మన్నె శ్రీనివాస్ రెడ్డి, పోతుగంటి రాములు, కలెక్టర్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ తిరుపతిరావు, ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్లు రజనీ సాయిచంద్, వాల్యా నాయక్, ఆంజనేయ గౌడ్, జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ పాల్గొన్నారు.



## నవతెలంగాణ సీనియర్ సబ్‌ఎడిటర్ గణేశ్ ఉద్యోగ విరమణ

- సత్కరించిన తమ్మినేని, సీజీఎం ప్రభాకర్
- ఆయన అంకిత భావం స్ఫూర్తిదాయకం : ఇన్‌చార్జి ఎడిటర్ రాంపల్లి రమేశ్
- గణేశ్‌ది నిర్మొహమాటంతో కూడిన నిక్కచ్చితత్వం : ఫీచర్స్ ఎడిటర్ ఆనందాచారి
- ఆత్మీయ వీడ్కోలు పలికిన ఉద్యోగులు, సిబ్బంది

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ప్రజాశక్తి, నవతెలంగాణ దిన పత్రికల్లో 33 ఏండ్లపాటు సుదీర్ఘంగా సేవలందించిన సీనియర్ సబ్ ఎడిటర్ మట్టపర్తి సత్య సాయిబాబా గణేశ్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్‌ఎచ్ భవన్‌లో నిర్వహించిన సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీజీఎం పి.ప్రభాకర్... గణేశ్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అభ్యుదయ భావాలకు ప్రతీకలైన ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రికలకే తన కేరీర్ మొత్తాన్ని అంకితం చేసిన గణేశ్... నేటి పాత్రికేయులు, ఉద్యోగులు, సిబ్బందికి ఆదర్శనీయులని వారు ఈ సందర్భంగా ప్రశంసించారు.

ఇన్‌చార్జి ఎడిటర్ రాంపల్లి రమేశ్ మాట్లాడుతూ... పత్రికలో రాతలకు సంబంధించి సమగ్రత, స్పష్టత, సూటిదనం లోపిస్తే...అది ఎవరు రాసినా, నిర్మొహమాటంగా ఆయన ఆ లోపాన్ని ఎత్తిచూపేవారని తెలిపారు. ఫీచర్స్ ఎడిటర్ కె.ఆనందాచారి మాట్లాడుతూ... గణేశ్‌ది నిర్మొహమాటంతో కూడిన నిక్కచ్చితత్వమని ప్రశంసించారు. ఉద్యోగ విరమణ తర్వాత ఆయన జీవితం ప్రశాంతంగా, హాయిగా కొనసాగాలని ఆకాంక్షించారు. గణేశ్ మాట్లాడుతూ... కార్మిక పక్షపాతి అయిన ప్రజాశక్తి దినపత్రికలో విజయవాడలో తాను 1990 మే ఒకటిన (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) చేరానని గుర్తు చేసుకున్నారు. ఈ పత్రికలో పని చేయటం ద్వారా ఎన్నో విషయాలను నేర్చుకోగలిగానని చెప్పారు. ఈ 33 ఏండ్ల కాలంలో తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఫొటో జర్నలిస్టు కె.నరహరి, మఫిషియల్ ఇన్‌ఛార్జి జీ.వేణుమాధవ్, స్పెషల్ కరస్పాండెంట్ బి.బసవపున్నయ్య, సీనియర్ సబ్ ఎడిటర్ శశికళ, ఎడిట్ పేజీ ఇన్‌ఛార్జి అజయకుమార్ తదితరులు గణేశ్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. స్టేట్ బ్యూరో చీఫ్ బి.వి.యన్.పద్మరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనరల్ డెస్క్ ఇన్‌ఛార్జిలు రషీద్, కె.లలిత, బోర్డు సభ్యులు ఎస్‌కే సలీమా, బ్యూరో సభ్యులు శాస్త్రి, రఘు, జగదీశ్, ప్రియకుమార్, ప్రశాంత్, వెంకన్న, సీనియర్ ప్రూఫ్ రీడర్ తంగిరాల చక్రవర్తి, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని గణేశ్‌కు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్

- ఆయన మరణం వ్యవసాయ రంగానికి తీరని లోటు: తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్




**నవతెలంగాణ-ముషీరాబాద్**

హరిత విప్లవ పితామహుడు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ మరణం వ్యవసాయ రంగానికి తీరని లోటని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ అన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ సభ జరిగింది. టి.సాగర్, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహ్మారెడ్డి, ప్రొఫెసర్ ఆరిబండి ప్రసాదరావు హాజరై స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టి.సాగర్ మాట్లాడుతూ.. 1960లో అధిక దిగుబడినిచ్చే గోధుమలు, వరి రకాలను అభివృద్ధి చేయడంలో, ప్రచారం చేయడంలో స్వామినాథన్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. 2004లో జాతీయ కమిషన్ అధ్యక్షుడిగా స్వామినాథన్ పంటలకు కనీస మద్దతు ధర అందించాలని సిఫార్సు చేశారన్నారు. ఉత్పత్తి సమగ్ర వ్యయం 50 శాతానికి సమానంగా ఉండాలని చెప్పారన్నారు.

కానీ, చారిత్రాత్మకమైన రైతుల పోరాటంలో ఇది ఒక ముఖ్యమైన డిమాండ్‌గా మిగిలిపోయిందన్నారు. మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఇంకా అమలు కాలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజులపాటు సంస్మరణ సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, మూడు శోభన్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, నున్న నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, మాటూరి బాలరాజ్, కనకారెడ్డి, సోమయ్య, భూక్య చందు, మధుసూదన్ రెడ్డి, శెట్టి వెంకన్న, ఈసంపల్లి బాబు, వర్ణ వెంకటరెడ్డి, ఎం.శ్రీనివాస్, డి.బాల్ రెడ్డి, సత్తిరెడ్డి, యాదవ రెడ్డి, సారంపల్లి భాగ్యలక్ష్మి, చీరిక అలివేలు పాల్గొన్నారు.

## పిడుగు పడి నలుగురు మృతి

### ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షం



రవీందర్



యాసీన్



పవన్

**నవతెలంగాణ-జైనథ్, కోటపల్లి, వాంకిడి, మంగపేట**

ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో శుక్రవారం వర్షంతోపాటు పిడుగులు పడటంతో నలుగురు ప్రాణం కోల్పోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం గూడ గ్రామానికి చెందిన భార్యాభర్తలు యాసిన్(38), అప్సాన వ్యవసాయ పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఉరుములతో కూడి వర్షంతోపాటు పిడుగు పడింది. దీంతో యాసిన్ అక్కడికక్కడే ప్రాణం కోల్పోయాడు. అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను వెంటనే 108లో రిమ్స్‌కు తరలించారు. రెండు ఎడ్లు సైతం మృత్యువాత పడినట్టు గ్రామ సర్పంచ్ తెలిపారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన రైతు రావుల రవీందర్ కౌలుకు తీసుకున్న పత్తి చేనులో పురుగులమందు పిచికారీ చేయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో వర్షంతోపాటు పిడుగు పడింది. దీంతో రవీందర్(25) అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గ్రామస్తులు చెన్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. రవీందర్‌కు భార్య, తల్లి ఉన్నారు. కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం వెల్గి గ్రామ పంచాయతీ పరిధిలోని ఖేడేగాంకు చెందిన పద్మబాయి(32) పిడుగుపాటుకు చేనులోనే ప్రాణం కోల్పోయింది. ములుగు జిల్లా మంగపేట మండలంలోని కొత్తూరు మొట్లగూడెం పంచాయతీ పరిధిలోని బొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన ఈసం పవన్ కళ్యాణ్(24) గురువారం రాత్రి మొక్కజొన్న చేనుకు కాపలా వెళ్లాడు. అయితే, భారీ వర్షం పడటంతో పవన్ ఇంటికి బయలుదేరగా.. మధ్యలో పిడుగు పడటంతో మృతిచెందాడు.

## నిరుద్యోగుల జీవితాలతో ఆటలా?

### వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం ఆటలాడుకుంటోందని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ కమిషన్ చైర్మెన్ ఇచ్చిన వివరణే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గ్రూప్ 1 పరీక్షలు ఎంత మంది రాశారో స్పష్టమైన లెక్క ప్రకటించకపోవటంలో అర్థమేంటని ప్రశ్నించారు. బయోమెట్రిక్ విధానం అమలు చేస్తే కమీషన్ కి వచ్చిన నష్టమేంటో అర్థం కావటం లేదని పేర్కొన్నారు.

# ఉస్మానియా వైద్యునికి ఉత్తమ కార్డియాలజిస్ట్ అవార్డు

## 21 వేల హార్ట్ సర్జరీలు చేసిన డాక్టర్ సయ్యద్ ఇమాముద్దీన్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఉస్మానియా జనరల్ ఆస్పత్రి కార్డియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ ఇమాముద్దీన్ 2023కుగాను ఉత్తమ కార్డియాలజిస్ట్‌గా అవార్డునందుకున్నారు. ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం (టీఐఎఫ్) అధ్యక్షులు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శినీ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. అత్యధిక సర్జరీలు చేసి ఎంతో మందికి ప్రాణదానం చేసినందుకుగాను ఈ అవార్డును అందించినట్టు నిర్వాహకులు తెలిపారు.



ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ ఇమాముద్దీన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎ.అశోక్, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజీవ్ గార్గ్ తదితరులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అసాంక్రమిత వ్యాధుల కారణంగా సంభవిస్తున్న మరణాల్లో 30 శాతంపైగా గుండె సంబంధిత వ్యాధులతోనే జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో యువత కూడా గుండె జబ్బుల బారిన ఎక్కువగా పడుతున్నారని తెలిపారు. మంచి జీవనశైలి, ఆహారపు అలవాట్లను చేసుకోవాలనీ, దైనందిన చర్యల్లో వ్యాయమం తప్పనిసరిగా చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఐఎఫ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అక్తర్ అలీ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, లెక్చరర్లు, డాక్టర్లు కళాశాల ప్రాంగణంలో ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు.


సంపాదకీయం

# హరిత విప్లవ పితామహుడు

భారతదేశ హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మరణంతో మన వ్యవసాయరంగం పెద్దదిక్కుని కోల్పోయింది. చనిపోయేనాటికి ఆయన వయసు తొంభై ఎనిమిది సంవత్సరాలు. స్వామినాథన్ భౌతికంగా లేకున్నా మన పంటల్లో, పైరుల్లో, చెలకల్లో అన్నదాతల చిరునవ్వుల్లో నిత్యసజీవుడే. వ్యవసాయ రంగంలో మన దేశం సాధించిన విప్లవం ఆయన నిర్విరామ కృషి ఫలితమే. ప్రపంచం యావత్తూ పచ్చని పాడిపంటలతో విలసిల్లాలని, కరువు లేని రోజులు ఉండాలని, రైతు రాజు కావాల నిత్యం తపించేవాడు. ఇసుక నేలల్లో కూడా పసిడి రాశులు పండించవచ్చని నిరూపించాడు. ఆకలిచావులులేని దేశాన్ని, పేదరికంలేని సమాజాన్ని కలగన్నారు. ఆ కల సాకారానికి జీవితకాలం కృషి చేశాడు. ఆయన పుట్టింది తమిళనాడులోని కుంభకోణమే అయినా ఆయన వ్యవసాయరంగంలో తెచ్చిన మార్పులు దేశాన్నే కాదు ప్రపంచంలోనే ఆయన్ను ప్రత్యేక స్థానంలో నిలబెట్టాయి.

> రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో 1943లో బెంగాల్‌ను కరువు రక్కసి వెంటాడింది. ఆహార కొరత సుమారు మూడు మిలియన్ల మందిని కబలించింది. ఈ మరణాలకు ఎలాగైనా స్వస్తి పలకాలని, కరువుకు శాశ్వత పరిష్కారం చూడాలని ఆలోచించాడు. దేశంలో తగినంత ఆహారం సమృద్ధికి తన జీవితాన్ని అంకితం చేయాలని నిర్ణయించుకున్నాడు. ప్రపంచ దేశాల్లో పర్యటించి మన దేశానికి అనువైన కొత్త వంగడాలను ప్రవేశపెట్టిన ఆధునిక శాస్త్రవేత్త అతడు. వరి, గోధుమ పంటలపై ఆయన చేసిన పరిశోధనలే నేడు మన కండ్లముందు కనిపించే పాడిపంటలు.

తండ్రి సాంబశివన్ వైద్యుడు గనుక ముందు అదేబాటను ఎంచుకున్నారు స్వామినాథన్. అంతకన్నా ముందు ఆయన సామాజిక వేత్త. స్వాతంత్య్ర పోరాటంలో భాగంగా దళితులకు ఆలయ ప్రవేశానికి ఆయన తమిళనాడులో నాయకత్వం వహించాడు. చిన్నప్పటినుంచి తండ్రిలోని సేవాభావాలను చూసిన ఆయన మెట్రిక్యులేషన్ పూర్తికాగానే వైద్య కళాశాలలో అడ్మిషన్ పొందాడు. కానీ ఆ సమయంలోనే జరిగిన ఓ విషాద పరిణామం ఆయన్ను వ్యవ సాయ పరిశోధనలవైపు దృష్టి పెట్టేలా చేసింది. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో 1943లో బెంగాల్‌ను కరువు రక్కసి వెంటాడింది. ఆహర కొరత సుమారు మూడు మిలియన్ల మందిని కబలించింది. ఈ మరణాలకు ఎలాగైనా స్వస్తి పలకాలని, కరువుకు శాశ్వత పరిష్కారం చూడాలని ఆలోచించాడు. దేశంలో తగినంత ఆహారం సమృద్ధికి తన జీవితాన్ని అంకితం చేయాలని నిర్ణయించుకున్నాడు. ప్రపంచ దేశాల్లో పర్యటించి మన దేశానికి అనువైన కొత్త వంగడాలను ప్రవేశపెట్టిన ఆధునిక శాస్త్రవేత్త అతడు. వరి, గోధుమ పంటలపై ఆయన చేసిన పరిశోధనలే నేడు మన కండ్లముందు కనిపించే పాడిపంటలు. ఆయన పరిశోధలన్నీ కూడా అధిక దిగుబడినిచ్చే పంటలే కావడం విశేషం.




స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో జన్యుశాస్త్రం, మొక్కల పెంపకం అంశాల్లో పరిశోధనలకుగాను న్యూఢిల్లీ లోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో చేరాడు. సైటోజెనెటిక్స్ (జీవకణ నిర్మాణం, విధులకు సంబంధించిన శాస్త్రం)లో డిస్టింక్షన్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీని పొందాడు. యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్ష రాసి "ఇండియన్ పోలీసు సర్వీసు"కు ఎంపికయ్యాడు. నెదర్లాండ్స్‌లోని వాగెనేంజెన్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ విభాగంలో బంగాళాదుంపల జన్యువులపై తన ఐ.ఎ.ఆర్.ఐ పరిశోధనను కొనసాగించడం కోసం యునెస్కో ఫెలోషిప్‌ను అంగీకరించాడు. సోలానమ్ విస్తృతమైన అడవి జాతుల నుండి సాగు బంగాళా దుంప (సోలనమ్ ట్యుబరేసం)కు జన్యువులను బదిలీ చేయడానికి కావలసిన విధానాలను ప్రామాణీకరించడంలో స్వామినాథన్ విజయం సాధించాడు. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు వెళ్లి పీహెచ్‌డీని సంపాదించాడు. యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్‌లో పరిశోధకుడిగా వెళ్లాడు. కానీ సొంతగడ్డకే తన సేవలందించాలనుకుని దేశానికి తిరిగొచ్చాడు.

వ్యవసాయం, ఆహార లభ్యత, జీవవైవిధ్య పరిరక్షణ వంటి పర్యావరణ అనుకూల పద్ధతులతో స్వామినాథన్ అనేక అవార్డులు, బహుమతులతో సత్కరించబడ్డారు. తన పరిశోధన పనుల ప్రయోజనాలను భౌగోళిక సరిహద్దుల్లో విస్తరించి నందుకు అనేక అంతర్జాతీయ సంస్థలచే ప్రశంసించబడ్డాడు. అధిక దిగుబడినిచ్చే గోధుమల అభివృద్ధికి చేసిన కృషితో ఆయన చరిత్రకెక్కాడు. వ్యవసాయ రంగానికి చేసిన సుదీర్ఘమైన సేవలకు గాను అనేక అవార్డులు, బహుమతులు వరించాయి. 84 గౌరవ డాక్టరేట్ల గ్రహీతగా, అనేక పీహెచ్‌డీల మార్గదర్శకుడిగా పేరు పొందాడు. అత్యున్నతమైన రామన్ మెగసెసే అవార్డు, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డులను కూడా సొంతం చేసుకున్నారు. దేశ వ్యవసాయ రంగంలో సమూల మార్పులకు, అభివృద్ధికి ఆయన చేసిన కృషితో 'హరిత విప్లవ పితామహుడి'గా ప్రపంచ చరిత్రలో తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకున్న మహోన్నతమైన వ్యక్తి, మానవతావాది ఎంఎస్ స్వామినాథన్. ఆయనకు ఈనేల నిత్యం నివాళులర్పిస్తూనే ఉంటుంది.

# దేశం పేరు మార్పునకు ఏకాభిప్రాయం అవసరం

భారతదేశం అధ్యక్షతన న్యూఢిల్లీలో జరుగుతున్న జీ-20 శిఖరాగ్ర సమావేశాల సందర్భాన్ని పురస్కరించుకొని, రాష్ట్రపతి భవన్, 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' పేరుతో అధికారికంగా పంపిన ఆహ్వానం వివాదాస్పదం అయింది. ప్రస్తుత రాజకీయ వాతావరణానికి, పరస్పర అపనమ్మకాల ఉధృతి, వివరించడానికి వీలుకాని తీవ్ర ప్రత్యపకారేచ్ఛ, అధికారం అనుభవిస్తున్న వారి ప్రతీకారేచ్ఛ తీవ్రత, దేశ భవిష్యత్తు గురించి విస్తృతమైన ఆందోళనల లక్షణాలకు ఈ వివాదం అద్దంపట్టే విధంగా ఉంది.

ఈ ఆకస్మిక మార్పునకు సంబంధించి, ఇంతవరకు ప్రభుత్వ అధికార ప్రతినిధి నుండి ఎలాంటి వివరణ ఇవ్వలేదు. రాష్ట్రపతి పేరుతో చాలా లాంఛనప్రాయమైన అధికారిక సమాచారంలోని ఆకస్మిక మార్పును దేశం ఊహించలేదు. మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో పేర్కొన్న విధంగా దేశం పేరును భారత్‌గా కూడా మార్చవచ్చు, అందువల్లే భారత్ అనే పదాన్ని ఉపయోగించారని అధికారపార్టీ సమర్థకులు మాట్లాడుతున్నారు. ఈ సందర్భంలో, దేశం పేరును భారత్ అని మార్పు చేయడానికి పార్లమెంటులో తీర్మానం చేయాల్సిన అవసరం ఉంటుందని ఇంకెవరో అన్నారు. వాస్తవానికి, మొన్న జరిగిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే అది చేయాలని సూచనలు కూడా వచ్చాయి. భారత సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు కొంతమంది కూడా ఈ అభిప్రాయానికి తమ అంగీకారాన్ని తెలియజేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.


పి.డి.టి.ఆచారి

దేశం పేరు మార్పు సమస్య, అది నిర్వహించబడుతున్న తీరును పరిగణలోకి తీసుకోవడానికి ముందు, రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా ఏ సమయంలోనైనా దేశం పేరును మార్చే అధికారం పార్లమెంటుకు ఉంటుందనే విషయం స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగంలోని ఏ నిబంధననైనా (ఆర్టికల్ 1లో పేర్కొన్న విధంగా దేశం పేరుతో సహా) సవరించే అధికారాన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 పార్లమెంట్‌కు కల్పిస్తుంది. కానీ ఈ పేరు మార్పు సమస్య సంబంధించినంతవరకు, ప్రజల్లో ఏ ఒక్కడూ తెలివైన వాడు కాదనే విధంగా (పేరుమార్పు) అపశృతి శబ్దం ప్రజల్ని ఆశ్చర్యానికి గురి చేసింది.

> అధికారిక సమాచారంలో "ఇండియా"కు బదులుగా "భారత్"ను ఉపయోగించడంతో పెద్ద గందరగోళం సృష్టించబడింది. మన దేశానికి అధికారికంగా రిపబ్లిక్ ఆఫ్ ఇండియా అనే పేరు ఉంది. విదేశాలకు, అంతర్జాతీయ సంస్థలకు అధికారికంగా పంపించే సమాచారంలో 'ఇండియా' అనే పేరునే ఉపయోగిస్తారు. విదేశాలతో కుదుర్చుకునే ఒప్పందాలు, ఒడంబడికలు రిపబ్లిక్ ఆఫ్ ఇండియా పేరుతోనే జరుగుతాయి కానీ, రిపబ్లిక్ ఆఫ్ భారత్ పేరుతో జరగవు. ఒకవేళ భారత్ అనే పేరును పరస్పర మార్పుకు ఉపయోగించితే, విదేశీ ప్రభుత్వాలు మొత్తం గందరగోళంలో పడిపోతాయి. విదేశీ ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, కంపెనీలతో కుదుర్చుకునే ఒప్పందాల్లో ఇండియాను రిపబ్లిక్ ఆఫ్ ఇండియాగా చూపిస్తారు, కొన్నింటిలో రిపబ్లిక్ ఆఫ్ భారత్‌గా చూపిస్తారు.

**రాజ్యాంగం ప్రకారం**

కాబట్టి, రాజ్యాంగం ప్రకారమే దేశం పేరు మార్పుకు సంబంధించిన సమస్యను నిష్పక్షపాతంగా పరిశీలించి చూద్దాం. మొదటిది, రాష్ట్రపతి భవన్ నుండి బయటకు పోయిన ఆహ్వానం. ఆహ్వానంలో "ప్రెసిడెంట్ ఆఫ్ భారత్" అనే పేరును ఉపయోగించారు. వాస్తవానికి, రాజ్యాంగ బద్ధంగా మాట్లాడితే, ప్రస్తుత పరిస్థితుల్లో మన దేశంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అనేది లేదు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఉండాల్సిందేనని ఆర్టికల్ 52 చెపుతుంది. రాష్ట్రపతికి అధికారికంగా ఉపయోగించే పేరు, "ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా". ఆర్టికల్ 52ను తగిన రీతిలో సవరించకుండా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పేరును ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చకూడదు. కాబట్టి, "ప్రెసిడెంట్ ఆఫ్ భారత్" అనే పదాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 52కు అనుగుణంగా లేవనేది చాలా స్పష్టం.

"ఇండియా అనే భారత్, ఒక రాష్ట్రాల సమాఖ్య" అని ఆర్టికల్ 1 చెపుతుంది. ఈ పదాలు ఏవిధంగానూ, 'ఇండియా', 'భారత్' అనే పదాల పరస్పర మార్పును సూచించడం లేదు. 'భారత్' అనే పదాన్ని 'ఇండియా' అనే పదం స్థానంలో దేశ అధికారిక పేరుగా ఉపయోగించవచ్చనే అర్థాన్ని కూడా సూచించడం లేదు. వాస్తవానికి, ఆర్టికల్ 394ఏ కింద రాష్ట్రపతి అధికారం కింద ప్రచురించబడిన హిందీ భాషలోని రాజ్యాంగంలో తప్ప, 'భారత్' అనే పదాన్ని, రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ లోనూ ఉపయోగించలేదు.

ఒకవేళ, 'భారత్' అనే పదాన్ని పరస్పరం మార్పుచేసుకోడానికి ఉపయోగించుకునే ఉద్దేశ్యం రాజ్యాంగ నిర్మాతలకే ఉండి ఉంటే, ఆర్టికల్ 393 ప్రకారం ఏర్పడిన అధికారిక భారత రాజ్యాంగంలోని కొన్ని భాగాలలో ఆ పదాన్ని ఉపయోగించి ఉండెడివారు. ఈ సందర్భంలో, ఆర్టికల్ 1లో ఉపయోగించబడిన "ఇండియా, అనే భారత్" (ఇండియా దటీజ్ భారత్) అనే పదాల నిజమైన అర్థాన్ని అవగాహన చేసుకునే ప్రయత్నం చేద్దాం. 'దట్ ఈజ్' అనే పదాలు, వాటికి ముందున్న 'ఇండియా' అనే పదాన్ని వివరిస్తాయి. అందువలన, ఇండియా అనే భారత్ రాష్ట్రాల సమాఖ్య అని ఆర్టికల్ 1 చెపుతుంది. హిందీ అనువాద భారత రాజ్యాంగం "భారత్ అంటే ఇండియా" అని చెపుతుంది. దీనిని బట్టి, ఇండియాకు అనువాదమే భారత్ అని తెలుస్తోంది.

ఇంకో విధంగా చెప్పాలంటే, భారత రాజ్యాంగంలోని మూల గ్రంథంలో 'భారత్' అనే పదం స్వతంత్ర పదంగా నిలిచి ఉండదు. దీనిని కేవలం హిందీ అనువాద రాజ్యాంగంలో మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది. "ఈ అనువాద రాజ్యాంగం కచ్చితంగా మూల రాజ్యాంగంలోని అర్థాన్నే వివరించాలని" ఆర్టికల్ 394ఏ (2) చెపుతుంది. ఈ నిబంధన, భారత్ అనే పదం, మూల రాజ్యాంగంలో ఉపయోగించబడిన 'ఇండియా' అనే పదానికి అనువాదమనీ, చట్టబద్ధంగా దానిని మార్చేంతవరకు, దేశానికి 'ఇండియా' నే అధికారిక పేరని నొక్కి చెపుతుంది.

**గందరగోళం**

అధికారిక సమాచారంలో "ఇండియా"కు బదులుగా "భారత్"ను ఉపయోగించడంతో పెద్ద గందరగోళం సృష్టించబడింది. మన దేశానికి అధికారికంగా రిపబ్లిక్ ఆఫ్ ఇండియా అనే పేరు ఉంది. విదేశాలకు, అంతర్జాతీయ సంస్థలకు అధికారికంగా పంపించే సమాచారంలో




'ఇండియా' అనే పేరునే ఉపయోగిస్తారు. విదేశాలతో కుదుర్చుకునే ఒప్పందాలు, ఒడంబడికలు రిపబ్లిక్ ఆఫ్ ఇండియా పేరుతోనే జరుగుతాయి కానీ, రిపబ్లిక్ ఆఫ్ భారత్ పేరుతో జరగవు. ఒకవేళ భారత్ అనే పేరును పరస్పర మార్పుకు ఉపయోగించితే, విదేశీ ప్రభుత్వాలు మొత్తం గందరగోళంలో పడిపోతాయి. విదేశీ ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, కంపెనీలతో కుదుర్చుకునే ఒప్పందాల్లో ఇండియాను రిపబ్లిక్ ఆఫ్ ఇండియాగా చూపిస్తారు, కొన్నింటిలో రిపబ్లిక్ ఆఫ్ భారత్‌గా చూపిస్తారు. ఒక దేశం, ఒకే అధికారిక పేరును కలిగి ఉండొచ్చు. అది ఉంటే, ఇండియా లేదా భారత్‌గా ఉండాలి కానీ, రెండూ ఉండకూడదు.

> ఒక దేశం పేరు మార్పు ఒక రాజకీయ పార్టీ యొక్క ఎజెండాగా ఉండకూడదు. వైవిధ్యం గల భారతదేశం లాంటి దేశంలో, పేరు మార్పుపై ఏకాభిప్రాయాన్ని సాధించాల్సిన అవసరం ఉంది. దేశంలో ఏ మూలనున్న ప్రజలైనా దేశం పేరుతో మానసిక ఉద్వేగ సంబంధాలు కలిగి ఉంటారు. లేకుంటే అది కొన్ని వర్గాలలో పరాయీకరణ భావనను సృష్టిస్తుంది. భారతదేశ గత వలస నుండి విముక్తి కావాలన్న వింతైన ఆలోచన, రాష్ట్రపతి భవన్, పార్లమెంట్, అసెంబ్లీ భవనం లాంటి వలసవాద చిహ్నాలను ధ్వంసం చేయడానికి దారి తీసి, మొత్తం పరిపాలనా నిర్మాణాన్నే మార్చే పరిస్థితి ఏర్పడుతుంది. భారతదేశంలో ఉన్న మొత్తం రైల్వే వ్యవస్థ కూడా గత వలస పాలకుల చిహ్నమే.

"రాష్ట్రాల సమాఖ్యగా ఇండియా" ఉంటుందనే ఆర్టికల్ 1లోని మాటలు, రాజ్యాంగ ముసాయిదాలో ఉన్నట్లు రాజ్యాంగ పరిషత్ చర్చల అధ్యయనం తెలియజేస్తుంది. ఇండియాకు బదులుగా భారత్‌ను ఉపయోగించాలని అనేకమంది సభ్యుల అధిక ఒత్తిడి కారణంగా చర్చలు జరుగుతున్న సందర్భంలో భారత్ అనే పదాన్ని చేర్చారు. హెచ్.వీ.కామత్, కే.టీ.షా, సేఠ్ గోవింద్ దాస్, శిబ్బన్ లాల్ సక్సేనా లాంటి సభ్యులు అనేక సూత్రీకరణలను సూచించారు. కానీ, రాజీ మార్గంగా బీ.ఆర్.అంబేద్కర్ "దట్ ఈజ్ భారత్ " అనే పదాలను చేర్చాడు. మూల రాజ్యాంగంలో, పరస్పర మార్పులో భాగంగా "భారత్"ను ఉపయోగించవచ్చని ఆయన ఒక్కసారి కూడా చెప్పలేదు.

ఒక దేశం పేరు మార్పు ఒక రాజకీయ పార్టీ యొక్క ఎజెండాగా ఉండకూడదు. వైవిధ్యం గల భారతదేశం లాంటి దేశంలో, పేరు మార్పుపై ఏకాభిప్రాయాన్ని సాధించాల్సిన అవసరం ఉంది. దేశంలో ఏ మూలనున్న ప్రజలైనా దేశం పేరుతో మానసిక ఉద్వేగ సంబంధాలు కలిగి ఉంటారు. లేకుంటే అది కొన్ని వర్గాలలో పరాయీకరణ భావనను సృష్టిస్తుంది. భారతదేశ గత వలస నుండి విముక్తి కావాలన్న వింతైన ఆలోచన, రాష్ట్రపతి భవన్, పార్లమెంట్, అసెంబ్లీ భవనం లాంటి వలసవాద చిహ్నాలను ధ్వంసం చేయడానికి దారి తీసి, మొత్తం పరిపాలనా నిర్మాణాన్నే మార్చే పరిస్థితి ఏర్పడుతుంది. భారతదేశంలో ఉన్న మొత్తం రైల్వే వ్యవస్థ కూడా గత వలస పాలకుల చిహ్నమే.

భారతదేశ అధ్యక్షతన జరిగిన జీ-20 శిఖరాగ్ర సమావేశ లక్ష్యమైన "వసుధైవ కుటుంబం" ఆలోచనతో, కొత్తగా కనుగొన్న వలస వ్యతిరేక ఆధిక్యత నిజమనే అనిపిస్తుందా?

("ద హిందూ సౌజన్యంతో")

అనువాదం: బోడపట్ల రవీందర్, 984841245



## శీర్షికేల...?

సమాజమా!
అగ్నికణమై అత్యాచారంపై
దిగ్గున లేవాల్సిన చోట
బొగ్గు సుద్దలా పడి ఉన్నందుకు
ఎక్కడా సిగ్గనిపించడం లేదా?
ఒళ్ళంతా ఛిద్రమై కాళ్ళనిండా రక్తంతో
సాయమో అన్నలారా అని అర్థిస్తుంటే ...
ఓ గుడ్డపాత ఒంటికి చుట్టలేని
అశక్తతను నింపుకున్న
మీ పుర్రెలు ఎందుకు భళ్ళున
ఫొటోల వాంతి చేసుకున్నాయో?
సంస్కారం దారి తప్పి
సిగ్గుమాలిన సంచారం చేస్తున్నాయో?
ప్రశ్నల శరాలు మీ ఒంటిని గుచ్చలేదా?
మీ రక్తమెట్ల ఉడకలేదు? శౌర్యమెట్ల లేవలేదు?

కుళ్ళిన ఈ సమాజాన్ని ఏ నాడూ యాచించకమ్మ
జీవశ్చవమైన చైతన్యం వైపు జాలిగా చూడకమ్మ
వీలైతే ఓ ఛర్నాకోల ధరించి దాన్ని చరిచి లేపు
చీము పట్టిన సమాజాన్ని ఎదిరించి కుదుపు
మీ తల్లి చెల్లి తలపుకు రాలేదా అని నిగ్గదియ్
చలనంలేని చట్టాలు చేయడం
గొట్టాలు చాచడమే కాదు
ఒక్క చేతికి వంద చేతులు కలిపి నిలిపే
చైతన్యం నింపే ప్రవాహానికి మళ్ళించే దెపుడు
మనుషులుగా ఈ సమాజాన్ని నడిపే పాలనేదిని
నిగ్గదీయ దిగ్గున లేచిన చైతన్యమై చరించు
నా నీ మన గొంతులుగా
ఏకమై లెగుస్తాయేమో చూద్దాం
మనుషుల మనుషులుగా లేపే ప్రయత్నం చేద్దాం.

(మధ్యప్రదేశ్ - ఉజ్జయినిలో 12ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం ఘటనను నిరసిస్తూ...)

- ఉన్నం వెంకటేశ్వర్లు, 8790068814

## మెయిల్ @ నవతెలంగాణ

### వృత్తివిద్య అధ్యాపకుల క్రమబద్ధీకరణ జరిగేనా?

విద్యార్థి జీవితానికి చదువు ఎంతో సార్థకతనిస్తుంది. అభ్యసన అనంతరం ఉద్యోగం, ఉపాధి ఏదోటి చేసుకొని జీవించడానికి ఉపయోగపడుతుంది. అలాంటి దాంట్లో వత్తివిద్య(ఒకేషనల్ ఎడ్యుకేషన్) ముందంజలో ఉంటుంది. ఇందులో అధ్యాపకుల బోధన కీలకమైంది. అభ్యాసకుడికి నైపుణ్యం, ప్రతిభను మెరుగుపరిచేలా బోధన కృషి జరుగుతుంది. ఇంతటి ప్రాధాన్యత గల వృత్తి విద్యా అధ్యాపకులు తమ వత్తినే కాపాడుకునే అయోమయంలో పడ్డారు. నిత్యజీవితంలో ఉపాధి చూపించే కోర్సులు బోధిస్తూ.. సమాజంలో నిరుద్యోగాన్ని తగ్గించే తమపైనే సర్కారు చిన్నచూపు చూస్తోంది అని ఆవేదన చెందుతున్నారు. మంత్రులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన తమ సమస్య కొలిక్కి రావటం లేదని వాపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చిన సందర్భంగా తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా.. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేందుకు 2016లో జీవో తీసుకొచ్చింది. దీనికి అనుగుణంగా అసెంబ్లీలో 1,1600 మంది రెగ్యులరైజేషన్‌కు అసెంబ్లీ ఆమోదించింది. కానీ తెలంగాణ రాష్ట్ర సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా 5,500 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ జీఓను విడుదల చేసింది. గత 23 ఏండ్లుగా ప్రభుత్వ కళాశాలలో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ.. వారికి ఉపాధి కల్పించే కోర్సులు బోధించే, ప్రభుత్వ కళాశాలలను కాపాడుతున్న తమకు, సాంక్షన్ పోస్టుల్లో పనిచేస్తూ జీఓ నెంబర్12, 101, 109, 483ల ప్రకారం అన్ని రకాల విద్యా అర్హతలు కలిగి ఒకేషనల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను(411)ని పోస్టులు లేవనే కారణంతో రెగ్యులరైజేషన్ మొదటి లిస్టులో కలపకుండా వదిలేశారని వారు ఆవేదన చెందుతున్నారు. వాస్తవానికి స్టేట్ బైఫర్కేషన్ జరిగిన సందర్భంలో కమల్నాథన్ కమిటీ (ఏపీ, టీఎస్ పోస్టుల విభజనకు సంబంధించినది) తెలంగాణ రాష్ట్రానికి ఒకేషనల్ విభాగంలో 842 జూనియర్ అధ్యాపక పోస్టులను కేటాయించింది. ఈ పోస్టులను అవసరానికి అనుగుణంగా కన్వర్షన్ చేసే వెసులుబాటు ఉన్నప్పటికీ అధికారులు వాటిని చేయలేక, పోస్టులు లేవని సమాధానం చెబుతున్నారు. మొదటి లిస్టు ఇస్తున్న సందర్భంలో మిగిలిన కాంట్రాక్టు అధ్యాపకులు అధికారులను, ప్రభుత్వ పెద్దలను కలువగా 15 రోజుల్లో రెండో లిస్టును విడుదల చేస్తామని సర్కారు హామీ ఇచ్చింది. కానీ 4నెలలు గడుస్తున్నా.. సమస్యకు పరిష్కారం లభించలేదు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల్లో రెగ్యులర్‌గా చదివి ఉద్యోగాలు రెగ్యులర్ కాకపోవడం వలన సమాజం, తోటి అధ్యాపకుల నుంచి ఎన్నో రకాల అవమానాలు ఎదుర్కొంటూ మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా వృత్తివిద్య అధ్యాపకులు క్రమబద్ధీకరించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


- తలారి గణేష్

# విద్య సరుకు కాదు... ఓ సామాజిక వస్తువు

విద్య అనేది ఒక సామాజిక వస్తువు. ఇది సరుకు కాదు, దీన్ని మార్కెట్లో అమ్మడం లేదా కొనడం చేయకూడదు. ప్రయివేటీకరణ అనేది విద్యాహక్కును కుదిస్తుంది అంటారు నెల్సన్ మండేలా. రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా అణచివేసే సమాజ నిర్మితిలో అణగారిన వ్యక్తుల సృజనాత్మకతను వెలికితీసి స్వేచ్ఛను ప్రసాదించేశక్తు లను పెంపొందింప చేసేదే విద్య అని ప్రముఖ విద్యావేత్త ఫాలో ప్రియరీ అభిప్రాయం. 1990లో నూతన ఆర్థిక సంస్కరణల ప్రారంభమైన తర్వాత ప్రభుత్వాలు అన్నిరంగాలతో పాటు విద్యను కూడా తమ పౌరులకు అందించవలసిన సామాజిక బాధ్యత నుండి తప్పుకొని మార్కెట్ శక్తుల చేతిలోకి పూర్తిగా అప్పగించే దిశగా ప్రయాణం ప్రారంభించి ఇప్పటికే మూడు దశాబ్దాలు దాటింది. భారతదేశంలో 1978లో ప్రయివేటు విద్యాసంస్థలలో 3.4శాతంగా ఉన్న విద్యార్థులు 1993 నాటికి 9.2శాతంగా 2021-22 UDISE ప్రకారం 2022 నాటికి ప్రయివేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు 33శాతానికి పెరిగారు. ప్రయివేటు పాఠశాలల సంఖ్య 2.3శాతం నుండి నేడు 23శాతానికి చేరాయి. ఈ గణాంకాలు గత మూడు దశాబ్దాల కాలంలో దేశంలో పాఠశాల విద్యలో 90 తర్వాత పెరిగిన ప్రయివేటీకరణ వేగాన్ని తెలియజేస్తుంది. దాదాపు 8కోట్ల 83లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్య నభ్యసిస్తూ ఉన్నారు. 3లక్షల 41వేలమంది ఉపాధ్యాయులు ఈ సంస్థల్లో పనిచేస్తున్నారు. వీరు మొత్తం ఉపాధ్యాయుల్లో 38శాతం ఉన్నారు. UNESCO వారి GEM-2022 నివేదిక ప్రకారం 2014 నుండి స్థాపించిన 97వేల పాఠశాలలో 67వేల పాఠశాలలు, ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి. యునెస్కో గణాంకాలు ప్రకారం 187 దేశాల్లో పాఠశాల విద్యను ప్రయివేటుపరం చేసిన దేశాల్లో 15వ స్థానంలో ఉంది అంటే భారత్‌లో పాఠశాల విద్య ఎంత వేగంగా మార్కెట్ పరం అవుతుందో అర్థం చేసుకోవచ్చు. చైనాలో ప్రాథమిక పాఠశాలలో 8.9శాతం సెకండరీ పాఠశాలలో 14.4శాతం విద్యార్థులు మాత్రమే ప్రయివేటు పాఠశాలల్లో ఉన్నారు. మన పొరుగునే ఉన్న శ్రీలంకలో సైతం ప్రాథమిక స్థాయిలో 3.2శాతం మంది విద్యార్థులు మాత్రమే ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్నారని యునెస్కో గణాంకాలు తెలియజేస్తున్నాయి.


జి. వెంకటేశ్వరరావు
9966135289

**కారణాలు:** భారతీయ సమాజంలో పిల్లలను చదివించుకోవాలని ఆకాంక్ష పెరగడం ఒక సానుకూల అంశం. గతంలో లాగా పిల్లలకు నాలుగు అక్షరం ముక్కలు వస్తే చాలు అనుకునే దశ నుండి పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను స్థాపించి నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వం విఫలం కావడం విద్యార్థులు ప్రయివేటు బాట పట్టడానికి ఒక ప్రధాన కారణం. యునెస్కో GEM- 2022 ప్రకారం ప్రయివేట్‌కు వెళుతున్న విద్యార్థులలో 73శాతం తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందటం లేదు అని, ఇంగ్లీష్ మీడియం విద్య కోసం 12శాతం మంది, 10.2శాతం ప్రభుత్వ స్కూలు అందుబాటులో లేకపోవడం వలన, 4.7శాతం ఇతర కారణాలు ప్రయివేటు బాట పడుతున్నారని తెలియజేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి ఏడు పాఠశాలలకు ఒక పాఠశాలలో ఐదు తరగతులకు వరకు ఒకే ఒక ఉపాధ్యాయుడు బోధిస్తు న్నారు. కానీ ప్రయివేటు పాఠశాలల్లో 81.4శాతం పాఠశాలలు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఉండకూడదు అని అనేక నివేదికలు, చీజ్రూ వంటివి సూచించిన ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై బోధనేతర పనులతో బోధనా సమయం హరించకుపోతుంది. ఇది ప్రభుత్వ పాఠశాలలో విద్యా నాణ్యతను తీవ్రంగా దెబ్బతిస్తుంది. అందువలన ప్రభుత్వ పాఠశాలలు సామాన్య ప్రజలను నమ్మకాన్ని కోల్పోయాయి. ఐదు తరగతులకు ఒకే ఒక ఉపాధ్యాయినిచే బోధించడం అంటే విద్యా హక్కును నిరాకరించడమే అవుతుంది. కేంద్ర విద్యాశాఖ గణాంకాల ప్రకారం ఇప్పటికే దేశవ్యాప్తంగా 1:30 నిష్పత్తిలో పది లక్షల ఉపాధ్యాయుల




పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి మొత్తం ఉపాధ్యాయులు 15.7శాతం అంటే ప్రభుత్వ విద్యపై ప్రభుత్వాల ప్రేమ అర్థమవుతుంది.

**విద్య ప్రాథమిక లక్ష్యాలు పట్టవా?:** విద్య ద్వారా సాంఘీక జాతీయ సమైక్యతను సాధించడం, ప్రజా స్వామిక విలువలు అభివృద్ధి పరచడం, సాంఘీక నైతిక, ఆధ్యాత్మిక విలువలను అభివృద్ధి పరచడం, అంతర్జాతీయ అవగాహన పెంపొందించడం వంటి లక్ష్యాలను కొఠారి కమిషన్ సూచించింది. జాతీయ విద్యావిధానం 1986 కూడా ప్రాథమిక స్థాయిలో మాతృభాషలో బోధన, క్రీడలకు వ్యాయామానికి సముచిత స్థానం, లౌకికత మానవత విలువలు పెంపొందించడం, విద్యలో సమాన కారకాలు కల్పించడం వంటి లక్ష్యాలను నిర్దేశించింది. నూతన విద్యావిధానం కూడా దాదాపుగా ఇదే లక్ష్యాలను సూచించింది. దాదాపుగా దేశంలో సగం మంది పిల్లలు చదువుతున్న ప్రయివేటు విద్యాసంస్థల నిర్వహణ, బోధనా విధానాలపై పర్యవేక్షణ లేకుండా భవిష్యత్తు భారతాన్ని నిర్మించలేం. ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు ఆశించిన మేర లేవనేది అసర్ నివేదిక, యునెస్కో GEM రిపోర్టుల ద్వారా స్పష్టం అవుతుంది. రెండవ తరగతి స్థాయి పాఠ్య పుస్తకాన్ని చదవగలిగిన 3వ తరగతి విద్యార్థులు 20.5శాతం, ఐదో తరగతి విద్యార్థులు 42.8శాతం మంది ఎనిమిదో తరగతి విద్యార్థులు 69.2శాతం మంది మాత్రమే ఉన్నారు అంటే ఈ విద్యాసంస్థల్లో నాణ్యతను అర్థం చేసుకోవచ్చు. విద్యా ప్రయివేటీకరణ విద్యారంగంలో నూతన సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రయివేటీకరణ విధానాలు పాఠశాలలలో పెట్టుబడి పెట్టి నిర్వహించడం వరకే పరిమితం కావడంలేదు. విద్య ప్రాథమికలక్ష్యాన్ని మరిచిపోయేలా నూతన లక్ష్యాలను, నిర్వహణ విధానాలను ప్రవేశపెడుతున్నాయి. ఇవి మార్కెట్ విలువలను పెంచే విధంగా విద్యను మార్చి విద్యలో మాధుర్యాన్ని కోల్పోయేలా చేస్తున్నాయి. విద్యాసంస్థల మధ్య లాభాల పోటీలో భాగంగా పాఠశాలల పనివేళలను పెంచటం, పాఠశాల స్థాయిలోనే జేఈఈ, నీట్, ఐఏఎస్ వంటి పోటీ పరీక్షలకు సంసిద్ధులు చేయడం పేరుతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యా స్వభావాన్ని మాత్రమే కాకుండా కీలకమైన సామాజిక సాంస్కృతిక సంబంధాలను కూడా రూపాంతరం చెందిస్తున్నాయి.

**పరిష్కారాలు:** 3.75 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం 2025 నాటికి చేరి ప్రపంచంలో ఐదు ట్రిలియన్ల డాలర్లతో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించబోతుందని ప్రధాని నరేంద్ర మోడీ ఘనంగా చెప్పుకుంటున్న దేశంలో భావిభారత పౌరుల విద్య కోసం మూడు శాతం లోపు మాత్రమే ఖర్చు పెడుతూ విద్యను అందించవలసిన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం దేశభక్తి అవుతుందా? విద్యార్థులకు అసమాన అవకాశాలను కల్పించే ఈ విద్య వ్యవస్థను మార్చి కొఠారి కమిషన్ సూచించిన విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి. కత్తుల దూసే విద్య వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు, తగిన సౌకర్యాలు విద్యా సంస్థలు కల్పించాలి. విద్యావేత్తలు సూచించిన విధంగా ఏ తరగతి సిలబస్సు ఆ తరగతిలో మాత్రమే బోధించేలా చర్యలు తీసుకోవాలి. భావిభారత పౌరులకు నాణ్యమైన జీవనానికి గ్యారెంటీ ఇస్తూ పని హక్కును అంటే ఉద్యోగ గ్యారెంటీని కల్పించి ఆ పేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలి. అప్పుడు మాత్రమే అత్యంత ఆనంద దాయకమైన దేశాల సరసన మన దేశం చేరుతుంది. ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన ఆనందదాయక దేశాల జాబితాలో మన దేశం అన్నింటికన్నా చివరిన 136 దేశాలలో 126వ స్థానంలో ఉంది అంటే ఈ దేశంలోనే ప్రజల ఎంత ఆనందంగా ఉన్నారు అర్థం చేసుకోవచ్చు. మన పొరుగునే ఉన్న శ్రీలంక, నేపాల్, చైనా బంగ్లాదేశ్ వంటి దేశాల కన్నా వెనుకనే ఉన్నాం. విద్య పేరుతో జరుగుతున్న తంతులో బలవుతున్న బాలల హక్కులను కాపాడకుండా ఈ దేశంలోనే ప్రజల ఆనందాన్ని రెట్టింపు చేయలేం. ఆనందదాయకమైన సమాజ నిర్మాణం కోసం విద్యావంతులు, బాలల హక్కుల సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు పాలకులపై ఒత్తిడి తీసుకురావడం ద్వారానే భవిష్యత్ ఆనందదాయక భారత్‌ను నిర్మించగలం.

# విశాఖలో భారీ క్రికెట్ బెట్టింగ్ మోసం

## సుమారు రూ.368 కోట్లు నష్టపోయిన బాధితులు

- 36 అకౌంట్లు ఫ్రీజ్, 11 మంది అరెస్ట్



**విశాఖపట్నం :** విశాఖలో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా వ్యవహారం బట్టబయలైంది. బాధితులు రూ.368 కోట్ల మేర నష్టపోయినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పోలీసులు 11 మందిని అరెస్టు చేసి, 36 అకౌంట్లను ఫ్రీజ్ చేశారు. విశాఖ నగరానికి చెందిన ఎర్ర సత్తిబాబు తన మిత్రుడు సూరిబాబు మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ.8 లక్షలు నష్టపోయానని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయగా పలు కీలక విషయాలు వెలుగుచూశాయి. విశాఖపట్నం లా అండ్ ఆర్డర్ డిసిపి శ్రీనివాసరావు శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ కేసు వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... నగరానికి చెందిన ఎర్ర సత్తిబాబు నుంచి అందిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. 63 బ్యాంక్ అకౌంట్ల ద్వారా రూ.367,62,97,000 లావా దేవీలు ఈ బెట్టింగ్‌ల నేపథ్యంలో జరిగినట్టు గుర్తించారు. ఈ క్రమంలో కీలక నిందితుడైన అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలానికి చెందిన రెడ్డి సూరిబాబుతోపాటు మరో పది మందిని అరెస్టు చేసి విచారణ చేపట్టారు. 14 ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా ఐపిఎల్ మ్యాచ్‌ల సమయంలో సూరి బాబు 20 నుంచి 30 మంది వ్యక్తుల నుంచి అమౌంట్ కలెక్ట్ చేసేవాడు. సంవత్సరానికి రూ.5 కోట్లు నుంచి రూ.6 కోట్లు బిజినెస్ టర్నోవర్ జరిగేలా చూసేవాడు. సేకరించిన మొత్తాన్ని సూర్యాబాగ్‌కు చెందిన టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వాహకుడు దినేష్ కుమార్‌కు పంపేవాడు. అందుకుగాను సూరిబాబుకు రెండు శాతం కమీషన్ దక్కేది. ఈ విధంగా తనకు తెలిసిన వ్యక్తులను బుకీలుగా మార్చి కమీషన్ కోసం బెట్టింగ్ నిర్వహించేలా ఆయన ప్రేరేపించేవాడు. సర్వర్‌లోని లోపాలను గుర్తించి డబ్బులు పెట్టిన వారికి నష్టం వచ్చేలా, ఓడిపోయే జట్లపై ఎక్కువ మొత్తంలో బెట్టింగ్ వేసేలా బుకీలు పథకాలు రచించేవారు. ఈ విషయం తెలియక ప్రజలు ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టి నష్టపోయే వారు. ఒకవేళ ఎవరైనా డబ్బులు గెలుచు కున్నా, యాప్‌లలోని వారి ఖాతాను బ్లాక్ చేసి నకిలీ పత్రాలతో ఓపెన్ చేసి సేవింగ్స్ అకౌంట్‌కు ఆ నగదును జమ చేసి అక్కడి నుంచి కొన్ని కార్పొరేట్ అకౌంట్లకు బదిలీ చేసేవారు. ఈ బెట్టింగ్ రాకెట్ వ్యవహారం బట్టబయలైన తరువాత ప్రధాన నిందితుల కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. ఇప్పటివరకూ అరెస్టయిన వారిలో రెడ్డి సూరిబాబు, బర్రి శీను, గుర్రం శివ, కిలాడి శ్రీనివాసరావు, అల్లు నూకరాజు, పురిటి కొండబాబు, పురిటి వెంకటేశ్వర్లు, సుందరపు గణేష్, ధూళి నూకరాజు, హండ దినేష్ కుమార్, వుప్పు వాసుదేవరావు ఉన్నారు. వీరంతా ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందినవారు.

# అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం ప్రధాని రాక

- రేపు, 3న బహిరంగ సభలు : జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



వచ్చే నెల ఒకటో తేదీన రూ.543 కోట్లతో జక్లర్ నుంచి కృష్ణ కొత్త రైల్వే పనులకు శంకుస్థాన చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాబోతున్నారనీ, మహబూబ్‌నగర్ జిల్లాలోని భూత్పూర్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. మూడో తేదీన నిజామాబాద్‌లో బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. రెండు రోజుల్లో మొత్తం రూ.13, 545 కోట్లను తెలంగాణకు అంకితం చేయనున్నారని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాచిగూడ నుంచి రాయచూర్ కొత్త రైల్ మార్గానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. రూ.2661 కోట్ల ఖర్చుతో నిర్మించిన చర్లపల్లి నుంచి కర్ణాటక వరకు 230 కిలోమీటర్ల హెచ్‌పీసీఎల్ గ్యాస్ పైప్ లైన్ ప్రారంభిస్తారన్నారు. దీంతో మరో 36 లక్షల గ్యాస్ కలెక్షన్లు ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. రూ.1932 కోట్లతో కృష్ణపట్నం నుంచి హైదరాబాద్‌కు చమురు పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తారని చెప్పారు. లక్ష ఇరవై కోట్ల రూపాయలతో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. అక్టోబర్ 3న నిజామాబాద్‌కు ప్రధాని మోడీ రాబోతున్నారని చెప్పారు. అక్కడ రూ.8 వేల 21 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేస్తారన్నారు. అదే రోజు 6 వేల కోట్లతో 800 మెగావాట్ల ఎన్టీపీసీ ప్రాజెక్టును మోడీ ప్రారంభిస్తారని తెలిపారు. అల్ట్రా సూపర్ టెక్నాలజీతో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా తక్కువ బొగ్గుతో ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చుననీ, కార్బన్‌డై ఆక్సయిడ్ తగ్గుతుందని పరిణామం కూడా తగ్గుతుందని చెప్పారు. నిజామాబాద్ ఇందూర్ లో హెల్త్ ప్రాజెక్ట్ ప్రాంభిస్తారని తెలిపారు. రూ.1300 కోట్లతో 493 బస్తీ దవాఖానలు, క్రిటికల్ కేర్ లను ప్రారంభిస్తారని చెప్పారు. 20 జిల్లా సెంటర్లలో 50 పడకల ఆస్పత్రులను క్రిటికల్ కేర్ బ్లాకులను నిర్మించబోతున్నట్టు తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఆ పార్టీ నేతలకు మోడీ పర్యటనపై మాట్లాడే హక్కు లేదని చెప్పారు.

# ములుగు నియోజకవర్గ నిధులపై స్పష్టతనివ్వండి

## ఎమ్మెల్యే సీతక్క కేసులో హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ములుగు నియోజకవర్గానికి అభివృద్ధి నిధుల మంజూరుపై స్పష్టత నివ్వాలని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తన నియోజకవర్గానికి రూ.2.6 కోట్లను మంజూరు చేస్తూ ఈ ఏడాది ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందనీ, అయితే నిధుల్ని విడుదల చేయలేదని పేర్కొంటూ ములుగు ఎమ్మెల్యే డీఏ సీతక్క హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ చిల్లకూరు సుమలత శుక్రవారం విచారించారు. జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్ నిధులు రాకుండా అడ్డుకుంటున్నారనీ, నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి ఫలాలు అంద కుండా చేస్తున్నారని ఆమె తరపు లాయర్లు వాదించారు. ఈ క్రమంలో నియోజకవర్గ అభివృద్ధి నిధుల మంజూరుపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది.

# అలిశెట్టి కుటుంబానికి డబుల్‌బెడ్ రూమ్

## కేటాయించిన కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ కవి, అలిశెట్టి ప్రభాకర్ కుటుంబానికి అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందనీ, ఆయన కుటుంబానికి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయిస్తున్నట్టు మంత్రి కేటీఆర్ తెలిపారు. తన కవిత్వాన్ని నిర్భాగ్యుల గొంతుకగా మలచిన ప్రజా కవి అలిశెట్టి అని పేర్కొన్నారు. తెలంగాణ శ్రీ శ్రీ గా అభిమానులు పిలుచుకునే అభ్యుదయ కవి అని కొనియాడారు. నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేటి జగిత్యాల జిల్లా కు చెందిన అలిశెట్టి ప్రభాకర్ చిత్రకారుడుగా, ఫోటోగ్రాఫర్ గా అభ్యుదయ కవిగా సమాజం కోసం నిరంతరం శ్రమించి తన జీవితాన్ని త్యాగం చేసాడ న్నారు. మనసున్న ప్రతి మనిషిని తన కవిత్వంతో కదిలించాడని తెలిపారు. నాటి ఉమ్మడి పాలనలో సామాన్యులకు జరిగే అన్యాయాల పై కలం పోరాటం చేసిన సృజనాత్మక కవి అని పేర్కొన్నారు. దారితప్పిన సామాజిక పోకడలను పదునైన పదాలతో కూడిన సునిశిత వ్యంగ్యంతో సరిదిద్దే ప్రయత్నం చేశాడన్నారు. పేదరికం మీద, మహిళా సమస్యలమీద, పల్లె పట్నం బాధల మీద సమస్త సామాజిక రంగాలలోని అసమానతలు, అన్యాయాల మీద తన కవితల బాణాలను గురిపెట్టి కొడుతూ సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాల తరపున బాధ్యత కలిగిన సైనికుడుగా అక్షర పోరాటం చేసినవాడ న్నారు. సమాజం కోసం తన జీవితాన్నే త్యాగం చేసి తనువు చాలించిన కవి అలిశెట్టి భార్య, పిల్లలు కుటుంబం నేడు పేదరికంలో మగ్గుతుండడం, భార్య భాగ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నదని తెలుసుకున్న సీఎం కేసీఆర్ అలిశెట్టి కుటుంబానికి సరియైన విధంగా సహాయం అందించే చర్యలు చేపట్టాలని ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు దివంగత అలిశెట్టి ప్రభాకర్ భార్య భాగ్యమ్మ పేరుతో అసీఫ్ నగర్‌లోని జియాగూడలో నిర్మించిన డబుల్ బెడ్‌రూంల సముదాయంలో ఒకదానిని కేటాయిస్తూ, హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. తమకు డబుల్ బెడ్ రూం కేటాయిం చినందుకు అలిశెట్టి ప్రభాకర్ భార్య భాగ్యమ్మ, కుమారులు సంగ్రామ్, సంకేత్ సహా ఇతర కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మంగోలియాలో మెగాకు మరో ప్రాజెక్ట్



**హైదరాబాద్:** మెఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) మంగోలియాలో మరో ప్రాజెక్టును దక్కించుకుంది. తాజాగా అత్యా ధునిక ముడి చమురు రిఫైనరీ నిర్మాణ కాంట్రాక్టును పొందడంతో.. ఆ దేశంలో మూడో భారీ ప్రాజెక్ట్‌ను సంపాదించుకు న్నట్లయ్యింది. దీని విలువ 648 మిలి యన్ అమెరికన్ డాలర్లు. భారత కరెన్సీలో దాదాపు రూ 5400 కోట్లు విలువ చేస్తుందని ఆ కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇందుకు సంబంధించి మంగోల్ రిఫైనరీ, మేఘా ఇంజనీరింగ్ సంస్థల మధ్య మంగోలియా రాజధాని ఉలాన్బాతర్ లో ఒప్పందం జరిగింది. ఒప్పందంపై ఎంఇఐఎల్ మేనే జింగ్ డైరెక్టర్ పివి కృష్ణారెడ్డి సమక్షంలో మంగోల్ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్టాన్సెట్సెగ్ దశ్దవా, ఎంఇఐఎల్ హైడ్రోకార్బన్స్ విభాగం ప్రెసిడెంట్ పి రాజేష్ రెడ్డి సంతకాలు చేశారు. ఇప్పటికే మంగోలి యాలో తొలి గ్రీన్ ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీని 598 మిలియన్ అమెరికన్ డాలర్లతో మేఘా ఇంజనీరింగ్ సంస్థ నిర్మిస్తోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి 189 మిలియన్ల అమెరికన్ డాలర్లతో క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను అభివృద్ధి చేస్తోంది. ఈ మూడు ప్రాజెక్టుల విలువ 1. 436 బిలియన్ అమెరికన్ డాలర్లు (దాదాపు రూ.11,900 కోట్లు)గా ఉంది. భారత్, మంగోలియా దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలకు మంగోలియా రిఫైనరీ ప్రాజెక్ట్ ఒక ఉదాహరణ అని అల్టాన్సెట్సెగ్ దశ్దవా పేర్కొన్నారు. మంగోలియాలో తొలి గ్రీన్ ఫీల్డ్ రిఫై నరీ నిర్మాణంలో భాగస్వామ్యం అయినందుకు తమ కు గర్వంగా ఉందని పివి కృష్ణారెడ్డి అన్నారు. ఈ రిఫై నరీ వల్ల మంగోలియా ఆర్థికంగా అభివృద్ధి చెందటం తో పాటు, దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ జనరల్ మేనేజర్ వికల్ప్ పలివాల్, మంగోలియా ఎంపిటి ఇంక్ టు షాన్, మంగోలియాలో భారత రాయబార కార్యాల య ప్రతినిధి సంజీవకుమార్ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ధర్నా

- చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన
- దామరచర్లలో మంత్రి పర్యటనతో అరెస్ట్

నవతెలంగాణ- విలేకరులు

ఆశా వర్కర్లు శుక్రవారం పలుచోట్ల ధర్నాలు చేశారు. ర్యాలీలు శారు. చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు.నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో ఆశా వర్కర్ల సమ్మె కొనసాగింది. దామరచర్ల మండలంలో మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన సందర్భంగా ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేశారు. విడుదల అనంతరం ఆశాలు సమ్మె కొనసాగించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టౌన్ కేంద్రంలో ఆశ వర్కర్లు ర్యాలీ తీశారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దర్నా చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆశ వర్కర్ల ధర్నా నిర్వహించి, ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనం తరం తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. యాచారంలో అంగన్‌వాడీల తో కలిసి ఆశావర్కర్లు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. గండిపేటలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసరలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన తెలిపారు.

# అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్‌సీ రద్దు :బీఎస్పీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఎస్పీ అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్‌సీ బోర్డును రద్దు చేస్తామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ట్విటర్ వేదికగా స్పందించారు. టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మెన్, సభ్యులపై సీబీఐ విచారణకు ఆదేశిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అన్ని ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపారు. పరీక్షా పేపర్లను లీక్ చేసి, వేల కోట్లకు అమ్ముకున్నారని విమర్శించారు. తద్వారా 35లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారని తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మెన్ జనార్దన్ రెడ్డిని, సభ్యులను తక్షణమే బర్తరఫ్ చేయాలనీ, కొత్త బోర్డు సభ్యులను నియమించిన తర్వాతే టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# మల్టీజోన్-2లో కోర్టు అనుమతితో పదోన్నతులు చేపట్టండి

- మంత్రి సబితకు ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మల్టీజోన్-2లోని ఉపాధ్యాయులకు కోర్టు అనుమతితో పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు. గెజిటెడ్ హెడ్మాస్టర్ (జీహెచ్ఎం) పదోన్నతులు జరిగిన మల్టీజోన్-1, మల్టీజోన్-2 ప్రభుత్వ యాజమాన్యంలోని మిగిలిన ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. టెట్ ఉత్తీర్ణత అయిన వారికే పదోన్నతి అనే నిబంధనను మార్చి కోర్టు అనుమతితో సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని సూచించారు. పండితులు, పీఈటీలపై ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా అందరికీ న్యాయం చేసేలా పదోన్నతులు కల్పించాలని కోరారు. 317 జీవో ద్వారా సొంత జిల్లాల నుంచి ఇతర జిల్లాలకు కేటాయించిన వారిని తిరిగి వారి సొంత జిల్లాలకు పంపేటపుడు సరిపడా ఖాళీల్లేకుంటే సూపర్‌న్యూమరరీ పోస్టులను సృష్టించాలని తెలిపారు. ఏజెన్సీలో నియామకమైన వారిని మైదాన ప్రాంతానికి పంపడం చట్టవిరుద్ధమమంటూ తన దృష్టికి కొందరు ఉపాధ్యాయులు తెచ్చారనీ, దీనిపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారికి మినిమం టైంస్కేల్ ఇవ్వాలని కోరారు.

## బిజినెస్

### కరిగిపోతున్న విదేశీ మారకం నిల్వలు

**వరుసగా మూడో వారంలోనూ తగ్గుదల**

**నాలుగు నెలల కనిష్టానికి పతనం : ఆర్బీఐ వెల్లడి**



**ముంబయి :** భారత విదేశీ మారకం నిల్వలు క్రమంగా కరిగిపోతున్నాయి. వరుసగా మూడో వారంలోనూ పడిపోయాయి. శుక్రవారం ఆర్బీఐ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. సెప్టెంబర్22తో ముగిసిన వారంలో ఏకంగా 2.3 బిలియన్ డాలర్లు కరిగిపోయి 590.70 బిలియన్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం రెండు వారాల్లో 5.9 బిలియన్ల నిల్వలు క్షీణించాయి. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి క్షీణతను అడ్డుకునేందుకు ఆర్బీఐ డాలర్లను విక్రయించడంతో నిల్వలు తగ్గుతున్నాయని ఫారెక్స్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2021 అక్టోబర్‌లో భారత విదేశీ మారకం నిల్వలు 645 బిలియన్ డాలర్లకు చేరి ఆల్‌టైం గరిష్ట స్థాయిని నమోదు చేశాయి. ఆ తర్వాత నుంచి హెచ్చు.. తగ్గులు చోటు చేసుకుంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరల పెరుగుదల, భారత స్టాక్ మార్కెట్ల పట్ల విదేశీ ఇన్వెస్టర్ల ఆసక్తి తగ్గడం.. ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర అంశాలు మారకం నిల్వలపై ఒత్తిడి పెంచుతోందని బీఎన్‌పీ పరిబాస్ బై షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనుజ్ చౌదరీ పేర్కొన్నారు. దేశ ఎగుమతులు క్షీణించడం, దిగుమతులు పెరగడంతో వాణిజ్య లోటు ఎగిసిపడి.. తద్వారా కరెంట్ ఎకౌంట్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. దీంతో చెల్లింపులు భారం పెరుగుతోంది. ప్రస్తుత ఏడాది జూన్ చివరి నాటికి విదేశీ రుణాలు దాదాపు రూ.52 లక్షల కోట్లకు చేరడం.. వాటికి సంబంధించిన అప్పులు, వడ్డీలు డాలర్ల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. 2023 జూన్ త్రైమాసికంలో భారత సరుకుల వాణిజ్య లోటు 55.6 బిలియన్లకు పెరిగింది. ఇంతక్రితం ఏప్రిల్‌లో త్రైమాసికంలో ఇది 52.6 బిలియన్లుగా చోటు చేసుకుంది. మరోవైపు విదేశాల్లోని భారతీయుల రెమిటెన్స్‌లు 28.6 బిలియన్ల నుంచి 27.1 బిలియన్లకు తగ్గాయి. ఈ పరిణామాలన్నీ భారత విదేశీ మారకం నిల్వలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.

### వచ్చే ఏడాది ఎగరనున్న జెట్ ఎయిర్‌వేస్

**న్యూఢిల్లీ :** వచ్చే ఏడాది నుంచి జెట్ ఎయిర్‌వేస్ విమాన సేవలు తిరిగి ప్రారంభం కానున్నాయని జలాన్ కర్లాక్ కన్సార్షియం వెల్లడించింది. తాజాగా దివాలా ప్రక్రియకు మరో రూ.100 కోట్లు నగదు జమ చేసినట్లు పేర్కొంది. దీంతో ఆ సంస్థ ఇప్పటి వరకు రూ.350 కోట్లు పెట్టుబడి పెట్టినట్లయ్యింది. ఆర్థిక సంక్షోభంతో 2019లో ఈ సంస్థ మూత పడగా.. దివాలా పరిష్కార ప్రక్రియలో జలాన్ కర్లాక్ బిడ్డింగ్‌లో దక్కించుకుంది.

### దక్షిణాదిలో ఉజ్జీవన్ ఎస్‌ఎఫ్‌బి 200 శాఖలకు విస్తరణ

**కలబురగి :** ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ దక్షిణాదిలో 200 శాఖలకు విస్తరించినట్లు ప్రకటించింది. కర్నాటకలోని కలబురగిలో కొత్త శాఖను ఏర్పాటు చేయడం ద్వారా ఈ మైలురాయికి చేరినట్లు పేర్కొంది. డిజిటల్ బ్యాంకింగ్, విభిన్న ఆదాయ మార్గాలకు ప్రాధాన్యతనిస్తూ ఖాతాదారులను పెంచుకుంటున్నట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా 686 శాఖలతో 22 లక్షల మంది ఖాతాదారులను కలిగి ఉన్నట్లు వెల్లడించింది.

### కుషాయిగూడలో అతిపెద్ద నేషనల్ మార్ట్ ఏర్పాటు

**హైదరాబాద్ :** నగర కేంద్రంగా పని చేస్తోన్న 'నేషనల్ మార్ట్ - ఇండియా కా సూపర్ మార్కెట్,' హైదరాబాద్‌లోని కుషాయిగూడ సమీపంలోని నాగారంలో అతిపెద్ద స్టోర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. 40వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన దీనిని శుక్రవారం లాంచనంగా ప్రారంభించింది. ఇక్కడ వినియోగదారులు ఒకేచోట వారికి కావాల్సిన ప్రతీది సులభంగా షాపింగ్ చేయవచ్చని నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యశ్ అగర్వాల్ పేర్కొన్నారు. తమ స్టోర్లలో 365 రోజుల పాటు ఆఫర్లను అందిస్తున్నామన్నారు. ఇది తమకు 6వ స్టోర్ అని తెలిపారు. ఈ ఏడాది మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మరికొన్ని చోట్ల కూడా కొత్త స్టోర్లను అందుబాటులోకి తేనున్నామన్నారు.

### నిధుల సమీకరణలో ముఫిన్ గ్రీన్ ఫైనాన్స్

**హైదరాబాద్ :** బ్యాంకింగేతర విత్త సంస్థ ముఫిన్ గ్రీన్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించనున్నట్లు తెలిపింది. ఇందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందని ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. కన్వర్టబుల్ వారంట్స్ ద్వారా రూ.140 కోట్ల నిధులు సమీకరించనున్నట్లు తెలిపింది. ఇందుకోసం 2.55 కోట్ల ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు పేర్కొంది. ఒక్కో వారెంట్ సబ్‌స్క్రిప్షన్ ధరను రూ.55గా నిర్ణయించింది. శుక్రవారం బీఎస్‌ఈలో ముఫిన్ గ్రీన్ షేర్ 9.99 శాతం పెరిగి రూ.83.34 వద్ద ముగిసింది.

### దోస్త్ ప్రత్యేక విడతలో 6,843 మందికి సీట్ల కేటాయింపు

**- నేటి వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ఖాళీ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ప్రత్యేక విడతలో 6.843 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ కార్యదర్శి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ, వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు దోస్త్ ఖాళీ సీట్ల భర్తీ కోసం ప్రత్యేక విడత సీట్లను శుక్రవారం కేటాయించారు. ఇంట్రా కాలేజీ, ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను ఒక ప్రకటనలో విడుదల చేశారు. దోస్త్ ప్రత్యేక విడతలో 7,040 మంది వెబ్‌ఆప్షన్లు నమోదు చేశారని వివరించారు. మొదటి ప్రాధాన్యత ద్వారా 6,061 మంది, రెండో ప్రాధాన్యత ద్వారా 782 మంది విద్యార్థులు సీట్లు పొందారని తెలిపారు. తక్కువ వెబ్‌ఆప్షన్లు నమోదు చేయడం వల్ల 197 మంది సీట్లు పొందలేకపోయారని పేర్కొన్నారు. సీటు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ శనివారం వరకు గడువుందని తెలిపారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని విద్యార్థులు సీట్లు కోల్పోతారని పేర్కొన్నారు. ఈనెల 30 నుంచి వచ్చేనెల మూడు వరకు దోస్త్ ఇంట్రా కాలేజీ విడత ద్వారా వెబ్ ఆప్షన్లను నమోదు చేయాలని తెలిపారు. వచ్చేనెల నాలుగున సీట్లను కేటాయిస్తామని వివరించారు. కాలేజీల్లో సీట్లు ధ్రువీకరించుకున్న విద్యార్థులకే ఇంట్రా కాలేజీ విడతకు అర్హులని స్పష్టం చేశారు.

### అక్టోబర్ 2న తంగిరాల అవార్డ్ ప్రధానోత్సవ సభ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తంగిరాల మెమోరియయల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మక తంగిరాల కృష్ణ ప్రసాద్ 24వ స్మారక రంగస్థల పురస్కారం డాక్టర్ ముడుంబై పురుషోత్తమాచార్యకు ప్రదానం చేయనున్నారు. ఈ మేరకు తంగిరాల ట్రస్ట్ బాధ్యులు గోపీకృ ష్ణ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అక్టోబర్ 2న ఉదయం 10 గంటలకు నల్లగొండలోని ఎంవీఎన్ భవన్‌లో (ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో) సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా నవ తెలంగాణ ఫ్యూచర్స్ ఎడిటర్ కె.ఆనందాచారి, కళారత్న చింతా వెంకటేశ్వర్లు, హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షులు కె.చంద్రమోహన్, ప్రముఖ కథా రచయిత పుప్పాల కృ ష్ణమూర్తి, తెలంగాణ సాహితీ కోశాధికారి ఏ.మోహన్ కృష్ణ, కవులు సాగర్ల సత్తెయ్య, బి.గోపీకృష్ణ, తంగిరాల ట్రస్ట్ అధ్యక్షులు తంగిరాల చక్రవర్తి తదితరులు పాల్గొననున్నారు. కవులు, రచయితలు, సంగీతకారులు హాజరై తెలంగాణకు గర్వకారణంగా నిలిచి కేంద్ర ప్రభుత్వ జాతీయ పురస్కారం పొందిన పురుషోత్తమాచార్యను అభినందించనున్నారు.

# దళితుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం

## డిసెంబర్ 4న చలో పార్లమెంట్

- కేవీపీఎస్, వ్యవసాయకార్మిక ఏపీ సంఘాల మహాధర్నాలో బి వెంకట్



**అమరావతి :** దళితుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 4వ తేది చలో పార్లమెంటు నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి బి వెంకట్ తెలిపారు. ఏపీ కేవీపీఎస్, ఏపీ వ్యవసాయ కార్మికసంఘాల ఆధ్వర్యంలో దళితులకు సామాజిక న్యాయం డిమాండ్ చేస్తూ శుక్రవారం విజయవాడలో మహాధర్నా జరిగింది. ఈ ధర్నాకు కేవీపీఎస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బి.వెంకట్ మాట్లాడుతూ చలో పార్లమెంటుకు ముందు దేశ వ్యాప్తంగా లక్షలాది సంతకాలు సేకరించనున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాలతో పాటు అనేక రాష్ట్రాల్లో దళితులపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు. అదే సమయంలో కేరళ ప్రభుత్వం దళితులను దేవాలయాల్లో పూజారులుగా నియమిస్తోందని, దళితవ్యక్తిని దేవాదాయశాఖ మంత్రిగా నియమించారని చెప్పారు. దళితుల సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయన్నారు. ఇదే తీరు కొనసాగితే కేంద్రంలో నరేంద్రమోడీతో పాటు, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని దళితులు గద్దెదింపడం ఖాయమన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి దళితులపై దాడులు మరింత పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సబ్ ప్లాన్ చట్ట నిధులు నవరత్నాలకు బదలాయించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు..

**జస్టిస్ పున్నయ్య కమిషన్, కోనేరు రంగారావు కమిటి సిఫారసులు అమలు చేయాలి - వి శ్రీనివాసరావు**

రాష్ట్రంలో దళితుల సమస్యల పరిష్కారానికి జస్టిస్ పున్నయ్య కమీషన్, కోనేరు రంగారావు కమిటి చేసిన సిఫారసులను ఏపీ ప్రభుత్వం అమలు చేయాలని ఈ సందర్భంగా దళిత శోషణ్ ముక్తి మంచ్ జాతీయ నాయకులు వి శ్రీనివాసరావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా తీసుకువస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మాట తప్పారన్నారు. అలాగే దళితులకు, గిరిజనులకు రిజర్వేషన్‌లో ఉద్యోగాలు లేకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కులాంతర వివాహం చేసుకున్న వారికి రక్షణ లేకుండా పోతోందన్నారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఏపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల వద్ద వున్న కొద్దిపాటి భూములు కూడా లేకుండా చేసే కుట్రలో భాగంగానే అసైన్డ్ చట్ట సవరణకు పూనుకుందన్నారు. రాష్ట్రంలో భూస్వాముల వద్ద లక్షల ఎకరాల భూములున్నాయని వాటిని పేదలకు పంచకపోతే వ్యవసాయకార్మిక సంఘం, కెవిపిఎస్‌లు జెండాలను పాతి భూములను పేదలకు పంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ డీబీయఫ్ వీసీకే నాయకులు బాగ్యారావు, విద్యాసాగర్, సుమమాల రాష్ట్ర అధ్యక్షులు కన్నెగంటి బాస్కరరావు, ఆవాజ్ ఏపీ రాష్ట్ర కార్యదర్శి చిట్టి, ఐలు రాష్ట్ర నాయకులు ఆవుల వెంకట్రావు, వ్యవసాయ కార్మిక మహిళా కన్వీనర్ నాగ శివరాణి, నాయకులు కల్యాణ్, డప్పు కళాకారుల సంఘం ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి క్రాంతి కుమార్, కాటికాపరులు సంఘం ఏపీ రాష్ట్ర నాయకులు ఎండి ఆనంద్ బాబు, జి నటరాజ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీ ఉభయ సంఘాల రాష్ట్ర నాయకులు కెవి నారాయణ, అన్వేష్, పెద్దన్న, ఓ రంగమ్మ, రామదాసు, రమణ, తిరుపాలు, అరుణాచలం, బి రఘురాం, కంకణాల ఆంజనేయులు, అప్పారావు, రవిబాబు, క్రాంతిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మత్స్యరంగం అభివృద్ధికి కేంద్రం సహకరించాలి

- కేంద్రమంత్రికి పిట్టల రవీందర్ వినతిపత్రం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మత్స్యరంగం అభివృద్ధికి ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం కూడా తమ వంతు బాధ్యతగా సహాయ, సహకారాలందించాలని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్ కేంద్ర మత్స్య శాఖ మంత్రి పురుషోత్తం రూపాలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజుల పర్యటన ముగించుకొని శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరే ముందు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల పిట్టల రవీందర్‌ను ప్రత్యేకంగా కలుసుకొని చర్చించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ (ఎన్ఎఫ్‌డీబీ) ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్వై) పథకంలో కనీసం 50 శాతం నిధులను సాంప్రదాయ మత్స్యకారుల సంక్షేమానికి వినియోగించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో రవీందర్ కోరారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో రాష్ట్రస్థాయి ఫిషరీస్ ఫెడరేషన్‌కు ప్రత్యేకంగా భాగస్వామ్యం కల్పించడంతోపాటు నేరుగా దరఖాస్తులను సిఫారసు చేసే వెసులుబాటును కలుగజేయాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఎంపికయ్యే మత్స్య సహకార సంఘాలకు, వాటిలోని సభ్యులకు 60 శాతం సబ్సిడీని అందజేయాలని కూడా చైర్మెన్ కేంద్ర మంత్రిని కోరారు.

దేశవ్యాపితంగా చేపల వేటపై నిషేధం అమలుపరిచే 45 రోజుల కాలానికి ప్రతి మత్స్యకారునికి ప్రస్తుతం అందజేస్తున్న 4,500 జీవన భృతి మొత్తాన్ని రూ.తొమ్మిది వేలకు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉపరితల జల వనరుల విస్తీర్ణంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర భాగాన నిలుస్తున్నదని, అందువల్ల ఉపరితల జనవనరుల చేపల పెంపకంలో పరిశోధనలు నిర్వహించే - సిఐఎఫ్‌ఆర్‌ఐ- సెంటర్ ఫర్ ఇన్ ల్యాండ్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ సంస్థకు సంబంధించిన ప్రాంతీయ విభాగాన్ని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఏర్పాటు చేయాలని ఆయన కేంద్ర మంత్రికి సూచించారు. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## పంటలు ఎండిపోతున్నాయి...పట్టించుకోండి

- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



విద్యుత్ లేకపోవడంతో పంటలు ఎండిపోతుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తానని మోసం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. 24గంటల కరెంట్ ఇస్తున్నట్టు ప్రభుత్వం నిరూపిస్తే.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయబోనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. కడవరకూ పార్టీలోనే ఉంటానని తేల్చి చెప్పారు.'పరీక్షల నిర్వహణలో టీఎస్‌పీఎస్సీ పూర్తిగా విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తాం. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు 15వ తేదీన ఇస్తున్నారు. ఝార్ఖండ్‌లో ఒకటో తేదీనే జీతాలు పడతాయని గుర్తు చేశారు. రాష్ట్ర మంత్రులు నాతో వస్తే కర్ణాటకలో అమలవుతున్న పథకాలు చూపిస్తా. స్పెషల్ ఫ్లైట్ పెడతాను. ఏపీ, కర్ణాటకలో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయదు?' అని ప్రశ్నించారు.ప్రభుత్వ హామీని నమ్మి లక్షల ఎకరాల్లో పంటలు వేస్తే సగం ఎండిపోతున్నాయని చెప్పారు. ఎక్కడ కూడా 14 గంటలు మించి కరెంట్ ఇవ్వడం లేదన్నారు. ఏ సబ్ స్టేషన్‌కు రమ్మంటావో చెప్పు...చర్చకు సిద్ధమంటూ మంత్రులు. కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెపుతామని హెచ్చరించారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

## అక్టోబర్ 2 నుంచి జిల్లాల్లో పర్యటనలు

- టీపీసీసీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ శ్రీధర్‌బాబు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారేం కోరుకుంటున్నారో తెలుసుకునేందుకు టీపీసీసీ మ్యానిఫెస్టో కమిటీ అక్టోబర్ 2 నుంచి జిల్లా పర్యటనలు చేస్తామని కమిటీ చైర్మెన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. శుక్రవారం హైద రాబాద్ లోని గాంధీభవన్‌లో కమిటీ పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సుదీర్ఘంగా అనేక అంశాలు. అన్ని వర్గాల సంక్షేమం గురించి చర్చించినట్టు తెలిపారు. అక్టోబర్ 2న ఆదిలాబాద్, సాయంత్రం నిజామా బాద్ జిల్లాలో పర్యటించను న్నట్టు తెలిపారు. తెలంగాణలో విద్యార్థులకు ఉచిత ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఉపయోయోగపడేలా ఒక మంచి సంక్షేమ పథకాన్ని రూపొందిస్తామన్నారు. త్వరలో ఇంకా కొన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా మరిన్ని పథకాల రూపకల్పన చేస్తామన్నారు. సీఆర్పీఎఫ్ మాజీ జవాన్లు తమ సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిపై చర్చించిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

**కాంగ్రెస్‌లోకి మోత్కుపల్లి ..కర్నాటక వెళ్లి డీకేతో భేటీ**

సీఎం కేసీఆర్‌పై అసంతృప్తితో రగిలిపోతున్న మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా కర్నాటక రాష్ట్రానికి వెళ్లి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. కాంగ్రెస్‌లో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్టు తెలిసింది.

**అక్రమ మైనింగ్‌పై ఫిర్యాదు: బక్క జడ్సన్, కోదండరెడ్డి**

ఇబ్రహీంపట్నం అబ్దుల్లాపూర్‌మెట్టు మండలంలో బండ రావిలాల, చిన్న రావిలాల గ్రామాల్లో వెయ్యి ఎకరాలలో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బక్కజడ్సన్, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు.

## రైల్వే, విద్యుత్ రంగ ప్రయివేటీకరణ చర్యలను తిప్పికొట్టండి: సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైల్వే, విద్యుత్ రంగ సంస్థల ప్రయివేటీకరణ చర్యలను ప్రజల సహకారంతో తిప్పికొట్టాలని సీఐటీయూ శ్రేణులకు ఆ యూనియన్ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు. వాటిలో సంస్కరణల వల్ల ఉద్యోగుల హక్కులకు భంగం కల్గడమే కాకుండా ప్రజల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కల్గుతున్నదన్నారు. వాటి దుష్ఫలితాలు దేశ ప్రజలంతా అనుభవించాల్సి వస్తుందన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ..మోడీ సర్కారు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ స్వతంత్రంగా పోరాడిందనీ, ఐక్య ఉద్యమాల్లో ముఖ్య భూమిక పోషిస్తున్నదన్నారు. ఈ పోరాటాల్లో ప్రజలను మరింత భాగస్వామ్యం చేయాలని సీఐటీయూ శ్రేణులకు పిలుపునిచ్చారు. పోరాట కార్యాచరణలో భాగంగా అక్టోబర్ 1 నుంచి 10 తేదీ వరకు గ్రామస్థాయిలో సన్నాహాలు చేయాలనీ, అక్టోబర్ 11 నుంచి 25 తేదీ వరకు మండల సదస్సులు, నవంబర్ 3న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ప్రయాణీకులను సమీకరించి నవంబర్ 9న రైల్వే స్టేషన్ల వద్ద, విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నవంబర్ 16న ధర్నాలు చేయాలన్నారు. ప్రజా స్పందనతో ప్రతిఘటనకు ఉద్యుతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కౌన్సిల్‌లో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కూడా మాట్లాడారు. యూనియన్ పోరాటాలను, భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

## అక్టోబర్ 5న విజయ మెగా డెయిరీ ప్లాంట్ ప్రారంభం : మంత్రి తలసాని

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ విజయ డెయిరీకి చెందిన మెగా డెయిరీ ప్లాంట్‌ను అక్టోబర్ 5న ప్రారంభించనున్నట్టు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో విజయ డెయిరీ బోర్డు సమావేశం జరిగింది. సమావేశంలో డెయిరీ చైర్మెన్ సోమా భరత్ కుమార్ గుప్తా, పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఆధార్ సిన్హా, డెయిరీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా రావిర్యాల్‌లో రూ.250 కోట్లతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 5 నుంచి 8 లక్షల లీటర్ల సామర్థ్యంతో మెగా డెయిరీ ని నిర్మించినట్లు వివరించారు. ప్లాంట్ ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కోరారు. విజయ డెయిరీ నేడు రూ. 800 కోట్ల రూపాయలకు పైగా టర్నోవర్‌కు చేరుకుందనీ, ఇది ఎంతో గర్వకారణన్నారు.

## పీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయండి : సీఎస్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రధాని నరేంద్రమోడీ అక్టోబర్ 3వ తేదీ నిజామాబాద్ పర్యటనకు వస్తున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారంనాడామె ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీపీ అంజనీకుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, అదనపు డీజీ స్వాతి లక్రా, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, ఎన్టీపీసీ, బీఎస్ఎన్ఎల్, అగ్నిమాపక, విమానయాన శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండం ఎన్టీపీసీలో 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును ఆరోజు ప్రధాని వర్చువల్‌గా ప్రారంభిస్తారని తెలిపారు.

# ఉపాధి సోషల్ ఆడిట్ యూనిట్లకు సుస్తి

## తక్కువ నిధులతో సతమతం

- తగిన సంఖ్యలో లేని సిబ్బంది
- నిధుల రికవరీలోనూ పేలవ ప్రదర్శన
- కేంద్రం తీరుపై విమర్శలు

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్ఆర్ఈజీఏ) కింద నిధుల దుర్వినియోగాన్ని ఎత్తి చూపటానికి, తనిఖీ చేయడానికి ఉద్దేశించిన అంతర్గత యంత్రాంగం ఆశించిన రీతిలో పని చేయటం లేదు. అనేక కారణాలతో ఇది నిష్క్రియాత్మకంగా మారుతున్నది. దీంతో ఈ పథకంలో అవకతవకలు మరింత తీవ్రమయ్యే ప్రమాదమున్నదని సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**





**న్యూఢిల్లీ :** ఉపాధి హామీ పథకంలో ఏదైనా అవకతవకలను గుర్తించడానికి ఉద్దేశించినవే సోషల్ ఆడిట్ యూనిట్లు. అయితే, ఇవి ప్రస్తుతం నిధుల కొరతతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. శిక్షణ పొందిన లేదా తగిన సిబ్బందిని కలిగి లేదు. సోషల్ ఆడిట్ యూనిట్ ఏకైక బాధ్యత పథకంలోని దుర్వినియోగ కేసులను ఎత్తి చూపటం. ఆ తర్వాత దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయటం, బాధ్యులను మందలించటం అనేది ప్రభుత్వం కర్తవ్యం. అయితే, ఇవేమీ ఈ పథకంలో ఆశించినంతగా పని చేయకపోవటంతో పథకం ఉద్దేశమే ప్రమాదంలో పడిపోయే ప్రమాదమున్నదని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

సోషల్ ఆడిట్ యూనిట్లు ఎత్తి చూపిన కేసులలో కూడా అపహరణకు గురైన నిధుల రికవరీ చాలా దుర్భరంగా ఉన్నదని ఒక ఆంగ్ల వార్త పత్రిక కథనాన్ని వెలువర్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన డేటా ప్రకారం.. ఆడిటర్లు ఫ్లాగ్ చేసిన మొత్తంలో ఇప్పటివరకు 14 శాతం కంటే తక్కువ రికవరీ జరిగింది. సామాజిక తనిఖీ విభాగాలు రూ.27.5 కోట్లు దుర్వినియోగం చేశాయని ఆరోపించగా, కొన్ని కేసుల్లో చర్యలు తీసుకోవడంతో ఆ మొత్తం రూ.9.5 కోట్లకు తగ్గటం గమనార్హం. కానీ ఇప్పటి వరకు కేవలం రూ.1.31 కోట్లు (13.8 శాతం) మాత్రమే రికవరీ అయింది.

గత ఆర్థిక సంవత్సరాల్లో కూడా రికవరీ పేలవంగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో, ఎత్తి చూపిన రూ. 86.2 కోట్లలో కేవలం రూ. 18 కోట్లు (20.8 శాతం) రికవరీ చేయబడింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 171 కోట్ల విలువైన దుర్వినియోగం గుర్తించబడింది. అయితే రూ. 26 కోట్లు (15 శాతం) మాత్రమే రికవరీ చేయబడటం గమనార్హం. కాగా, పరిస్థితిని సమీక్షించడానికి సంబంధిత మంత్రిత్వ శాఖ ఈనెల ఒక రోజు సెమినార్‌ను నిర్వహించింది. సామాజిక తనిఖీ విభాగాలతో పాటు, ఉపాధి హామీ కమిషనర్లు, పౌర సమాజం, సంబంధిత వ్యక్తులు, సంస్థలూ ఇందులో భాగమయ్యాయి.

దుర్భరమైన రికవరీ రేటు ఆడిట్ ప్రక్రియ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నదనీ, మొత్తం ప్రక్రియను నీరు గారుస్తున్నదని సోషల్ అకౌంటబిలిటీ ఫోరమ్ ఫర్ యాక్షన్ అండ్ రీసెర్చ్ (సఫర్)కు చెందిన రక్షిత స్వామి అన్నారు. "రాష్ట్రాలకు ఉపాధి హామీ పథకం కోసం నిధులను నిలిపివేయడానికి కేంద్రం సామాజిక తనిఖీలు లేకపోవడాన్ని ఆయుధంగా చేసుకున్నది. రాష్ట్రాల నుంచి స్వతంత్ర ప్రతిపత్తిని కొనసాగించేందుకు సామాజిక తనిఖీ విభాగాలకు నేరుగా నిధులు ఇస్తున్న మంత్రిత్వ శాఖ నుంచి వాటికి సకాలంలో నిధులు అందడం లేదు. ఉదాహరణకు, కర్ణాటక, బీహార్‌లోని యూనిట్‌లకు దాదాపు రెండేండ్లుగా నిధులు రాలేదు"అని ఆమె అన్నారు.

పర్యవేక్షణ కరువైందని మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ వ్యవస్థాపక సభ్యుడు నిఖిల్ డే తెలిపారు. కాగా, గత మూడేండ్లలో గుజరాత్, గోవా, మేఘాలయ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలలో జీరో నంబర్ కేసులు, జీరో రికవరీ నమోదయ్యాయని ఆంగ్ల వార్త పత్రిక తన కథనంలో పేర్కొన్నది. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఉపాధి హామీని నీరు గార్చే ప్రయత్నాన్ని గత కొన్నేండ్ల నుంచి కొనసాగిస్తున్నదని సామాజిక వేత్తలు ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగానే పథకానికి కేంద్ర బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు జరుపుతున్నదనీ, పని తీరుపై ఉద్దేశపూర్వకంగానే పర్యవేక్షణ లేకుండా అవకతవకలకు అవకాశం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వాపంచి క్లినిక్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



**నవతెలంగాణ - హస్తినాపురం**

హస్తినాపురం డివిజన్ సాగర్ రోడ్డు సమీపంలో వాపంచి క్లినిక్ను శుక్రవారం కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ క్లినిక్ ద్వారా తక్కువ ధరకు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని డాక్టర్‌ను కోరారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ వినోద్ శ్రావ్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పండాల రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య గర్జన సభను విజయవంతం చేయండి

### ఉపాధ్యక్షుడు కాచం శ్రీనివాస్



**నవతెలంగాణ - చైతన్యపురి**

వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 1న మధ్యాహ్నం 3 గంటలకు సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న వైశ్య గర్జన సభకు విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక ఉపాధ్యక్షులు కాచం శ్రీనివాస్ గుప్తా కోరారు. చైతన్యపురిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైశ్యులంతా ఐక్యంగా పోరాటం కొనసాగించాలని సూచించారు. వైశ్యుల మధ్య ఎలాంటి విభేదాలు లేకుండా అందరూ ఏకతాటిపై ఉండి ఐక్యతతో కార్పొరేషన్ కోసం పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు.

## మహిళలకు అధిక ప్రాధ్యానత ఇస్తున్న కేసీఆర్



- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**నవతెలంగాణ - వనస్థలిపురం / హయత్‌నగర్**

మహిళల స్వావలంబన, సాధికారత కోసం సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మహిళా ఆత్మీయ, సమ్మేళన సభను శుక్రవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జీ.ఎస్.ఆర్.కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు జయ చంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కమలా సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు రంగాల్లో నిర్ణయాత్మక పాత్రను పోషిస్తున్న మహిళల కోసం సీఎం కేసీఆర్ అవిరళ కృషి చేస్తున్నారని కొనియాడారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిళ, గృహలక్ష్మి, మహిళల రక్షణకు షీ టీమ్స్, భరోసా కేంద్రాల ఏర్పాటు, మార్కెట్ కమిటీల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు వంటి తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అమలు చేసిందని గుర్తుచేశారు.

గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతో విలేజ్ ఎంటర్‌ప్రైజెస్ కార్యక్రమంతో వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, గ్రామ సంఘం నిధుల ద్వారా రుణాలను ఇస్తూ జీవనోపాధిని కల్పిస్తున్నదని కొనియాడారు. ఇంకా స్వయం సహాయక సంఘాల సభ్యులు వ్యాపారులుగా, చిన్న తరహా పారిశ్రామిక వేత్తలుగా మారారు అని చెప్పారు. ఇలా మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా, సీనియర్ నాయకులు ఈశ్వరమ్మ యాదవ్, ఆనంతుల రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు గజ్జల సుష్మా మధుసూధనరెడ్డి, పద్మ శ్రీనివాస్, చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, ముద్రబోయిన శ్రీనివాసరావు, కొప్పుల విఠల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, సాగర్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో

# 'సీపీఆర్'పై అవగాహన



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

హార్ట్ సేవర్స్-ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆకస్మిక గుండె మరణాలతో ప్రాణాలను కోల్పోకుండా సీపీఆర్ ద్వారా ప్రాణాలను కాపాడేందుకు మెడికవర్ హాస్పిటల్స్ వారు శిక్షణ అందిస్తూ, అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 30వేల మందికి పైగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిఫ్ట్ ఫాషన్ టెక్నాలజీ కాలేజీలో సీపీఆర్‌పై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పైగా పాల్గొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అందరికీ సీపీఆర్‌పై శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో జాతీయ స్థాయిలో సీపీఆర్‌పై శిక్షణ ప్రారంభించింది. దేశంలో, ఆకస్మిక కార్డియాక్ డెత్ కారణంగా ప్రతి ఏడాదీ సుమారు 5-6 లక్షల మంది మరణిస్తున్నారని అంచనా. వీరిలో ఎక్కువ మంది 50 ఏండ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు. మారుతున్న జీవనశైలి కారణంగా హృదయ సంబంధ వ్యాధుల సమస్య రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యలను పరిష్కరించడానికి ప్రసిద్ధి చెందిన వైద్య ప్రచురణ అయిన లాన్సెట్ కమిషన్ కూడా ఎస్‌సీడీపై ఆందోళనను హైలైట్ చేసింది. ప్రపంచ ఆకస్మిక గుండె మరణాలను తగ్గించడానికి వ్యూహాలను రూపొందించడానికి వివిధ రంగాల నుండి 30 మంది అంతర్జాతీయ నిపుణులతో ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది.



హైదరాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ అయిన డాక్టర్ కుమార్ నారాయణన్ ఈ కన్సార్టియంలో గౌరవనీయమైన సభ్యుడు. ఈ సందర్భంగా ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయం ఆవశ్యకతను గుర్తించి, మెడికవర్ హాస్పిటల్స్ సడన్ కార్డియాక్ అరెస్ట్ మెడికల్ ఎమర్జెన్సీకి ప్రతిస్పందించడంపై పౌరులకు అవగాహన కల్పించడానికి "హార్ట్ సేవర్స్" పేరుతో దేశవ్యాప్తంగా సీపీఆర్ శిక్షణ ప్రాంభించినట్టు తెలిపారు. ఈ ప్రచారంలో పాఠశాలలు, రెసిడెన్షియల్ సొసైటీలు, ప్రభుత్వ ఏజెన్సీలు, పోలీస్ స్టేషన్‌లు, ఇతర లక్ష్య సమూహాలతో కూడిన విద్యా కార్యక్రమాలతో సహా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వివిధ కమ్యూనిటీలు ముఖ్య పాత్ర పోషించాలి అని తెలిపారు. ఉచిత సీపీఆర్ శిక్షణ కోసం నమోదు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించడానికి ప్రత్యేక టోల్-ఫ్రీ నెంబర్‌ను అందించినట్టు తెలిపారు. సీపీఆర్ అనేది గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర ప్రక్రియ అని, దీన్ని కార్డియాక్ అరెస్ట్ అని కూడా పిలుస్తారు అని తెలిపారు. సీపీఆర్ లక్ష్యం ఛాతీ యాంత్రిక కుదింపు ద్వారా అవసరమైన శరీర అవయవాలకు రక్త ప్రసరణను కొనసాగించడం. సీపీఆర్ సత్వర నిర్వహణ ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ తర్వాత మనుగడ గణనీయంగా 5 నుంచి 10 రెట్లు పెంచుతుంది. మెడికవర్ హాస్పిటల్స్ దేశవ్యాప్త నెట్‌వర్క్, ధవీకరించబడిన నిపుణుల నుండి వాలంటీర్లు సమర్థవంతమైన ఛాతీ కుదింపుల నైపుణ్యాన్ని నేర్చుకుంటారు." ఒక వ్యక్తి గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, తక్షణ సీపీఆర్ ఒక లైఫ్ సేవర్. అత్యవసర సేవలకు కాల్ చేయాలని గుర్తుంచుకోండి. శ్వాస తీసుకోని, పల్స్ లేని వారిపై సీపీఆర్ దశలను ఉపయోగించడం అత్యవసర సేవలు వచ్చే వరకు వారిని సజీవంగా ఉంచడంలో సహాయపడుతుంది. సీపీఆర్ ఎప్పుడు చేయాలి, దాన్ని ఎలా నిర్వహించాలో తెలుసుకోవడం ముఖ్యం" అన్నారు. డాక్టర్ అనిల్ కష్ణ, మెడికవర్ హాస్పిటల్స్, చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఇండియాలి మాట్లాడుతూ " సీపీఆర్ (కార్డియో-పల్మనరీ రిససిటేషన్) విలువను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అకస్మాత్తుగా గుండె ఆగిపోయిన బాధితులు సజీవంగా ఉండటం, మరింత అధునాతన వైద్య సహాయం వచ్చే వరకు లేదా రోగి అటువంటి వైద్య అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి తగిన సౌకర్యాలు ఉన్న హాస్పిటల్‌కి చేరుకునే వరకు మెదడు దెబ్బతినకుండా నిరోధించడం. మెడికవర్ హాస్పిటల్స్‌లో మేం పౌరులకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఆకస్మిక గుండె ఆగిపోవడం వల్ల ఎవరూ చనిపోకూడదు" అని తెలిపారు.

## 'సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం చేస్తాం'



**నవతెలంగాణ- హయత్ నగర్**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం చేస్తామని సీఐటీయూ హెచ్చరించింది. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్, హయత్ నగర్ మండలాలకు చెందిన కార్మికులతో శుక్రవారం హయత్ నగర్ మండల ఎంఈఓ ఆఫీస్ ఎదుట ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సీఎం కేసీఆర్ మార్చి 2022లో రూ.2000 వేతనం పెంచి ఇస్తున్నామని చెప్పిందని.. కానీ ఇప్పటి వరకూ ఇయ్యలేదని మండిపడ్డారు. ఈ సంవత్సరం పాఠశాల ప్రారంభం నుండి ఇప్పటి వరకు మెస్, గుడ్డు బిల్లులు రాకపోవడంతో కార్మికులు అప్పులు తెచ్చి మరి వండి పెట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించకపోతే, ఉధృతమైన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో సీఐటీయూ నాయకులు బూరుగుల ప్రభాకర్, మధ్యాహ్నం భోజనం నాయకులు నిర్మలమ్మ, స్వరూప, యాదమ్మ పాల్గొన్నారు.

## అక్టోబర్ 1న స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



**నవతెలంగాణ - నాగోల్**

అక్టోబర్ 1న నాగోలు డివిజన్ బండ్లగూడలోని జీఎస్ఐ శిక్షణ సంస్థ కార్యాలయంలో మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్వచ్ఛత భారత్‌ను సాకారం చేసే లక్ష్యంతో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జీఎస్ఐ శిక్షణ సంస్థ కార్యాలయం ప్రజా సంబంధాల అధికారి గంజి మల్లేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1న సమస్త డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాథ్యూ జోసెఫ్ మార్గదర్శకత్వంలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు తమ కార్యాలయంతో పాటు పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్యం మెరుగు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఐ శిక్షణ సంస్థ కార్యాలయం ఉద్యోగులతో పాటు స్థానికులతో కలిపి 200 మందిని భాగస్వామ్యం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మెట్రో మరో రికార్డు!

- ఒక్కరోజే 6లక్షలకు పైగా ప్రయాణం
- గణేష్ నిమజ్జనం వేళ మూడు కారిడార్లు జనంతో కిటకిట
- ఖైరతాబాద్, లక్డీకాపూల్ స్టేషన్‌లోనే 97వేల ఫుట్‌ఫాల్ నమోదు



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

హైదరాబాద్ మెట్రో రైల్ మరో రికార్డు నమోదు చేసింది. వినాయక ఉత్సవాల్లో కీలక ఘట్టమైన నిమజ్జనం వేళ మెట్రో రైల్‌లో ప్రయాణించిన వారి సంఖ్య రికార్డుస్థాయిలో నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్‌లో గణేష్ శోభాయాత్ర నేపథ్యంలో మెట్రో అధికారులు మెట్రో ట్రైన్ సర్వీసులను గురువారం అర్ధరాత్రి వరకు పొడిగించిన విషయం తెలిసిందే. అంతేగాక ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లతో పాటు భద్రతపరమైన జాగ్రత్తలు, అవసరానికి అనుగుణంగా 3 నిమిషాలకో ఒక రైలు నడపడంతో ఆ ఒక్క రోజే మెట్రోలో దాదాపు 6లక్షలకు పైగా ప్రయాణికులు రాకపోకలు సాగించారు. ఫలితంగా మెట్రోకు సంబంధించిన మూడు కారిడార్లలోని అన్ని స్టేషన్లు ప్రజలతో కిటకిటలాడాయి. అత్యధికంగా మియాపూర్- ఎల్బీనగర్ కారిడార్‌లో ప్రయాణికులు రాకపోకలు సాగించారని మెట్రో అధికారులు వెల్లడించారు.

హైదరాబాద్ మెట్రో రైల్‌లో ప్రస్తుతం మూడు కారిడార్లు కలిపి రోజువారిగా 4లక్షలకుపైగా ప్రయాణికులు జర్నీ చేస్తున్నారు. గురువారం ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనంతో పాటు గణేష్ శోభాయాత్ర నేపథ్యంలో గ్రేటర్ ప్రజలు హుస్సేన్ సాగర్‌కు రావడంతో మెట్రో స్టేషన్లు జనంతో సందడి మారాయి. ట్రైన్లు జనంతో కిక్కిరిసిపోయాయి. ఫలితంగా గురువారం ఒక్కరోజే మెట్రో ట్రైన్‌లో ప్రయాణం చేసినవారు ఏకంగా 6లక్షలకు పైగా చేరుకున్నట్టు మెట్రో అధికారులు తెలిపారు. మొత్తంగా మియాపూర్-ఎల్బీనగర్, నాగోల్- రాయదుర్గం మార్గంలో ఎక్కువ మంది ప్రయాణించగా.. జేబీఎస్-ఎంజీబీఎస్ కారిడార్‌లో అతితక్కువ మంది ప్రయాణించారు. ఇక ఆయా స్టేషన్లలో ప్రయాణికుల వివరాల్లోకెళితే... అత్యధికంగా ఖైరతాబాద్, లక్డీకాపూల్ మెట్రో స్టేషన్‌లో మొత్తం 97,547 ఫుట్‌ఫాల్ నమోదు కాగా, ఈ రెండు స్టేషన్‌లలో 46,834వేల మంది మెట్రో రైలు ఎక్కగా.. 50,713 వేల మంది రైలు దిగారని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

## స్మశాన వాటిక వద్దంటూ నిరసన




- జీవో 94ను రద్దు చేయాలని డిమాండ్
- గ్రామాన్ని వల్లకాడు చేయొద్దని విజ్ఞప్తి
- గో బ్యాక్ గ్రేవ్ యార్డు అంటూ నినాదాలు

**నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్**

గ్రామాన్ని స్మశాన వాటికగా మార్చవద్దని, ఎంతో సంతోషంగా ఉన్న గ్రామాన్ని, తమ బతుకులను వల్లకాడు చేయొద్దని మజీద్ పూర్ గ్రామ పంచాయతీ ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటును విరమించుకోవాలని రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మజీద్ పూర్ గ్రామ రెవెన్యూ సర్వే నెం.233 లో హైదరాబాద్‌కు చెందిన ముస్లింలకు గ్రేవియార్డ్స్ కోసం 20 ఎకరాలను ప్రభుత్వం కేటాయించడం దారుణమన్నారు. దీని కోసం తీసుకువచ్చిన జీవో 94ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధికి విరుద్ధంగా ఉన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నో తరాలుగా ఎంతో చరిత్ర, ప్రాచుర్యం కల్గిన మా గ్రామాన్ని ఆగం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, రాజకీయాలకతీతంగా గ్రామస్తులందరం ముక్తకంఠంతో ఖండిస్తున్నామని తెలిపారు. స్థానికేతర ముస్లింలకు గ్రేవి యార్డ్స్ కోసం స్థలాన్ని ఇవ్వాలని చూస్తే ఆమర నిరాహారదీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు. తమ గ్రామంలోని ప్రభుత్వ భూములను గ్రామ అభివృద్ధి కోసం, ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో గ్రామస్తులు మేడిపల్లి నరసింహ, రాజు శ్రీనివాస్, పాండాల రమేష్ , గడ్డం వెంకటేష్, ఎడ్ల రమేష్, కావలి అంజయ్య, మేడిపల్లి కరుణాకర్, మల్చరాజు, బెల్లి మల్లేష్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళలు పట్ల అవగాహన ఉండాలి



### చైర్మెన్ నరేందర్ రెడ్డి

**నవతెలంగాణ- చైతన్యపురి**

విద్యార్థులకు కలల పట్ల అవగాహన ఉండాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. గుర్రం గూడలోని ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ గ్లామర్ 2023 పేరుతో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వివిధ రంగాలైన కళలు, క్రీడలు లాంటి పోటీలలో పాల్గొనాలని సూచించారు. తద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని అన్నారు. అనంతరం భారతదేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీ ఎన్ఐటీ మెడికల్ కళాశాలలో సీట్లు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. తర్వాత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డీవోకు వినతి



**నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్**

ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ క్రాంతి యువజన సంఘం నాయకులు, సీపీఐ నాయకులు కలిసి ఇబ్రహీంపట్నం ఆర్డీవోకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పసుమాముల గ్రామ రెవెన్యూ సర్వే నెం. 451లో 12 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నట్లుగా రెవెన్యూ రికార్డులు తెలుపుతున్నాయని, ఇందులో 6 గంటల స్థలాన్ని గతంలో క్రాంతి యువజన సంఘానికి ఇచ్చినట్లుగా రికార్డుల్లో ఉందన్నారు. గతంలో క్రాంతి యువజన సంఘానికి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో 35 ఏండ్లుగా సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర వేడుకలు, జాతీయ పర్వదిన వేడుకలు, స్వాతంత్ర్య సమరయోధుల జయంతి, వర్ధంతి వేడుకలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ ప్రజల అవసరాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. గ్రామానికి సంబంధం లేని ఓ వ్యక్తి ఈ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా 59 జీవో కింద దరఖాస్తు చేసుకున్నారని, సర్వే అధికారులను మభ్యపెట్టి అక్రమాలకు పాల్పడడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కోట్ల విలువైన భూమిని కాపాడేందుకు రెవెన్యూ అధికారులు సమగ్ర భూ సర్వే నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు పాల్పడిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో క్రాంతి యువజన సంఘం అధ్యక్షులు గూడెపు జగన్, సీపీఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు ముత్యాల యాదిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ పబ్బతి లక్ష్మణ్, చెవుల హరిశంకర్, యువజన సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్స్-2023 పోటీలు ప్రారంభం




**నవతెలంగాణ - నాగోల్**

హైదరాబాద్‌లోని నాచారం, ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఎంకే బ్యాడ్మింటన్ అకాడమీ సెకండ్ తెలంగాణ స్టేట్ మినీ జూనియర్ (బాయ్స్ అండ్ గర్ల్స్ అండర్ 11) రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్స్- 2023 పోటీలను శుక్రవారం రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్ -2023 పోటీలు సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 02 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ప్లేయర్ శశిధర్, బాబు కోశాధికారి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కొమురయ్య, హర్ష బ్యాడ్మింటన్ కోచ్, ట్రెసరర్ బాబు, వైస్ ప్రెసిడెంట్ సాయి రెడ్డి, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు సిస్టర్ బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ ప్లేయర్ నాగరాజు, బ్యాడ్మింటన్ కోచ్ కుమార్ టీమ్ కెప్టెన్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సేవలు మరువలేనివి

### మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

**నవతెలంగాణ- బడంగ్ పేట్**

సమాజ సేవలో ఆశావర్కర్ల సేవలు మరువలేనివని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. తెలంగాణ ఆశా వర్కర్ల సంఘం పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ బాలాపూర్ మండల కార్యదర్శి బోయపల్లి ప్రకాష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎం.యాదయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ 5 రోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. సమాజంలో ఆశావర్కర్లు ప్రతి ఇంటికి తల్లిలా విధులు నిర్వహిస్తున్నారన్నారు. కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా రోగులకు సేవా చేశారని గుర్తుచేశారు.

బాలాపూర్ మండల సీఐటీయూ కార్యదర్శి బోయపల్లి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి..కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం,హెల్త్ కార్డులు, రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. గతంలో టీబి, లెప్రసి, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పి.సుదర్శన్ రెడ్డి, రాళ్లగుడం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, బి.మనోహర్, ఎన్.బాలు నాయక్, టి. నరహరి గౌడ్, ఆశావర్కర్లు బాలాపూర్ మండల అధ్యక్షురాలు లీల, ప్రధాన కార్యదర్శి తోట్ల భాగ్యలక్ష్మి, కోశాధికారి సుజాత, సంఘం సభ్యులు కౌసల్య, రజినీ, వరలక్ష్మి, కవిత, బాలమణి, అనిత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేఎల్‌రెడ్డి నగర్ హనుమాన్ ఆలయం వద్ద వేసిన నూతన రోడ్లు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పనులను నాణ్యతతో చేయాలని సూచించారు. ఆయన వెంట వాసుదేవ్ గౌడ్, కుమార్ యాదవ్, రఘు, ఎల్లేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి అభివృద్ధి శంకుస్థాపనలకే పరిమితమా?



- ఎమ్మెల్యేగా ఒక్క రూపాయి బోడుప్పల్‌కు తెచ్చావా?
- మంత్రి తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపనలకే పరిమితమయ్యాడని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. శుక్రవారం బోడుప్పల్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్, బోడుప్పల్ అధ్యక్షుడు నర్సింహరెడ్డితో కలిసి పలువురు మాట్లాడారు. మల్లారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు బోడుప్పల్‌కు ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేదన్నారు. రోజు శంకుస్థాపనలు చేస్తున్న మల్లారెడ్డి శంకుస్థాపనల మంత్రిగా మిగిలిపోతారని ఎద్దేవా చేశారు.

### పార్టీ కార్యాలయంపై రాద్ధాంతం అవసరమా?

2002లో బోడుప్పల్ గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం అప్పటి పాలక వర్గం తీర్మానం చేసి వీరారెడ్డి నగర్‌లో ఎనభై గజాల స్థలం కేటాయించారని తెలిపారు. అప్పుడే పిల్లర్లు నిర్మాణం చేశారని తెలిపారు. నిధుల లేమి కారణంగా భవనం నిలిచిపోయిందన్నారు. ఆ భవనాన్ని మల్లారెడి సీనియర్ సిటిజన్ భవనానికి కేటాయిస్తూ శంకుస్థాపన చేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. మరోచోట స్థలం కేటాయించాలన్నారు. దానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందన్నారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని మంత్రి మల్లారెడ్డికి సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అజయ్ యాదవ్, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, నాయకులు వెంకటేష్ గుప్తా, మాజీ వార్డ్ సభ్యుడు శివశంకర్, ఎస్సీసెల్ బీ బ్లాక్ అధ్యక్షుడు మహేష్, ఎస్సీసెల్ అధ్యక్షుడు కె.నవీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అసర్ల బీరప్ప, దిలీప్ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి



నవతెలంగాణ-కాప్రా

నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మల్కా కొమరయ్య బ్యాడ్మింటన్ అకాడమీ యునెక్స్ సన్‌రైస్ రాష్ట్రస్థాయి అండర్ లెవెన్ (11) చిన్నారుల బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2023 కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ పోటీలు అక్టోబర్ రెండో తేదీ వరకు కొనసాగుతాయని చైర్మెన్ కొమరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ వికాస్ హర్ష, యశస్వి, ప్రదీప్‌రావు, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్, కాటిపల్లి రవీందర్ రెడ్డి, రంగు ప్రసాద్‌గౌడ్, శివకుమార్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ బీ.ఎన్.రెడ్డి నగర్‌లోని గణపతి మండపం వద్ద గణపతికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రత్యేక పూజ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వీ.ఆర్.బీ యూత్ అసోసియేషన్ రాజు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, స్థానిక కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్.సబిత
- ఘట్‌కేసర్‌లో అంగన్‌వాడీల భిక్షాటన



నవతెలంగాణ-ఘట్కేసర్

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు వేతన చెల్లిస్తూ, ఉద్యోగభద్రత కల్పించి సమ్మెను విరమింపజేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఘట్‌కేసర్ మండల కేంద్రంలో అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అంగన్‌వాడీ ఉద్యోగుల శ్రమను ప్రభుత్వం దోచుకుంటుం దన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని వేతనాలు తెలంగాణలో ఇస్తున్నామని మంత్రి సత్యావతి రాథోడ్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు లేవన్నారు. ఐసీడీఎస్ కేంద్ర ప్రభుత్వ స్కీం అయితే బీఆర్ఎస్ నేతలు ఎందుకు సమ్మెకు సంఘీభావం తెలపడం లేదని ప్రశ్నించారు. తమిళనాడు, పాండిచ్చేరి, అస్సాం, రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్స్ సౌకర్యం కల్పిస్తున్నారని చెప్పారు. తెలంగాణలోని అంగన్‌వాడీలకు అలాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు సుచిత్ర, మండల నాయకురాలు కవిత, విశాలి, భాగ్య ,శారద, రజిని, సుభద్ర, ఉషాబాల, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి బొంతు శ్రీదేవి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి బాబా దేవాలయం గాయత్రీ నగర్, నెహ్రూ నగర్, మారుతీ నగర్‌కాలనీ, అయ్యప్ప కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ శుక్రవారం సందర్శించి పూజలు నిర్వహించారు. ఆమె వెంట డివిజన్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

## మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా కాప్రా డివిజన్‌లోని ముస్లింలు కాప్రా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలకు ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బద్రుద్దీన్, తాహీర్, ఇలియాస్, రహీమ్ పాల్గొన్నారు.

## బీజేఆర్ నగర్ అభివృద్ధే ధ్యేయం : పల్లపు రవి



నవతెలంగాణ-జవహర్‌నగర్

బీజేఆర్ నగర్ అభివృద్ధే ధ్యేయంగా ప్రగతి పనులు చేస్తానని కార్పొరేటర్ పల్లపు రవి అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని 6వ డివిజన్ బీజేఆర్ నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో రూ. 2 కోట్ల నిధులతో మౌలిక కల్పిస్తూ సమస్యలులేని డివిజన్‌గా మారుస్తున్నామన్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డుమెంబర్ ఉపేంద్ర, యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, కళావతి, రవీందర్‌గౌడ్, చంద్రమోహనాచారి, మురళీ, బలరాం, కనకరాజు, జంగీర్, గంగాధర్ రెడ్డి, సత్తమ్మ జయమ్మ, హేమలత పాల్గొన్నారు.

### బీసీలకు మోసం చేసిన

# బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్



- మహిళా బిల్లును ఓబీసీలు ఖండించాలి
- సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్, ప్రజాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి అజయ్‌కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించకుండా అగ్రవర్ణ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మరోసారి ఓబీసీలను మోసం చేశాయని సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్, ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఢిల్లీలో మహిళా బిల్లును వ్యతిరేకిస్తూ ఢిల్లీ యూనవర్సిటీ ప్రొఫెసర్లు సూరజ్ మండల్, రతన్ లాల్, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రతినిధి రీతు, ఢిల్లీ మాజీ మంత్రి రాజేంద్ర పాల్ గౌతమ్, జీఎస్ యాదవ్, డాక్టర్ అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళా బిల్లును తగలబెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అజయ్ కుమార్ యాదవ్, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ మేడ్చల్ నియోజకవర్గం ఉమ్మడి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మహిళా బిల్లుకు పార్లమెంట్‌లోపల మద్దతు తెలిపి, బయట వచ్చి మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓబీసీల మీద నిజమైన ప్రేమ ఉంటే పార్లమెంట్‌లోనే మహిళా బిల్లును అడ్డుకునేవారన్నారు. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ సమాజమంతా రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి, ఎన్డీఏ కూటమిలకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేపు దేశవ్యాప్తంగా మహిళా బిల్లును వ్యతిరేకిస్తూ, ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలని దేశవ్యాప్తంగా ఎక్కడికక్కడ నిరసనలు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా కూటమి ఏర్పాటు




నవతెలంగాణ-సిటీబ్యూరో

బహుజన నాయకత్వంలో దేశంలో రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా కూటమి ఏర్పడింది. ఢిల్లీలో వామన్ మేస్ర నాయకత్వంలో, బహుజన ముక్తి మోర్చా, బహుజన క్రాంతి మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా కూటమిని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, కన్వీనర్ బొంగు ప్రసాద్‌గౌడ్, వైస్ చైర్మెన్లు దాసురామ్‌నాయక్, అంసల్ లక్ష్మణ్, కోశాధికారి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, మధు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా కూటమి దేశంలోని అన్ని లోక్ సభ స్థానాల్లో పోటీ చేస్తుంద న్నారు. రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా పూర్తిగా బహుజనుల నాయకత్వంలో పని చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా నూటికి 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారిని చట్టసభల్లో పాలకులుగా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశమన్నారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలు అగ్రవర్ణ నాయకత్వంలో పని చేస్తున్నాయన్నారు. బహుజనుల నాయకత్వంలో ఏర్పాటైన రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా కూటమిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# ఆశా వర్కర్లతో ఇంకెన్నాళ్లు గొడ్డు చాకిరి



- ఆశావర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి
- కీసర ఎమ్మార్వో ఆఫీస్ వద్ద చెవిలో పువ్వులు పెట్టి నిరసన

నవతెలంగాణ-కీసర

ఆశా వర్కర్లతో ఇంకెన్నాళ్లు గొడ్డు చాకిరి చేయిస్తారని రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం రాష్ట్ర ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కీసర తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. వారికి మద్దతు తెలిపి మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు ప్రజానేస్తాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రజల ఆరోగ్యానికి మూల స్తంభాలుగా నిలుస్తున్న ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత, జీవన ప్రమాణాల నాణ్యత కొరబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో పుట్టెడు దుఃఖంలో ఆశాలు ఉన్నప్పటికీ ప్రతి ఇంటిని సందర్శించి అందరి యోగక్షేమాలు విచారిస్తారని తెలిపారు. పౌష్టికాహారం, పారిశుధ్యం పై ప్రతిరోజు ప్రజలకు వివరిస్తున్నారని తెలిపారు. సురక్షిత ప్రసవం, తల్లిపాల ప్రాధాన్యం, శిశు సంరక్షణ, వివిధ రకాల వ్యాధుల పట్ల చైతన్యాన్ని పెంపొందిస్తున్నారని తెలిపారు. కొవిడ్ కాలంలోనూ ప్రాణాలను లెక్కచేయకుండా ఆశా వర్కర్లు ప్రతి ఇంటికీ తిరిగి ఆరోగ్య వివరాల సర్వేలు చేశారని చెప్పారు. వారికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.18 వేల వేతనం ఇస్తూ, హెల్త్ కార్డులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో సరిత, రాధా, జయప్రద, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ పెండింగ్ పనులపై సమావేశం



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని పెండింగ్ పనులపై కార్పొరేటర్ బన్నాల గీత వాటర్ వర్క్స్ జీఎం సంతోష్‌కుమార్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిమ్ సంతోష్, డీజీఎం రాజనీకాంత్, ఏజీఎం సత్యనారాయణతో ఆమె మాట్లాడారు. ఆనంద్ నగర్ కాలనీ నుంచి మహంకాళి ఫంక్షన్‌హాల్ రిలయన్స్ వరకు వెంటనే సివరేజ్ పైప్‌లైన్ వేయాలని సూచించారు. సాయిరాం నగర్ కాలనీ ,ధర్మపురికాలనీ, బీరప్ప గడ్డ, చిల్కానగర్‌లో శాంక్షన్ అయిన పనులను వెంటనే చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, రామానుజన్, శ్యామ్ బాలు, ఆనంద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్‌గౌడ్, సభ్యులు రఘుపతిగౌడ్, జగన్మోహన్ రెడ్డి, మైసయ్య, భిక్షపతి, సుధాకర్ రెడ్డి, బాల భాస్కర్, కుమారస్వామి, ఆనంద్ తదితరులున్నారు.

## 'డబుల్' ఇండ్లను పరిశీలించిన చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం పురపాలక సంఘ పరిధిలోని రాంపల్లి సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కమిషనర్ రాజేంద్ర కుమార్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. అక్టోబర్ మొదటి వారంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఉంటుందని చైర్మెన్ తెలిపారు. సొంతిల్లు ప్రతి ఒక్కరి కల అని దానిని ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పథకంతో నెరవేరు స్తుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్ కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బొమ్మకు శ్రీనివాస్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ నాయకుడు బొమ్మకు శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరారు. ఢిల్లీలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మేడ్చల్‌లో నక్క ప్రభాకర్ గౌడ్‌కు అనుచరుడిగా గత కార్పొరేషన్ ఎన్నికల్లో బోడుప్పల్19వ డివిజన్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన మైనంపల్లి హన్మంతరావు, నక్క ప్రభాకర్ గౌడ్‌తో కలిసి కాంగ్రెస్‌లో చేరారు.

## 'మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి'



నవతెలంగాణ-మేడ్చల్

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదలని చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు కే. ఉన్నికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మేడ్చల్ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె శిబిరానికి హాజరై ఆయన మాట్లాడుతూ..కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా సమ్మె కొనసాగుతుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రేమలత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో బలహీన వర్గాల పిల్లలకు భోజనం వడ్డిస్తున్న కార్మికులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలవుతున్నారని వాపోయారు. కనీస వేతనం రూ.18వేలు, ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి, భాగ్య,మంగ,లత పాల్గొన్నారు.

### జీవో8 ప్రకారం వేతనాలు చెల్లించాలి

ఘట్కేసర్

జీవో నెంబర్8 ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎన్ సబిత డిమాండ్ చేశారు. శుక్రవారం ఘట్‌కేసర్ మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. అక్షయ పాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనాన్ని అప్పగించి మధ్యాహ్నం భోజనం వండుతు న్న కార్మికులకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథకం యూనియన్, సీఐటీయూ ఘట్కేసర్ మండల కమిటీ అధ్యక్షురాలు పుష్ప, కార్యదర్శి శీను, ఉపాధ్యక్షురాలు ప్రేమలత, కల్యాణి, లావణ్య, పద్మ, సహాయ కార్యదర్శి పి పద్మ, శివరాణి, అనసూర్య, జ్యోతి, జాకీరా, నర్సమ్మ, యాదమ్మ , భాగ్య, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో అగ్రగామి బోడుప్పల్ కార్పొరేషన్

- కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

అభివృద్ధిలో బోడుప్పల్ కార్పొరేషన్‌ను అగ్రస్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2, 11, 15, 20, 21, 22, 23, 24 డివిజన్‌లలో నాలుగు కోట్ల 28 లక్షల వ్యయంతో చేపట్టను న్న బీటీరోడ్లు, ఛట పూజ ఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు కనీస వసతులులేక ఇబ్బందులు పడ్డ బోడుప్పల్ వాసులకు తెలంగాణ ఏర్పడ్డాక ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టి సమస్యలను పరిష్కరించామన్నారు. అన్ని డివిజన్లలో రోడ్లు, డ్రయినేజీ, తాగునీటి సరఫరా పైపుల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు అవసరమైన పనులను చేపడుతూ బోడుప్పల్‌ను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధిపథంలో నడిపిస్తున్నామన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేపట్టి సమస్యలు లేని నగరంగా చేస్తామని వెల్లడించారు. అనంతరం మేయర్ సామల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డి సహకారంతో అన్ని డివిజన్లలో ప్రజలకు అవసరమైన సదుపాయాలను యుద్ధప్రాతిపదిక కల్పిస్తున్నామని చెప్పారు. బోడుప్పల్ కార్పొరేషను ను అన్నిరంగాలలో అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, కమిషనర్. వేణు గోపాల్ రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కార్పొరేటర్లు చందర్‌గౌడ్, జంగయ్యయాదవ్. సింగిరెడ్డి పద్మారెడ్డి, చీరాల నర్సింహ, భూక్య సుమన్ నాయక్, సుగుణ బాలయ్య, దుర్గమ్మ గౌడ్, శ్రీవిద్య గౌడ్, మహేశ్వరి, కో ఆప్షన్ మెంబర్ బ్రహ్మన్న గౌడ్, నాయకులు చక్రపాణి గౌడ్, జంగారెడ్డి, కొత్త రవిగౌడ్, వెంకటేశ్ యాదవ్, విశ్వనాథ్, కీర్తన్‌రెడ్డి, రవికుమార్ తదితరులున్నారు.


## ఓటు వజ్రాయుధం : సర్పంచ్



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని శామీర్‌పేట సర్పంచ్ విలసాగరం బాలమణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మేడ్చల్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బాలమణి హాజరై మాట్లాడుతూ... 18ఏండ్లు నిండిన వయోజనులందరూ ఓటుహక్కు నమో దు చేసుకోవాలని తెలిపారు. సుపరిపాలన కావాలంటే అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని సమర్థులైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఓటరు అవగాహనలో భాగంగా విద్యార్థినులకు మెహం దీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్లేస్‌కు నిర్మాణ అనుమతులా?



- ప్రయివేట్ వ్యక్తికి100 గజాలు అప్పగింత
- నిర్మాణం ఆపాలని కాలనీ వాసుల డిమాండ్

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని జయప్రద కాలనీలో ఉన్న లే అవుట్‌లో ప్రజల వినియోగం కోసం కేటాయించిన 1200 గజాల స్థలంలో 100 గజాల స్థలాన్ని ప్రయివేటు వ్యక్తుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం వివాదంగా మారింది. కాలనీ వాసుల వివరాల ప్రకారం చెంగిచెర్ల రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 130లో 12 ఎకరాల భూమిని లే అవుట్ చేశారు. అందులో ప్రజా వినియోగానికి 1200గజాల స్థలాన్ని కమర్షియల్ షాపింగ్ మాల్ కోసం కేటాయించారు. ఆ స్థలంపై కన్నేసిన కొందరు తప్పుడు జీపీఏ పత్రాలతో పక్క సర్వే నెంబర్లతో 100 గజాల స్థలాన్ని వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసి కార్పొరేషన్ నుండి అనుమతులు పొందారు. అక్కడ చేపట్టిన నిర్మాణాలను ఆపాలని కాలనీ వాసులు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు విచారణ జరిపి స్థలాన్ని కాపాడాలని కోరారు.



సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికి వారధులుగా నిరంతరం పని చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నూతనంగా ఎన్నికైన పంచశీల కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యేను చింతల్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన సభ్యులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎలాంటి సమస్యలున్న పరిష్కరించడానికి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాప్రా సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజయ్ బిరదర్, స్థానిక నాయకులు రామిని శ్రీనివాస్, సలాది సత్యనారాయణమూర్తి , ప్రవీణ, ప్రణీత్, ఆశు, సాయి, ప్రేమ్, అజ్జు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

## చెవిలో పువ్వులతో ఆశా వర్కర్ల నిరసన

నవతెలంగాణ-మల్కాజిగిరి



మల్కాజిగిరి చౌరస్తా నందు ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె 5వ రోజు రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఆశ వర్కర్లు చెవిలో పువ్వుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో సమ్మె చేస్తున్న కార్మిక సంఘాలతో చర్చలు జరిపి డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హేమలత, రాధా, సుమలత, రాణి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంఈఓ మండల విద్యాధికారి మల్కాజిగిరి కార్యాలయం ముందు రెండవ రోజు నిరవధిక సమ్మె శుక్రవారం నిర్వహించారు. సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పెరిగిన రూ. 2000 వేతనాన్ని ఏరియర్స్‌తో సహా చెల్లించాలన్నారు. కొత్త మెనూ సవరించి , గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించి ఇవ్వాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు లేదా ఏ ఇతర స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పకూడదని, కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేసి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సువర్ణ, షాహిని, శైలజ, నాగలక్ష్మి, అరుణ, సుశీల, చంద్రకళ పాల్గొన్నారు.

# గుండెవ్యాధుల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

- నిజాంపేట, ప్రగతినగర్, బాచుపల్లి, మియాపూర్ వాసులకు ఎస్ఎల్‌జీ ఆస్పత్రి హామీ
- నెల రోజులు రూ.4,999కే యాంజియోగ్రామ్ ప్యాకేజీ
- ఏడాది పాటు ఉచితంగా లక్ష ఈసీజీలు
- ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా 5కె రన్‌లో ప్రకటన



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిజాంపేట, ప్రగతినగర్, బాచుపల్లి, మియాపూర్ ప్రాంతాలను గుండెవ్యాధుల రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తామని, ఇందుకు స్థానికులంతా కూడా సహకరించాలని నగరంలోని ప్రధాన ఆస్పత్రుల్లో ఒకటైన ఎస్ఎల్‌జీ ఆస్పత్రి చైర్మెన్ దండు శివరామరాజు కోరారు. శుక్రవారం ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ఆస్పత్రి నుంచి బాచుపల్లి వాటర్‌ట్యాంక్, తిరిగి అక్కడినుంచి ఆస్పత్రి వరకు 5కె రన్ నిర్వహించారు. ఇందులో ఆస్పత్రి ఈడీ డీవీఎస్ సోమరాజు, ఇంటర్నల్ మెడిసిన్ విభాగం మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ కృష్ణ, ఎమర్జెన్సీ విభాగాధిపతి డాక్టర్ అప్పిరెడ్డి, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ భానుకిరణ్ రెడ్డి, కార్డియాలజిస్టులు డాక్టర్ వేణు, డాక్టర్ వికాస్, డాక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన సుమారు 800 మంది ఇందులో పాల్గొని 5 కిలోమీటర్లు పరుగు తీశారు. 5కె రన్‌ను ప్రారంభించిన సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ, గుండెవ్యాధులతో ప్రపంచంలో ఏటా దాదాపు 2 కోట్ల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందన్నారు. అందుకే ఆస్పత్రికి 10 కిలోమీటర్ల చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ పూర్తిగా గుండెవ్యా ధుల రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పాన్ని ఈ ప్రపంచ గుండె దినోత్సవం రోజున తమ ఎస్ఎల్‌జీ ఆస్పత్రి తీసుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా పలు కార్యక్రమాలను ఆయన ప్రకటించారు. నెల రోజుల పాటు యాంజియోగ్రామ్ పరీక్షలను రూ.4,999కే చేసేందుకు ఒక ప్యాకేజీని ఆయన ఆవిష్కరించారు. ఈ నెల రోజుల్లో వైద్యుల [illegible] యాంజియోగ్రామ్ పరీక్ష చేయించుకోవాల్సినవారు ఎవరైనా తమ ఆస్పత్రిలో కేవలం రూ.4,999 చెల్లించి చేయించుకోవచ్చన్నారు.

### ఉచితంగా లక్ష ఈసీజీలు

శుక్రవారం నుంచి మొదలుపెట్టి, 2024 సెప్టెంబరు 29వ తేదీ వరకు ఉచితంగా లక్ష ఈసీజీలు తీయాలని నిర్ణయించినట్టు దండు శివరామరాజు వెల్లడించారు. ఇందుకోసం ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పార్కులు, హౌసింగ్ సొసైటీలు, అపార్టుమెంట్లలో ఉదయం, సాయంత్రం వైద్య శిబిరాలు నిర్వహించి, అక్కడ 20 ఏండ్లు దాటిన వారందరికీ ఉచితంగా ఈసీజీలు తీయిస్తామన్నారు. వాటిలో ఏవైనా సమస్యలను గుర్తిస్తే, ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో ఉచిత కన్సల్టేషన్ సేవలు కూడా అందిస్తామని చెప్పారు.

### సీపీఆర్‌లో ఉచిత శిక్షణ

ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న వారందరికీ సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) చేయడంలో ఉచితంగా శిక్షణ అందిస్తామని ఆస్పత్రి ఈడీ డీవీఎస్ సోమరాజు తెలిపారు. 20 ఏండ్లు దాటినవారు ఎవరైనా ఇందులో పాల్గొని, తమ వద్ద రెండుసార్లు విజయవంతంగా సీపీఆర్ చేయగలిగితే.. వాళ్లు ప్రాణాపాయంలో ఉన్నవారిని కాపాడేందుకు సీపీఆర్ చేయగలరని ఆయన వివరించారు. ఇటీవలి కాలంలో బహిరంగ ప్రదేశాల్లో గుండెపోటుకు గురైనవారిని కాపాడేందుకు సీపీఆర్ చేయడం వచ్చినవారు చాలా అవసరం అవుతున్నారని, అందువల్ల ఇందులో శిక్షణ పొందినవారు ఎవరైనా తోటివారి ప్రాణాలు కాపాడగలరని తెలిపారు.



## డా.బీ.ఆర్ అంబేద్కర్‌కు ఆశావర్కర్ల వినతిపత్రం



- సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టనట్టు వ్యవహరించడం దుర్మార్గమని సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు 18 సంవత్సరాలుగా గర్భిణీ స్త్రీలకు, పేద ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నారని, కరోనా కష్టకాలంలో వాళ్ళు ప్రాణాలను తెగించి కరుణతో ఎదిరించి పోరాడారని తెలిపారు. అలాంటి వారికి పారితోషికం పేరుతో కార్మిక వర్గాన్ని దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశావర్కర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫిక్స్ వేతనంగా రూ. 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీఎఫ్ సౌకర్యం కల్పించి రిటైర్మెంట్, బెనిఫిట్, ప్రమాద బీమా రూ.5లక్షలు కల్పించాలని, ఆశా వర్కర్లకు వాళ్ళ ఎడ్యుకేషన్ను బట్టి పైస్థాయి పోస్టులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్య, ఎం. మౌనికా, డి.అనిత, సబియా, ఎ. విజయ, కనక దుర్గ, అశ్విని, స్రవంతి, మేకల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



- కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానందనగర్లో లయన్స్ క్లబ్ బంజారాహిల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ వైద్య శిబిరంలో షుగర్, బీపీ, ఐ టెస్టింగ్, ఈసీజీ, జనరల్ ఫిజిషియన్‌లో అనుభవజ్ఞులైన వైద్యుల చే అన్ని పరీక్షలు చేసి వారికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కో ఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, రోనంకి జగన్నాథం, రవీందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సత్యనారాయణ, రాము యాదవ్, సంజీవ, అగతముడి రమేష్, యోగి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గుడ్ బై చెప్పిన మాజీ అధ్యక్షుడు కొలుముల లక్ష్మణరావు



నవతెలంగాణ-మల్కాజిగిరి

మూడు సార్లు గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షుడిగా బీఆర్ఎస్ పార్టీకి సేవలందించిన గౌతమ్ నగర్ 141 డివిజన్ మాజీ అధ్యక్షుడు కొలుముల లక్ష్మణరావు శుక్రవారం తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు మీడియాకు వెల్లడించారు. పార్టీ విధి విధానాలు నచ్చకపోవడం ప్రధాన కారణమైతే, మల్కాజిగిరి అంటే మైనంపల్లి, మైనంపల్లి అంటే మల్కాజిగిరి అనే ఒక రేంజ్‌లో అన్ని విధాలుగా మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతోనే కొనసాగుతానని కరాకండిగా చెప్పడం జరిగింది. మల్కాజిగిరి నియోజకవర్గంలో చిన్న పెద్ద తేడా లేకుండా, ప్రతి ఒక్కరిని ఆప్యాయతో పలకరించి, అర్ధరాత్రి అయినా అందరికీ అందుబాటులో ఉండే ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పార్టీ వీడడర బాధాకరమని అన్నారు. మల్కాజిగిరిలో ఏ కార్యక్రమం చేపట్టిన రాజకీయ పార్టీలకు అతీతంగా మల్కాజిగిరి నియోజక వర్గం అభివృద్ధికి తోడ్పడాలని పదేపదే అన్ని పార్టీల రాజకీయ నాయకులను అభ్యర్థించిన గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మైనంపల్లి అని అన్నారు. మైనంపల్లి బీఆర్ఎస్ పార్టీ వీడినక బీఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. పొలిటికల్ పద్ధతికి స్వస్తి పలికే పద్ధతి నచ్చకనే, నాయకులను, కార్యకర్తలను ఆదరించే ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తోనే తన ప్రయాణం కొనసాగిస్తానని తెలిపారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచింది



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

అభివృద్ధి సంక్షేమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచిందని ఎమ్మెల్యే మధువరం కృష్ణరావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో రూ. 3 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌తో కలసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్వర్ణదామ నగర్, ఆర్‌ఆర్ నగర్, కళింగ, ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని గంగపుత్ర కాలనీ, మలికార్జున్ కాలనీ రోడ్డు నెంబర్ 4, సాయి కృష్ణానగర్, సిండికేట్ బ్యాంక్ ఆఫీసర్స్ కాలనీ, ముస్లిం బస్తీ, మస్జీద్ బ్యాక్ సైడ్, అంజయ్య నగర్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇప్పటికే నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, మూసాపేట, కూకట్ పల్లి, అల్లాపూర్, ఫతేనగర్ వంటి డివిజన్లలో గత 45 రోజులుగా పాదయాత్రలు చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించుకు న్నామని తెలిపారు. పాదయాత్రలో వచ్చిన సమస్యలను పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో రూ. 122 కోట్లతోనే రోడ్డు, డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా అభివృద్ధి చేసి చూపించే ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ గోవర్ధన్ గౌడ్, డి ఈ బాలకృష్ణ, ఏ ఈ అరవింద్ రావు, ఏ ఈ తేజ వాటర్ వర్క్స్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, గణేష్, అరుణ్, శ్రీనివాసరెడ్డి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, జై భీమ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద, అన్నదాన కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ పాల్గొన్నారు. గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కులమతాలు, ప్రాంతాలు వేరైనా శ్రీ వినాయక పూజా కార్యక్రమాలను అందరూ కలిసిమెలిసి నిర్వహిస్తున్నందుకు జై భీమ్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ చైర్మెన్ చిట్యాల చందర్, అధ్యక్షులు చిట్యాల ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి సిద్దులు గౌడ్, సంయుక్త కార్యదర్శి రాము, ఉపాధ్యక్షులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వివిధ వినాయక మండపాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కేపీ విశాల్ నవతెలంగాణ-కుత్బుల్లాపూర్...



కేపీహెచ్‌బీలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం సంబంధిత వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు నవతెలంగాణ-జగద్గిరిగుట్ట...



ఆదర్శ నగర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఏర్వ. శంకరయ్య నవతెలంగాణ-జగద్గిరిగుట్ట...

## ప్రజా సంక్షేమం కోసమే ప్రగతియాత్ర



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- రూ. 2 కోట్ల 50 లక్షల వ్యయంతో చింతల్ డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజల సంక్షేమం కోసమే ప్రగతియాత్ర చేస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ప్రగతి యాత్రలో భాగంగా స్థానిక నాయకులు, బస్తీ వాసులతో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. అనంతరం చింతల్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో రూ. 59 లక్షలతో చేపట్టనున్న సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, ఎన్‌బీఎల్ నగర్లో రూ. 45లక్షలతో చేపట్టనున్న సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, ఖాజా పాన్ షాప్ - ముస్లిం స్మశాన వాటిక, ఆర్ఎం. నగర్‌లో రూ. 49 లక్షలతో చేపట్టనున్న సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, వల్లభాయ్ పటేల్ నగర్‌లో భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, రూ. 49.5 లక్షలతో చేపట్టనున్న సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, ఈద్ గా -ఆర్ .ఎమ్. రోడ్డు రూ.47.5 లక్షలతో చేపట్టనున్న సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్ల నిధులతో పూర్తి చేసిన సీసీ రోడ్లు, భూగర్భ డ్రయినేజీ అభివృద్ధి పనులను పరిశీలించారు. మిగిలి ఉన్న పనులు తెలుసుకొని అక్కడే ఉన్న అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో గతంతో పోల్చితే తమ బస్తీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు ఆయా కాలనీల, బస్తీల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా కానీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ టి.లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు మఖ్సూద్ అలీ, బసవరాజు, కె పి వెంకటేష్ గౌడ్, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, వహీద్ ఖురేషి, వరదరాజు, సామ్రాట్, సాంబయ్య, వివిధ ప్రాంతాల పాల్గొన్నారు.

## అరుంధతి హాస్పిటల్లో ఉచిత ఆరోగ్య సేవలు పొందండి

- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మల్కాజిగిరి



అరుంధతి హాస్పిటల్‌లో అన్ని రకాల జబ్బులకు ఉచితంగా ఆరోగ్య సేవలు పొందాలని అరుంధతి హాస్పిటల్ ఫౌండర్ BRS పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తాను నెలకొల్పిన అరుంధతీ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సదుపాయాలు ఉచితంగా అందిస్తున్న అన్నారు. ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అరుంధతీ హాస్పిటల్‌లో నిష్ణాతులైన వైద్య బృందం నేతృత్వంలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటివరకు దాదాపు రెండు వేయిల ఒక వంద పైచిలుకు శస్త్ర చికిత్సలు రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి శ్రీ కేటీఆర్ "గిఫ్ట్ ఎ స్మైల్" నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని పూర్తిగా ఉచితంగా వైద్య సహాయాన్ని మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోని మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అరుంధతి హాస్పిటల్‌లో అందిస్తున్న సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలలో భాగంగా ప్రత్యేక కార్డియాలజీ విభాగం నెలకొల్పారు. అందులో భాగంగా ఉచిత ECG, 2D Echo , క్యాత్ ల్యాబ్ పరీక్షలు, చేసుకొనే అవకాశం కల్పించారు. నిష్ణాతులు అయిన కార్డియాలజీ వైద్య బృందం నేతృత్వంలో అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు నిరంతర వైద్య సహాయాన్ని అందించడం జరుగుతుంది. అరుంధతి ఆసుపత్రిలో ఎంతో వ్యయంతో కూడిన వైద్య పరీక్షలు MRI,CT స్కాన్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, X Ray, ఎండోస్కోపీ, డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వైద్య సహాయాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా దృష్టి లోపాలను గుర్తించి వారికి సరిచేయడం కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ నీ స్ఫూర్తిగా తీసుకుని ఉచిత, శస్త్ర చికిత్సలు, కండ్ల అద్దాలు ఉచితంగా అందిస్తున్నారు. అరుంధతి హాస్పిటల్‌లోని గైనకాలజి విభాగంలో మాత శిశు సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇక్కడ అన్ని రకాల వైద్య సదుపాయాలు అనగా ల్యాప్రోస్కాపీ సర్జరీ, ఇన్ఫర్టిలిటీ ట్రీట్మెంట్ ,ఫ్యామిలీ ప్లానింగ్ తదితర వైద్య సేవలు అందిస్తోంది. వీటితో పాటు అందుబాటులో ఉన్న ఇతర ఉచిత వైద్యసదిపాయాలు..డయాలసిస్ ప్రత్యేకంగా నెలకొల్పారు. 12)ENTవిభాగం లో స్పీచ్ థెరపీ, ఆడియోమెట్రీ, తదితర వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నారు.

## కేటీఆర్ హాజరయ్యే సభను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో, నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ,సెక్రటరీలు. టీఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా మొదలగు వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజలకు అర్థమవుతుందని, అలాగే సంక్షేమ పథకాలకు సంబంధించి ఎక్కడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా, నిరుపేదలకు అందేటట్లు అందరూ సహకరించాలని సూచించారు. 45 రోజులుగా నిర్వహించిన పాదయాత్రలో భాగంగా చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 3వ తేదీన ఫోరమ్ మాల్ కేటీఆర్ పార్కు వద్ద జరుగబోయే, కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రగతి నివేదన సభలో మంత్రి కేటీఆర్ హాజరవుతున్న సందర్భంగా, ప్రతి ఒక్కరూ తమ తమ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.



జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ పటేల్‌నగర్ బస్తీ అధ్యక్షుడు దేరంగుల తిరుపతి వినాయక లడ్డూను రూ.. 2 లక్షల 1 వెయ్యి 16లకు దక్కించుకున్నారు. సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఈ గణనాథుడి వద్ద లడ్డూ గతేడాది రూ. 1.50 లక్షలకు పోయిందని కాగా దేరంగుల తిరుపతి బస్తీలో ఇది మూడోసారి లడ్డూను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ వినాయకుడి లడ్డూ దొరకడం అదష్టంగా భావిస్తున్నానని తెలిపారు. నవతెలంగాణ-బంజారా హిల్స్



శ్రీ రాఘవేంద్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష్మీద్రా లో లడ్డు దక్కించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, అసోసియేషన్ ప్రతినిధులు నర్సింగ్ బాబు, మన్నె శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు సదానందు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట

# అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ
- సనత్ నగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బేగంపేట్

ప్రభుత్వం చేపట్టే అభివద్ధి కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సనత్ నగర్ డివిజన్‌లో మంత్రి పర్యటించి రూ. 2.84 కోట్ల విలువైన 10 అభివద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా ఎస్ఆర్‌టీలో గల భగత్ సింగ్ పార్క్ వద్ద రూ. 47 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం అశోక్ కాలనీలోని మసీద్ వద్ద రూ. 38 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, కైలాష్ నగర్ లో 18 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, స్వామీ టాకీస్ రోడ్డులో రూ. 43 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. వెల్ఫేర్ గ్రౌండ్ సమీపంలోని ఎస్ఆర్‌టీలో రూ. 18.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను, కోవేల్స్ స్కూల్ గ్రౌండ వద్ద రూ. 17 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను, శ్రీ వల్లభాయ్ పటేల్ చౌక్ వద్ద రూ. 28.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను, థెరిస్సా హాస్పిటల్ వద్ద 45 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రెయిన్ వాటర్ పైప్ లైన్ పనులను, చివరగా దాసారం బస్తీ సమీపంలోని ఎల్ఐజీహెచ్ కాలనీలో 29.60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అదేవిధంగా జెక్ కాలనీ ప్రారంభంలో నూతనంగా నిర్మించిన సెవెన్ టెంపుల్స్ ఆర్చీ ని మంత్రి ప్రారంభించారు. ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అనేక అభివద్ధి పనులను చేపడుతుందని, ఆ పనులు సక్రమంగా జరిగే విధంగా స్థానిక ప్రజలు కూడా కొంత పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. గడిచిన 60 సంవత్సరాలలో జరగని అభివృద్ధి రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిందని, నియోజకవర్గ ప్రజలు అందరికీ తెలిసిందేనని అన్నారు. రోడ్ల అభివృద్ధి, డ్రయినేజీ, వాటర్ సమ స్యలను పరిష్కరించినట్టు తెలిపారు. ఎల్ఐజీహెచ్ లో ఉన్న ఇనుప విద్యుత్ స్థంబాలను తొలగించాలని స్థానికులు మంత్రిని కోరగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే తన దష్టికి తీసు కొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రికి ఆయా ప్రాంతాలలో ప్రజలు ఘనస్వాగతం పలికి శాలు వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, డీసీ జగన్,ఈఈ ఇందిర, ఎలెక్ట్రికల్ డీఈ అమర్నాథ్, వాటర్ వర్క్స్ జీఎం హరిశంకర్, హార్టికల్చర్ డీడీ శ్రీనివాస్, ఏఎంఓహెచ్ భార్గవ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు ఖలీల్, సురేష్ గౌడ్, సరాఫ్ సంతోష్, రాజేష్ ముదిరాజ్, సమి తదితరులు ఉన్నారు.

# గుండెకు భరోసా ఇవ్వడానికి రెడీ

- డాక్టర్ వికాస్ కడియాల
- ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెట్రో స్టేషన్‌లో ఉచిత కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు



నవతెలంగాణ-బంజారాహిల్స్

గుండెకు భరోసా ఇవ్వడానికి తాము సిద్ధం అంటూ ఉచిత కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించడం ద్వారా ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయమని ప్రముఖ వైద్య నిపుణులు వికాస్ కడియాల ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్‌పేట్ హాస్పిటల్ వారిని అభినందించారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్,అమీర్ పేట వారు అమీర్ పేట మెట్రో స్టేషన్‌లో ఉచిత కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డా. వికాస్ కడియాల ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారి నేతత్వంలోని వైద్య బృందం మెట్రో సిబ్బంది, ప్రయాణీకులకు ఉచితంగా గండె సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తదుపరి పరీక్షలకు నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో ఒత్తిడి కారణంగా చిన్న యవస్సులోనే హద్రోగ సమస్యలు తలెత్తడం కొత్తగా చూస్తున్నామని చెప్పారు. ఒక వైపు పరుగులు పెడుతూ మరో వైపు శరీర ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం, మంచి ఆహారాన్ని తీసుకోకపోవడం, వ్యాయామానికి దూరంగా ఉండడం,కదలికలు లేకుండా పని చేయడం వంటి కారణంగా హద్రోగ సమస్యలు పెరుగుతున్నాయని వివరించారు.కొద్దిగా నడచినా అలసట రావడం, ఛాతీలో నొప్పి లాంటి సంకేతాలను నిర్లక్ష్యం చేయకుండా నిపుణులైన వారిని సంప్రదించి ఇబ్బంది తీవ్రతరం కాకముందే సరి చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో సుమారు 100 మంది కి పైగా పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు, సూచనలు పొందారు. కార్యక్రమంలో డా. వికాస్ కడియాల, కన్సల్టెంట్ కార్డియాలజిస్టు, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారితో పాటూ బాబూ లాల్, నర్సింగ్ ఆఫీసర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ తో పాటూ అమీర్‌పేట మెట్రో కు చెందిన సిబ్బంది, ఆస్టర్ ప్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

అలానే లయిన్స్ క్లబ్, బంజారా హిల్స్ వారి ఆధ్వర్యంలో వివేకానంద కమ్యూనిటీ హాల్, బోర బండలో కూడా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు సుమారు 100 మందికి పైగా రోగులను పరీక్షించి డా.మిసాద్ నేతత్వంలోని నర్సింగ్ సిబ్బంది తాతాజీ, దుర్గ, సునీతలతో పాటూ తస్నీమ్, ఆప్టోమెట్రిస్టులు తదితరులు భాగస్వాములయ్యారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం



- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేసీఆర్ నేతృత్వంలోని ప్రభు త్వం పనిచేస్తుందని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అన్ని వసతులతో కూడిన ఆస్పత్రులను ప్రారంభించారని గుర్తు చేశారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్‌గా ఆయుష్ పేదలకు ఎంత వరకు ఉపయో గపడింది అని.. అలాగే వారి ఆరోగ్యం పట్ల ఏ మాత్రం జాగ్రత్తలు తీసుకోవాలి అనేది తెలిపారు.తార్నాక డివిజ న్‌లోని లాలాపేట యూపీహెచ్‌సీలో నిర్వహించిన కార్యక్ర మంలో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్‌లో వారం వారం ఆరోగ్యమేళా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేళాలో ఉచిత మందులు వ్యాధి నిర్ధారణ సేవలతో కూడిన ఔట్ పేషెంట్ సేవలను అందించనున్నట్టు చెప్పారు. టెలి కన్సల్టేషన్‌తో పాటు అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ కూడా అందు బాటులో ఉంటుందని పేర్కొన్నారు. యోగా, వెల్ నెస్ సెషన్లు కూడా ఉంటాయన్నారు. డయాలసిస్, అవయవ మార్పిడి ఖరీదైన చికిత్సలను సైతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని చెప్పారు. నగరం నలుమూలల అత్యాధునిక సదుపాయాలతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. బస్తీ దవఖానాలను సైతం ప్రారంభించి, అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను సైతం నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ షోషిల్యా, పల్లవి ఇతర వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాజా పాషా, ఎర్ర నాగరాజు, హరిలాల్ , అనిల్ ,కల్యాణి, అనసూయ, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గిరిజన శక్తిలో ఓయూ విద్యార్థి ఉద్యమ నాయకులు చేరిక

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో ఓయూ కేంద్రంగా కీలకంగా పనిచేసిన విద్యార్థి నాయకులు తెలుగు పరిశోధక విద్యార్థి సుబ్బు నాయక్, ఎకనామిక్స్ పరిశోధక విద్యార్థి విజయ నాయక్, గిరిజన నేత రమేష్ రాథోడ్ వైరా నియోజకవర్గ గిరిజన యువ నాయకుడు శివాజీ నాయక్, అంబర్‌పేటకు చెందిన గిరిజన యువ నాయకుడు రమేష్ నాయక్, ఇతర జిల్లాల నాయకులను గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కండువా కప్పి ఆహ్వానించారు. వీరిలో గిరిజన శక్తి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుబ్బు నాయక్,రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ గా రమేష్ రాథోడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయ నాయక్ ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా శివాజీ నాయక్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రమేష్ నాయక్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యక్షులు హనుమం తు నాయక్, వంశీ నాయక్, సాయి, బాలు,బాబు నాయక్, మహేష్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనానికి యత్నం



- ఓయూలో అడ్డుకున్న పోలీసులు.

నవతెలంగాణ-ఓయూ

టీఎస్‌పీఎస్సీని బై కాట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఓయూ లైబ్రరీ నుంచి ఎన్‌సీసీ గేటు వరకు నిరుద్యోగులతో మహా ర్యాలీ నిర్వహించారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనా నికి విద్యార్థులు ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో పోలీ సులు అడ్డుకొని అరెస్ట్ చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ. టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని ,అది విద్యార్థుల, నిరుఉద్యోగుల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన 13,086 డీఎస్సి పోస్టులను ప్రకటించాలని, టీఎస్‌పీఎస్సీ బోర్డులో నమోదు చేసుకున్న ప్రతీ ఒక్క నిరుద్యోగికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. మినీ డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ కావాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో రవితేజ గౌడ్, టీపీసీసీ లీగల్ కన్వీనర్ వెంకట్ నాయక్ తేజవత్, ఎన్ఎస్‌యూఐ స్టేట్ సెక్రటరీ మేడ శ్రీను, ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ వికాస్, ఓయూ ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ , ఎన్ఎస్ యూఐ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్' ఇండ్ల లబ్దిదారులతో ఎమ్మెల్యే సమావేశం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, యూసుఫ్‌గూడ డివిజన్‌లోని మొహమ్మద్ ఫంక్షన్ హాల్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మూడవ విడత లబ్ధిదారుల సమవేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమెల్యే మాట్లడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని, పేదలకు ఉపయోగపడేలా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి 1743 మంది లబ్దిదా రులను ఎంపిక చెయ్యడం జరిగిందని, మిగతావి కూడా విడతల వారీగా ఎంపిక చేయడం జరుగుతుందని, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ లభిస్తుందని అన్నారు . రెండవ తారీఖున కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం వద్దకు లబ్దిదారులందరూ 9 గంటల వరకు రావాలని, అందరినీ బస్సులలో కొల్లూరు తీసుకువెళ్లి పట్టాలు ఇప్పిస్తామని అన్నారు. దళారులను నమ్మ వద్దని, ఇవి పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు డబుల్ బెడ్ రూమ్ ఎక్కడ కుడా కట్టలేదంటున్నారని.. అక్టోబర్ 2 తారీఖు వస్తే ఎక్కడ కట్టారో ప్రజలు చూపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రాజకుమార్ పటేల్, సీ ఎస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంజీవ , ప్రదీప్ , కష్ణమోహన , సంతోష్ , నాయకులు అంబటి రామకృష్ణ , విజయకుమార్ , నజీర్ , విజయసింహ , సిరాజ్ , షరీఫ్ పాల్గొన్నారు.

# నిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించిన నిజాం మనవడు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌ను నిజాం మనవడు నవాబ్ నజాఫ్ అలీఖాన్ శుక్రవారం సందర్శించారు. విజయవంతంగా పీడియాట్రిక్ చేసినందుకు నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ భీరప్పను అభినందించారు. గుండె శస్త్రచికిత్సల శిబిరం, నిమ్స్ కార్డియోథొరాసిక్ టీం, యూకే నుంచి వచ్చిన వైద్యుల బందాన్ని వారి అద్భుతమైన పనితీరు కనబర్చినందుకు అభినందించారు. ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. పేద రోగులకు, సమాజానికి ప్రయోజనం కోసం ఇలాగే సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, ఆర్ఎంఓ డాక్టర్ సల్మాన్ ఇన్‌చార్జి కో-ఆర్డినేట్ చేశారు. నవాబ్ నజాఫ్ అలీ ఖాన్ తన గ్రాండ్ ఫాదర్ హైదరాబాద్ నిజాం అంతర్దష్టులను పంచుకున్నారు. వారి సేవలకు నిమ్స్ సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# గుండె ఆరోగ్యం పట్ల అవగాహన పెంచాలి



- డాక్టర్ శ్రీధర్ కస్తూరి
- కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ వరల్డ్ హార్ట్ డే అవగాహన

నవతెలంగాణ-బేగంపేట్

ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాల్లో గుండె జబ్బులతో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం, యుక్తవయస్సులో గుండె జబ్బుల బారిన పడు తున్న సంఘటనల పట్ల అవగాహన కల్పించేందుకు కిమ్స్ సన్ షైన్స్ హాస్పిటల్లో శుక్రవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిమ్స్ సన్ షైన్ హార్ట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో డాక్టర్లు కేక్ కట్ చేసి వరల్డ్ హార్ట్ డేను జరుపుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, హెచ్ ఓడి డాక్టర్ శ్రీధర్ కస్తూరి మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుండె ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు వారంలో 45 నిమిషాల నుంచి ఒక గంట వ్యాయామం అవసరమన్నారు. ఆరోగ్యకరమైన గుండె కోసం బ్యాలెన్స్ డైట్ చాలా ముఖ్యమని తెలిపారు. ఎడ్యుకేషన్ నెంబర్లు ఎంత ముఖ్యమో, జీవితంలో ఆరోగ్యకరమైన జీవితం గడిపేందుకు బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ నెంబర్లు అదుపులో ఉంచుకోవడం ముఖ్యమని తెలిపారు. కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో 14 మంది నిపుణులైన కార్డియాలజిస్లతో 24 గంటలు కార్డియాక్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శైలేందర్ సింగ్ మాట్లాడుతూ మీ గుండెను మీరు ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే స్మోకింగ్ వదిలేసి, ప్రతీ రోజు వాకింగ్ చేయడం, ఒత్తిడికి దూరంగా ఉండటం వల్ల గుండె జబ్బుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి పిపిపి శ్రీ ద్వారా ' గుండె ఆరోగ్యానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి. గుండె ఆరోగ్యం కోసం పాటించాల్సిన నియమాలు, వదిలేయాల్సిన అలవాట్ల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సన్ షైన్ ఆర్ సీఓఓ సౌరబ్ గుప్తా, సీటి సర్జన్ డాక్టర్ పిఎస్ రావు, కార్డియాలజిస్టులు సందీప్ జనార్ధన్, రాజారాం, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ లింగస్వామి, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ పాథసారథి, డాక్టర్ హిమాన్షు బాటియా, డాక్టర్ సుబ్రమణ్యంతో, జీఎం చందర్ తేజావత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రయాణికులు ఆరోగ్యకరమైన గుండె అవసరమని ఆర్టీసీ ఈడీ పురుషోత్తం అన్నారు. ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంజీబీఎస్ లో రంగారెడ్డి రీజనల్ మేనేజర్ ఎ.శ్రీధర్ నేతృత్వంలో కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ప్రయాణికులకు ఉచితంగా బి.పి. పల్స్ (నాడీ) చెక్ చేసుకొనుటకు వీలుగ ఒక క్లోక్ (కియోస్కో)ను ఆయన తార్నాక చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కండక్టర్లు, డ్రైవర్లతో పటు ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులకు చెక్ అప్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానవ మనుగడలో ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్యకరమైన గుండె అవసరమన్నారు. ఆరోగ్యానికి కాపాడుకుంటూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. 8 నవతెలంగాణ - ధూల్ పేట్

# విరంచి ఆస్పత్రిలో వరల్డ్ హార్ట్ డే



నవతెలంగాణ-బంజారా హిల్స్

వరల్డ్ హార్ట్ డే ను సందర్భాన్ని పురస్కరించుకొని విరించి హాస్పిటల్,బంజారా హిల్స్ వారు హాస్పిటల్‌లో చికిత్స పొందిన వారితో పాటూ ప్రస్తుతం చికిత్స అందు కొంటున్న రోగులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న రోగులకు మనోధైర్యం అందించడమే కాకుండా భవిష్యత్తు జీవన శైలి గురించి తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ముందుగా విరించి గ్రూపు వైస్ చైర్మెన్ వేదుల సత్యన్నారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ హద్రో గానికి సంబంధించి ఏర్పడే ఇబ్బందులను సరైన సమ యంలో గుర్తించగలిగితే అది ప్రాణాంతకంగా మారకుం డా చూసుకోవచ్చన్నారు.హార్ట్ ఎటాక్‌కు సంబంధించి మన శరీరం ఇచ్చే సంకేతాలను సరైన సమయంలో గుర్తించి వెంటనే నిపుణులైన వైద్యులున్న హాస్పిటల్‌కు రాగలగితే ప్రాణాన్ని కాపాడవచ్చని చెప్పారు. అయితే ఈ సంకేతాలపై ప్రజలలో అవగాహన లేదని, దానిని కలిపిం చడానికే విరించి హాస్పిటల్స్ వారు పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని వివరించారు.తమ హాస్పిటల్‌లో కార్డియాక్ సంబంధించిన అత్యాధునిక క్యాథ్ లాబ్‌తో పాటూ నిపుణులైన వైద్యులున్నారని వివరించారు. అంతే గాకుండా విరించి హాస్పిటల్ లో హార్ట్ రిహాబి లిటేషన్ కేంద్రం కూడా ఉందని,ఈ సదుపాయాలను ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఈఓ డా.సాయి రవి శంకర్ మాట్లాడుతూ కార్డియో వ్యాస్కులర్ వ్యాధులు ప్రపంచంలో ఎక్కువ మంది ప్రాణాలు బలికొంటున్న వ్యాధులలో ఒకటిగా ప్రఖ్యాతి గడిస్తోందన్నారు. ఈ మరణాలలో ఎక్కువ శాతం పేద దేశాలలోనే జరుగుతున్నాయనేది ఒక అపోహ మాత్రమేనని, ఎక్కువ శాతం మరణాలు అభివృద్ధి చెందిన, వేగంగా అభివద్ధి చెందుతున్న దేశాలలో జరుగుతు న్నాయని వివరించారు. రక్తపోటు లేదా బ్లడ్ ప్రజర్, డయాబెటీస్ లాంటి జీవన శైలి వ్యాధులు అదుపులో లేక గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. తర్వాత కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్ లో చికిత్స పొందిన పలువురు రోగులు తమ తమ అనుభవాలను ఇతరులతో పంచుకొన్నారు. ముందుగా ఆంధ్ర ప్రదేశ్‌లోని దోనిపాడు మండలానికి చెందిన చిన్న దస్తగిరి మాట్లాడుతూ తనకు తరచుగా కాళ్లకు తిమ్మిరి రావడం,నడిస్తే ఆయాసం లాంటి పలు లక్షణాలతో ఇబ్బంది పడే వాడని చెప్పారు. అనంతరం గర్భిణిగా ఉన్నపుడు కార్డియోమయోపతితో భాదపడుతున్న ఆలీషా తన అనుభవాలను పంచుకొంటూ కడుపులో ఉన్న బిడ్డకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జీవనం సాగిస్తున్నానని, ఇలా రెండు ప్రాణాలకు జీవం పోసిన వైద్యులకు కతజ్ఞతలు తెలియజేశారు. అలానే మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన పోచన్న మాట్లాడుతూ తాను కరీంనగర్లో ఉంటుం డగా తనకు గుండె జబ్బు ఉందని తేలిందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో విరించి హాస్పిటల్స్ వారు కార్డియా లజిస్టు,డా.సుధీర్,కార్డియో థొరాసిక్ సర్జన్, డా.వివేక్తో పాటూ డా.యామిని, డా.యం ఆర్ సి నాయుడు,ఛీఫ్ డైటిషియన్,అపర్ణ నెమలికంటి, జోసెఫ్, మమత, శ్రీనివాస్,మనీష,సబితాలు,కాత్ ల్యాబ్ టెక్నిషియన్స్, కార్డియాలజీ విభాగపు నర్సింగ్ సిబ్బంది లీలా, డానియల్,రాబర్ట్, వంశీ,మేఘన,సౌమ్య రోగులు, వారి సహాయకులు, బంధువులు పాల్గొన్నారు.

# రేయిన్ బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో హార్ట్ డే



నవతెలంగాణ-బంజారా హిల్స్

వరల్డ్ హార్ట్ డే సందర్భంగా పుట్టుకతో వచ్చే గుండె లోపాలను ఎదుర్కొని విజేతలుగా నిలిచిన లిటిల్ ఛాంపియన్స్‌తో కలిసి రెయిన్ బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్స్టిట్యూట్ బంజారాహిల్స్ వారు వేడుక జరుపుకున్నారు. ఆర్థిక స్థోమత లేని గర్భస్థ చిన్నారుల హద్రోగ చికిత్స కోసం ఆర్‌సీహెచ్‌ఐకి లారస్ లాబ్స్ చేయుత అందించనున్నారు.

పీడియాట్రిక్ కార్డియాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ శ్వేతా బబ్రు,డా కోనేటి నాగేశ్వర రావు మాట్లాడుతూ ఈ 110 పడకల ఇన్స్టిట్యూట్, సంవత్సరానికి సుమారు 700 కార్డియాక్ ప్రొసీజర్స్ 750 కు పైగా కార్డియాక్ సర్జరీలను నిర్వహిస్తోందని దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా గుండె సంబంధిత సమస్యలతో పోరాడుతూ విదేశాల నుండి వస్తోన్న వందలాది మంది పిల్లల జీవితాలను రక్షించడంలో కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు. పిండ దశలోనే ఈ సమస్యను గుర్తించడం అత్యంత కీలకమని పిండం దశలోని శిశువు ప్రాణాలను కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పిండం దశలోనే గుర్తించబడిన కొన్ని గుండె జబ్బులకి, దీర్ఘకాలిక ఫాలో-అప్‌లు మినహా వైద్య లేదా శస్త్రచికిత్స జోక్యం అవసరం లేదని కొన్ని సందర్భాల్లో,శిశువు గర్భంలో ఉండగానే చికిత్స చేయవచ్చనీ కాబట్టి, పుట్టుకతో వచ్చే గుండె సమస్యలు కలిగి ఉన్న శిశు వుల తల్లిదండ్రులు ఆశను కోల్పోవద్దన్నారు. ఈ సవాలు పై పోరాడి గెలిచి విజయవంతంగా కోలుకోవడానికి తమ బిడ్డలకి తోడ్పాటు అందించాలని కోరుతున్నానని తెలిపారు.ప్రతి నెలా సుమారు 200కు పైగా ఫీటెల్ ఎకో కార్డియోగ్రఫీలు నిర్వహిస్తుంటామని అంటే సంవత్సరానికి మొత్తం 2400 కంటే ఎక్కువ ఎకోకార్డియోగ్రామ్‌లు చేస్తుంటామనీ వీటిలో దాదాపు 30 శాతం గుండె లోపాలను వెల్లడిస్తున్నాయనీ వివరించారు.

రెయిన్‌బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్స్టిట్యూట్లో చీఫ్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ చిన్న స్వామి రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే గుర్తిస్తే, చాలా వరకూ పుట్టుకతో వచ్చే గుండె వైకల్యాలకు సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని తెలిపారు.కొన్ని సందర్భాల్లో శస్త్ర చికిత్సలు ప్రాణాలను కాపాడతాయని ఈ పిల్లలకు విజయవంతంగా చికిత్స చేసి, వారిని చిరునవ్వుతో ఇంటికి పంపినప్పుడు మాకు ఎంతో ఆనందం కలుగుతుందని ఇక్కడ ముందస్తు జోక్యం కీలకమని అర్థం చేసుకో వడం చాలా అవసరమని శిశువు గర్భంలో ఉండగానే లోపాన్ని గుర్తించినట్టయితే విజయవంతమైన చికిత్సను సులభతరం చేస్తుందన్నారు. లారస్ ల్యాబ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిఎఫ్ఓ వి వి రవి కుమార్ మాట్లాడుతూ చిట్టి హదయాలను రక్షించడం మరింత ముందుకు వెళ్తూ పిల్లల జీవితాలను రక్షించడంలో భాగంగా చేతులు కలపడం మాకు సంతోషంగా ఉందన్నారు. ఒక ఉదాత్తమైన లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి మాకు ఈ అవకాశాన్ని అందించినందుకు రెయిన్‌బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్స్టిట్యూట్‌కు ధన్యవాదాలు తెలియజేస్తు సంవత్స రానికి 50 సర్జరీలకు తమ మద్దతును అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గర్భంలో ఉండగానే పుట్టుకతో వచ్చే గుండె జబ్బులతో బాధపడి విజయవం తంగా చికిత్స పొందిన 30 మందికి పైగా చిన్నారులతో పాటుగా వారి కుటుంబ సభ్యులతో ఒక సమావేశాన్ని నిర్వహించడం ఆసక్తికరంగా,మరో 20 మంది సర్వైవర్స్ కూడా వర్చువల్‌గా కూడా పాల్గొన్నారు.

## ఓటర్లకు మెహిందీ పోటీలు



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

శామీర్‌పేట మండలం శామీర్‌పేట గ్రామ పంచాయతీలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కాలేజీలో శుక్రవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అవగాహనా కార్యక్రమంతోపాటు మెహిందీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు వినియోగం, ఓటు ప్రాధాన్యత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గ్రామ కార్యదర్శి మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, గ్రామ సర్పంచ్ బాలమణి, కాలేజీ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



**నవతెలంగా-జూబ్లీహిల్స్**

తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ పథకం కింద 200 మంది మైనార్టీ మహిళలకు మంజూరు చేసిన కుట్టు మిషన్లను, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ అందజేశారు. యూసుఫ్‌గూడ డివిజన్‌కు చెందిన మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ నాయకులు సంతోష్ ,ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్, ఇమ్మయా బేగం, సయ్యద్ రేష్మా, షేక్ మీటా బీ, రుఖియా బేగం, యాస్మీన్ బేగం, ఫరీదా బేగం, అశ్వ బేగం, రహానా బేగం, కతిగా బేగం, పాల్గొనారు.

# అవినీతిపరులకు తొత్తులుగా అధికారులు : ఎంపీపీ



**నవతెలంగాణ-ఘట్కేసర్**

అధికారులు అవినీతి పరులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఘట్కేసర్ రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లాలో అవినీతి అక్రమాలు రోజురోజుకు బయట పడుతున్నాయని వాపోయారు. అవినీతిపై అధికారులను అడిగే ప్రయత్నం చేసినా ఎటువంటి సమాధానం లేదన్నారు. అర్హులైన వారికి దళిత బంధు, డబుల్ బెడ్ రూం, గృహలక్ష్మి ఇవ్వాలని పోరాడుతున్నామని చెప్పారు. కానీ బీఆర్ఎస్ కార్యకర్తలకు, అనుచరులకు, అందజేస్తున్నారని, అధికారులు కూడా వారికి తొత్తులుగా పనిచేస్తున్నట్లు తెలిసిందన్నారు. జిల్లాలో అవినీతి రాజమేలుతోందని, ప్రభు త్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేసినా స్పందన కరువైందన్నారు. మండల, జిల్లా అధికా రులు అవినీతికి పాల్పడుతున్న వారికి సహకరి స్తున్నారని పేర్కొన్నారు. పై అధికారుల నుంచి ఒత్తిడి వలననే స్పందించడం లేదని వారు చెప్తు న్నారని తెలిపారు. గ్రామం స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల పాత్ర ఉందని అవినీతి సొమ్ము చేతులు మారుతుందని వెల్లడించారు. అధికారులు వైఖరిని మార్చుకోవాలన్నారు. మార్చుకోకపోతే కోర్టు వరకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. వీటిపై పాత్రికేయులు ప్రతి విషయాన్ని బయటపెట్టాలని మీడియా ద్వారా సూచించారు.

## మట్టి గణపతి నిమజ్జనం



**నవతెలంగాణ - మేడ్చల్**

మేడ్చల్ మండల పరిధిలోని గుబ్బడి తండాలో గోల్డెన్ హిల్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడిని తొమ్మిది రోజులుగా సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గ్రామస్తులు గురువారం రాత్రి గ్రామంలోని ప్రతి ఇంటి నుండి ఒక బిందె నీటిని తీసుకవచ్చి వినాయకుడిని నిమజ్జనం చేశారు. ఎలాంటి పర్యావరణ కాలుష్యము, మద్యపానం చేయకుండా లేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని గోల్డెన్ హిల్స్ యూత్ వారు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

## అత్యాచార నిందితులను శిక్షించాలని కొవ్వొత్తుల ర్యాలీ



**నవతెలంగాణ-కాప్రా**

చిత్తూరు జిల్లాలో భవ్యశ్రీపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ నియోజకవర్గంలోని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మీర్‌పేట్ బీకాలనీ నాలుగో డివిజన్ ఇంద్రనగర్ చౌరస్తా నుంచి మంగాపురం వసుంధర డిగ్రీ కాలేజ్ మీదుగా హౌసింగ్ బోర్డ్ ఫేజ్‌వన్ ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. వడ్డెర సంఘం అధ్యక్షులు ఆలకుంట శ్రీను మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం పరిధిలో భవ్యశ్రీని నలుగురు వ్యక్తులు అత్యాచారం చేసి హత్య చేసి బావిలో పడేయడంతో సభ్య సమాజం తలదించుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిందితులను వెంటనే ఉరితీయాలని లేదంటే, ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు న్యాయం చేయకపోతే తెలంగాణ వడ్డెర సంఘం నాయకత్వంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప్పల్ నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు ఆలకుంట శ్రీను, ఉపాధ్యక్షులు వేముల శ్రీను, కార్యదర్శి శాంతల నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపు సంపత్, కోశాధికారి వడ్డె హనుమంతు, సభ్యులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



**నవతెలంగాణ- నేరేడ్‌మెట్**

అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారించాలని కోరుతూ శుక్రవారం ఐసీడీఎస్ అల్వాల్ ప్రాజెక్టు ఆఫీసు వద్ద 19వ రోజు నిరవధిక సమ్మె నిర్వహించి, ప్రభుత్వ విధానానికి నిరసనగా భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు మల్కాజ్గిరి మండలం కార్యదర్శి బంగారు నర్సింగరావు, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.శోభా రాణి లు మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 19 రోజులుగా నిరవధిక సమ్మె చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం మాత్రం "దున్నపోతు మీద వాన పడ్డ చందంగా" చలనం లేకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత మంత్రులు, సమ్మె చేస్తున్న నాయకులను చర్చలకు ఆహ్వానించి, సమస్యలు సామరస్యంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు శివ రాణి బాగిరేగా,రాణి, రేణుక, బాలమణి, షాహినా, విజయలక్ష్మి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వినాయక చవితి సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్ డివిజన్ బాకారం బొమ్మలగుడి వద్ద శ్రీ లక్ష్మీ గణపతి అసోసియేషన్ ఆధ్వర్యంలో 57 వ సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డుని వేలం పాటలో 72,100 రూపాయలకు పున్న స్వరూప ప్రవీణ్ నేత దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పులి సందీప్ గౌడ్, కమ్మిటి సభ్యులు సురేందర్ రావు తదితరులున్నారు. నవతెలంగాణ-ముషీరాబాద్



## విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ రూబిక ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం అబిడ్స్ ప్రభుత్వ పాఠశాలలో నేచర్ క్యూర్ హెల్త్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రూబిక ప్రియదర్శిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కో వాలని సూచించారు. గోరువెచ్చని నీరు తీసుకోవాలన్నారు. వర్షంలో తడవవద్దని అన్నారు. బలమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. జలుబు, దగ్గు, జ్వరం ఉంటే వెంటనే వైద్యుని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వరలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నిమజ్జనం ప్రశాంతం

- శుక్రవారం రాత్రి వరకు కొనసాగిన శోభయాత్ర
- ఊపిరి పీల్చుకున్న పోలీసులు
- ఫలించిన పోలీసుల వ్యూహాలు
- కృతజ్ఞతలు తెలిపిన ట్రై కమిషనర్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రశాంత వాతావరణలో గణేష్ నిమజ్జనం పూర్తయింది. గురువారం ప్రారంభమైన ప్రధాన శోభయాత్ర శుక్రవారం సాయంత్రంకాల్లా పూర్తి కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. 12రోజుల ప్రక్రియలో చెదురుమదురు ఘటనలు మినహా గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతారణంలో పూర్తయ్యాయి. 11 రోజులపాటు భక్తుల చేత పూజలందుకున్న గణనాథుల నిమజ్జనం తుదిఘట్టానికి చేరుకోవడంతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గురువారం ప్రధాన నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్ల పరిధిల్లో దాదాపు 40వేల మందితో భద్రతను కట్టుదిట్టం చేశారు. గణేష్ నిమజ్జన ప్రధాన ర్యాలీ బాలాపూర్ నుంచి మొదలై, ఆలీయాబాద్ మీదుగా చార్మినార్, మదీనా, అఫ్జల్ గంజ్, ఎంజే మార్కెట్, ఆబిడ్స్, లిబర్టీ నుంచి ట్యాంక్ బండ్‌కు చేరుకుంది. 19 కిలోమీటర్ల మేర శోభయాత్ర కొనసాగింది. ఖైరతాబాద్ వినాయకున్ని సైతం పోలీసులు అనుకున్న ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 1:30కల్లా ప్రక్రియను పూర్తి చేయగలిగారు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు నగరంతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. నిమజ్జనాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు ఎగబడ్డారు. గురు, శుక్రవారం రెండు రోజులపాటు కోలాహలంగా కొనసాగింది. ఇదిలా ఉండగా 255 మంది పోకీరీలపై పోలీసులు కేసు నమోదు చేశారు.

### రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

గణేష్ నిమజ్జనంలో రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. సంజీవయ్య పార్కు వద్ద గణపతిని తీసుకెళ్తున్న సమయంలో కిషన్‌బాగ్‌కు చెందిన ప్రణీత్‌కుమార్ ప్రమాదవశాత్తు వాహనం కిందపడి మృతి చెందాడు. మరో ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడు బషీర్‌బాగ్ ఫ్లైఓవర్ సమీపంలో వాహనం కిందపడి చనిపోయాడు. బెల్లం పల్లికి చెందిన రాజశేఖర్ కుమారుడు ఆయూష్ మృతిచెందాడు. రాజశేఖర్ వినాయక నిమజ్జనం చూసేందుకు కుటుంబసభ్యులతో కలిసి ట్యాంక్‌బండ్‌కు బయలుదేరారు. బషీర్‌బాగ్ ఫ్లైఓవర్ వద్ద బైక్ అదుపు తప్పడంతో వారంతా కిందపడ్డారు. ఈ క్రమంలో నాలుగేండ్ల బాలుడు ఆయూష్‌పై నుంచి మరో వాహనం వెళ్లింది. తీవ్ర గాయాలైన



బాలున్ని నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ పరిస్తితి విషమించి మృతి చెందాడు.

### ఫలించిన వ్యూహాలు.. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ట్రై కమిషనర్లు

నిమజ్జనం ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు పోలీసులు అమలు చేసిన వ్యూహాలు ఫలించాయి. గణేష్ నిమజ్జనంపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక బారికేడ్లను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలు, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. మూడు కమిషనరేట్ల పోలీసులు అమలు చేసిన వ్యూహాలు ఫలించాయి. ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర పూర్తి కావడంతో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, సైబరాబాద్ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర నిర్వాహకులకు, నగరవాసులు, అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో వాలంటరీల పాత్రను ప్రశంసించారు.



### చరిత్రలోనే ఇదే మొదటి సారీ...

ఖైరతాబాద్ వినాయకున్ని గురువారం మధ్యాహ్నం 1:30లోపు నిమజ్జనం చేయడం చరిత్రలోనే మొదటిసారని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. నగరంలో ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన ప్రక్రియపూరైన సందర్భంగా శుక్రవారం సీపీ మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తయ్యేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి సీపీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఖైరతాబాద్ వినాయుకుని పూజలు ఉదయం 6:30గంటలకు మొదలయ్యాయని తెలిపారు. ముందుస్తు ప్రణాళిక ప్రకారం మధ్యాహ్నం 1:30లోపు నిమజ్జనం పూర్తిచేశామన్నారు. గణేష్ శోభయాత్ర నేపథ్యంలో గురువారం జరగాల్సిన మిలాద్ జులూస్‌ను ముస్లీం సోదరులు వాయిదా వేయడం ప్రశంసనీయమన్నారు. పోలీసులు విజ్ఞప్తి మేరకు వారు వాయిదా వేశారని గుర్తు చేశారు. నగరంలో 50వేల నుంచి 60వేలవకు గణేష్ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేశారని తెలిపారు. ట్యాంక్‌బండ్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో సైతం నిమజ్జనం కార్యక్రమం కొనసాగిందన్నారు. గతేడాదితో పోల్చితే ఈ సారీ 10 నుంచి 15 శాతం వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారని తెలిపారు. పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో సిబ్బంది 40గంటలకుపైగా నిరంతరం పనిచేశారని తెలిపారు.

## ఆరోగ్యశ్రీ కింద 90 వేల మందికి హెల్త్ కార్డులు



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ట్రస్టు-పీఎంజేఏవై కింద అంబర్‌పేట నియోజకవర్గంలో 90వేల మందికి హెల్త్ కార్డులను అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ప్రతీ సంవత్సరం కుటుంబం మొత్తానికి ప్రయివేటు, ప్రభుత్వ దవాఖానల్లో కార్పొరేట్ స్థాయి వైద్యానికి ఉపయోగపడే తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య శ్రీ ట్రస్టు- పీఎంజేఏవై కార్డులను ఉచితంగా తన సొంత ఖర్చుతో అందిస్తున్నామని చెప్పారు. నల్లకుంట డివిజన్ తిలక్ నగర్‌లో గల కార్యాలయంలో మొదటి విడతగా ఐదువేల మంది లబ్దిదారులకు శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుపు రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి ఈ పథకం కింద 1800 జబ్బులకు కుటుంబం మొత్తానికి రూ.5 లక్షల వరకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం లభిస్తుందన్నారు. ఇప్పటికే సిబ్బందిని పెట్టి నియోజకవర్గంలోని బస్తీలు, కాలనీల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఈ పథకం కింద పేర్లను నమోదు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఛార్జీలు అవుతాయనే ఉద్దేశంతో తెలుపు రేషన్ కార్డు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి తానే ఉచితంగా పేర్లను నమోదు చేయించి కార్డులను అందజేస్తున్నానని తెలిపారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకుంటే తమ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకొని హెల్త్ కార్డులు పొందవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పి. గెల్వయ్య, నర్సింహ, సంతోష్, వెంకులు, దీపకుమార్ తదితరులు పాల్గొన్నారు.



### పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ వరం : ఎమ్మెల్యే

ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బుధవారం గోల్నాక పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎంఆర్ఎఫ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. సీఎం కెసిఆర్ పేదల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయాలను సీఎం సహాయ నిధి నుంచి అందివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గండికోట జనార్దన్, కంచె మహేష్, వంజరి నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూ ఘాట్ పార్క్ నుంచి దర్గా వరకు వాకథాన్



- లంగర్ హౌస్ రెనోవా హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహణ
- రూ.2వేల విలువ చేసే కార్డియాక్ పరీక్షలు రూ.499కే అందించేలా ప్రత్యేక కార్డియాక్ ప్యాకేజీ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకుని రెనోవా హాస్పిటల్స్ వారు నగర వ్యాప్తంగా ఉన్న రెనోవా హాస్పిటల్స్ బ్రాంచ్‌లలో పలు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా రెనోవా హాస్పిటల్స్, లంగర్ హౌస్ వారు 3 కిలోమీటర్లు లంగర్ హౌస్ వద్ద ఉన్న బాపూ ఘాట్ పార్క్ వద్ద నుంచి దర్గా వరకూ వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రెనోవా హాస్పిటల్ వద్ద బెలూన్లను ఎగుర వేశారు. అనంతరం రవీంద్రనాథ్ గరగ, సీఓఓ, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వారు జెండా ఊపి వాక్ థాన్‌ను ప్రారంభించారు. రెనోవా హాస్పిటల్స్‌కు చెందిన వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బందితో పాటూ లంగర్ హౌస్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ వాకథాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గుండెను కాపాడుకోవడానికి అవసరమైన సూచనలతో కూడిన నినాదాలు, ప్లకార్డులతో వాక్‌థాన్ కొనసాగి ప్రజలను ఆకర్షించింది.

### ప్రత్యేక ప్యాకేజీ ఆవిష్కరణ

రెనోవా హాస్పిటల్స్, లంగర్ హౌస్‌లో గుండెకు సంబంధించి ప్రత్యేక స్క్రీనింగ్ ప్యాకేజీని ఆవిష్కరించారు. సుమారు 2వేలకు పైగా విలువైన గుండెకు సంబంధించిన పరీక్షలను కేవలం రూ.499 లకే ఈ ప్యాకేజీ ద్వారా చేయనున్నారు. ఈ ప్యాకేజీని రవీంద్ర నాథ్ గరగ కార్యక్రమానికి హాజరైన ఆహూతులతో కలసి ఆవిష్కరించి మాట్లాడారు. హృద్రోగానికి సంబంధించి ఏర్పడే ఇబ్బందులను సరైన సమయంలో గుర్తించగలిగితే అది ప్రాణాంతకంగా మారకుండా చూసుకోవచ్చన్నారు. హార్ట్ ఎటాక్‌కు సంబంధించి మన శరీరం ఇచ్చే సంకేతాలను సరైన సమయంలో గుర్తించి వెంటనే నిపుణులైన వైద్యులున్న హాస్పిటల్‌కు రాగలగితే ప్రాణాన్ని కాపాడవచ్చని చెప్పారు. అయితే ఈ సంకేతాలపై ప్రజల్లో అవగాహన లేదని, దాన్ని కల్పించడానికే రెనోవా హాస్పిటల్స్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం డాక్టర్ మహమ్మద్ షోయబ్ అహమ్మద్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు, డాక్టర్ టి.నగేష్, డైరెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ జహీర్, వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ డెవలప్మెంట్, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, డా.టి.నగేష్, డైరెక్టర్ రెనోవా హాస్పిటల్స్, లంగర్ హౌస్, రఘు, జనరల్ మేనేజర్, కార్పొరేట్ సర్వీసెస్, సాయిబాబు, అడ్మినిస్ట్రేటల్, లంగర్ హౌస్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ మృతి

## వ్యవసాయ రంగానికి తీరని లోటు

- భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్ మతి వ్యవసాయ రంగానికి తీరని లోటని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు అన్నారు. ఆహార రంగంలో దేశం స్వయం సమృద్ధి సాధించేందుకు ఆకలిని, పేదరికాన్ని పారద్రోలేందుకు ఆయన ఎన్నో పరిశోధనలు చేశారని, అధిక దిగుబడిని అందించే వరి, గోధుమ వంగడాలను అందించి దేశానికి ఎంతో మేలు చేకూర్చారని కొనియాడారు. వ్యవసాయ రంగంలో స్వామినాథన్ చేసిన కృషి లక్షలాది మంది జీవితాలను మార్చిందని, దేశంలో హరిత విప్లవాన్ని కొనసాగించి, ఆహార ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధం చేసిన శాస్త్రవేత్తగా స్వామినాథన్ పేరొందారని ఆయన గుర్తు చేశారు.ఎం.ఎస్.స్వామినాథన్ మతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అంతర్జాతీయ అండ్ గ్రాడ్యుయేట్ మెడిక్ కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఓఎస్ఎంఈసీఓఎస్ అనేది హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ, దాని అనుబంధ హాస్పిటల్స్‌తో ఏటా నిర్వహించబడే అంతర్జాతీయ అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కాన్ఫరెన్స్. ఓఎస్ఎంఈసీఓఎస్ అనేది మూడు రోజుల ఈవెంట్. సాధారణంగా ప్రతి ఏడాదీ ఆగస్టులో షెడ్యూల్ ఉంటుంది. మెడికల్ అండర్ గ్రాడ్యుయేట్‌లు తమ పరిశోధనలను ప్రదర్శించడానికి వేదికగా 2010లో ఇది ప్రారంభమైంది. 2014 నుంచి అంతర్జాతీయ ప్రతినిధులతో హాజరవుతున్న అనేక వర్క్‌షాప్‌లు, క్లినికల్ కేస్ డిస్కషన్‌లు, క్విజ్‌లు, గెస్ట్ లెక్చర్‌లు, ప్యానెల్ డిస్కషన్‌లు, సింపోజియాలను చేర్చడానికి ఈ కాన్ఫరెన్స్ కార్యక్రమం విస్తరిం చింది. ఇటీవలి సంవత్సరాలలో ఓఎస్ఎంఈసీఓఎస్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి, పాల్గొనే వారిని ప్రస్తుత క్లినికల్ నైపుణ్యాలతోపాటు ప్రాథమిక, క్లినికల్ రీసెర్చ్ టెక్నిక్‌లపై అవగాహన కల్పించడం. భారతీయ సందర్భంపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, అన్ని స్థాయిల శిక్షణలో వైద్య పరిశోధన అందించే ఇటీవలి పరిణామాలు, భవిష్యత్తు అవకాశాలు, సవాళ్లపై మరొక ప్రధాన దృష్టి ఉంది. ఈ పల్మోనాలజీ వర్క్‌షాప్ డాక్టర్ నరేందర్, ప్రొఫెసర్ పల్మనాలజీ విభాగం, ఉస్మానియా వైద్య కళాశాల వారి అధ్వర్యంలో చాలా విజయవంతంగా నిర్వహించారు.

**పల్మోనాల్జీలో వర్క్‌షాప్‌లు ఇలా..**

1. శ్వాసకోశ వ్యాధుల ప్రాథమిక నిర్ధారణ కోసం రోగి క్లినికల్ పరీక్ష
2. బ్రోంకోస్కోపీ, థొరాకోస్కోపీ, ఛాతీలో ట్యూబ్ ఇన్సర్షన్ వంటి ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్స్.
3. శ్వాసకోశ పరిస్థితుల నిర్ధారణ కోసం పల్మనరీ ఫంక్షన్ పరీక్ష.
4. ఇన్హేలర్ పరికరాల ఉపయోగం, వాడే పద్ధతి గురించి వివరించబడింది.

ఈ వర్క్‌షాప్‌లో దాదాపు 500 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండె ఆరోగ్యం పట్ల అవగాహన పెంచాలి



- డాక్టర్ శ్రీధర్ కస్తూరి
- కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ వరల్డ్ హార్ట్ డే అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-బేగంపేట్

ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాల్లో గుండె జబ్బులతో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం, యుక్తవయస్సులో గుండె జబ్బుల బారిన పడుతున్న సంఘటనల పట్ల అవగాహన కల్పించేందుకు కిమ్స్ సన్ షైన్హా హాస్పిటల్లో శుక్రవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిమ్స్ సన్ షైన్ హార్ట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో డాక్టర్లు కేక్ కట్ చేసి వరల్డ్ హార్ట్ డేను జరుపుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, హెచ్ ఓడి డాక్టర్ శ్రీధర్ కస్తూరి మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుండె ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు వారంలో 45 నిమిషాల నుంచి ఒక గంట వ్యాయామం అవవసరమన్నారు. ఆరోగ్యకరమైన గుండె కోసం బ్యాలెన్స్ డైట్ చాలా ముఖ్యమని తెలిపారు. ఎడ్యుకేషన్ నెంబర్లు ఎంత ముఖ్యమో, జీవితంలో ఆరోగ్యకరమైన జీవితం గడిపేందుకు బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ నెంబర్లు అదుపులో ఉంచుకోవడం ముఖ్యమని తెలిపారు. కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో 14 మంది నిపుణులైన కార్డియాలజిస్టులతో 24 గంటలు కార్డియాక్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శైలేందర్ సింగ్ మాట్లాడుతూ మీ గుండెను మీరు ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే స్మోకింగ్ వదిలేసి, ప్రతీ రోజు వాకింగ్ చేయడం, ఒత్తిడికి దూరంగా ఉండటం వల్ల గుండె జబ్బుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి పిపిపి శ్రీ ద్వారా ' గుండె ఆరోగ్యానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి. గుండె ఆరోగ్యం కోసం పాటించాల్సిన నియమాలు, వదిలేయాల్సిన అలవాట్ల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సన్ షైన్ ఆర్ సీఓఓ సౌరబ్ గుప్తా, సీటి సర్జన్ డాక్టర్ పిఎన్ రావు, కార్డియాలజిస్టులు సందీప్ జనార్ధన్, రాజారాం, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ లింగస్వామి, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ పాథసారధి, డాక్టర్ హిమాన్షు బాటియా, డాక్టర్ సుబ్రమణ్యంతో, జీఎం చందర్ తేజావత్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తతో ప్రాణాలు కాపాడొచ్చు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గుండె జబ్బులను తగ్గించడానికి, మిమ్మల్ని, ఫ్యామిలీని రక్షించుకోవడానికి, దాని లక్షణాలను సకాలంలో గుర్తించడం చాలా ముఖ్యం. ఏదైనా పెద్ద ప్రాణాంతక ప్రమాదానికి ముందు శరీరానికి హెచ్చరికలు రావడం ముందుగా దాన్ని మనం గుర్తించడం ద్వారా, ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆర్. బాలాజీ మాట్లాడుతూ 'చాలా గుండెపోట్లు ఛాతీ మధ్యలో నొప్పి ఉంటుందని, అది కొన్ని నిమిషాలు లేదా అంతకంటే ఎక్కువసేపు ఉండవచ్చని, నొప్పి వచ్చి వెళ్లవచ్చని చెప్పారు. ఇది అసౌకర్య ఒత్తిడి, లేదా నొప్పి అనిపించవచ్చు. మీకు ఛాతీ నొప్పి ఉంటే, దాన్ని తేలికగా తీసుకోకండి, ఈసీజీ చేయించుకోండి, తద్వారా నొప్పికి ఖచ్చితమైన కారణం తెలుస్తుంది. ప్రజలు దీన్ని సాధారణ నొప్పిగా భావించి, ఇంటి నివారణల ద్వారా దాన్ని వదిలించుకోవడానికి ప్రయత్నించడం వల్ల చాలా కేసులు తీవ్రంగా మారుతాయని వైద్యులు అంటున్నారు. అలాంటి పరిస్థితిలో, ప్రతి ఒక్కరూ ఈ హెచ్చరిక గురించి తెలుసుకోవాలి, గుండెపోటు లక్షణాలను గుర్తించడం చాలా ముఖ్యం. గుండెపోటు లక్షణాలు చేతులు, వీపు, మెడ, దవడ లేదా పొట్టలో నొప్పి, చల్లని చెమట, వికారం లేదా మైకం, తక్కువ ఊపిరి మొదలైనవి. గుండెపోటు, చాలా అలసటగా అనిపించడం కూడా ప్రమాద లక్షణాలలో చేర్చబడ్డాయి. అదనంగా, పాదాల్లో మంటలు, ఉదరం వాపు గుండె వైఫల్యాన్ని సూచిస్తాయి. ఈ లక్షణాలను గుర్తించి, త్వరగా వైద్యునితో పరీక్షించుకోవడం వల్ల మీ ప్రాణాలను కాపాడుకోవచ్చు. మీ శరీరంలో మారుతున్న లక్షణాలను సమయానుకూలంగా గుర్తించండి. మీ జీవితాన్ని ఆరోగ్యకరంగా ఉంచుకోండి' అని తెలిపారు.

## ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వ్యాయామం తప్పనిసరి




- కేర్ గ్రూప్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ చౌరే

నవతెలంగాణ - ముషీరాబాద్

ఆరోగ్య పరిరక్షణ, గుండె పనితీరుకు ప్రత్యేక వ్యాయామం తప్పనిసరి అని కేర్ గ్రూప్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ చౌరే తెలిపారు. శుక్రవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ముషీరాబాద్ కేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో గుండె శస్త్ర చికిత్స తో పూర్తి ఆరోగ్యంగా మారిన పేషంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేర్ గ్రూప్స్ అండ్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ చౌరే, సీనియర్ కార్డియాలజిస్ట్ సూర్య ప్రకాష్, జాన్ క్రిస్తఫర్, సుజిత్ కుమార్, హాజరై మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పని ఒత్తిడి వలన అతి చిన్న వయసులోనే గుండెకు సంబంధించిన వ్యాధులు సంక్రమిస్తున్నాయని తెలిపారు. సరైన సమయంలో భోజనం వ్యాయామం చేయకపోవడం వల్ల అదే విధంగా పౌష్టికాహారం సమద్ధిగా లభించకపోవడంతో శరీరంలో అనేక మార్పులు సంభవించి క్రమేణ గుండె పని తీరుపై ప్రభావం చూపుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పని ఒత్తిడిని పక్కనపెట్టి యోగ వ్యాయామం చేయడం ద్వారా ఎటువంటి ఒత్తిడినైనా అధిగమించొచ్చని తెలిపారు. గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్సలు ముషీరాబాద్ కేర్ ఆస్పత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గుండె పని తీరుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పేషంట్లలో ధైర్యాన్ని నింపడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్ ఆపరేటర్ ఆఫీసర్ అబ్దుల్ రఫీ, రాజేందర్ మీడియా ప్రతినిధి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీలో కంచి చేనేత వస్త్రాల నిలయం 'సఖి' ప్రారంభం



- సందడి చేసిన మంజుల ఘట్టమనేని, ప్రియదర్శిని ఘట్టమనేని సిస్టర్స్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కట్టులోనే కనికట్టు చేసే అందం.. చీర సొంతం. ఈ చీర సొబగుల నిలయం ఇండియా. కాంచీపురం, ఉప్పాడ, కోట, బనారసి, గద్వాల్ వాటి ప్రాంతాల నేత శైలితోనే ఖ్యాతి గడించిన ప్రాంతాలుగా వెలుగొందుతున్నాయి. ఇక పైత్యానీ, ఆర్గాంజస్, హాఫ్ చీరలు, ఘాగ్రాలు, డిజైనర్ చీరలు మొదలైన వాటి శైలి కూడా భిన్నం. ఈ విభిన్న వస్త్ర శ్రేణికి నిలయంగా 'సఖి' నిలుస్తుంది. దక్షిణాది సంప్రదాయాలకు అనుగుణంగా ఉండే కంచి చేనేత చీరల కలెక్షన్‌కు ప్రసిద్ధి చెందినది 'సఖి'. వివిధ డిజైన్‌లు అండ్ ప్యాటర్న్‌లతో సంప్రదాయ, సమకాలీన వస్త్ర సోయగాలను అందిస్తూ 'సఖి' తమ ప్రత్యేకమైన షోరూం కేపీహెచ్‌బీలోని రెండ్డు నెంబర్ 1లో ప్రారంభించింది. ఇది ఈ బ్రాండ్‌కు మూడో షో రూం కావటం విశేషం. సఖి వ్యవస్థాపకులు రావులపల్లి దుర్గా చంద్రశేఖర్ అండ్ రావులపల్లి సాయి కృష్ణ మాట్లాడుతూ తమ ఎక్స్‌క్లూజివ్ షోరూం కేపీహెచ్‌బీలో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. జంట నగరాల్లో వివాహ అండ్ డిజైనర్ దుస్తుల కోసం అగ్ర శ్రేణి గమ్యస్థానాల్లో సఖి ఒకటి అని రమ్య రోహిణి జోడించారు. ఇక్కడ ఉన్న ప్రతీ చీర తమ చేత ప్రత్యేకంగా ఎంపిక చేయబడటం చేత తమ 'సఖి' ప్రతి ఒక్కరికీ ఇష్ట 'సఖి' గా నిలుస్తుందన్నారు. ఈ షోరూం ప్రారంభోత్సవంలో మంజుల ఘట్టమనేని, పూజ్య శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ వాసుదేవానంద గిరి స్వామి, పూజ్య శ్రీ యోగిని, శ్రీ చంద్ర కాళీ ప్రసాద మాతాజీ, (శ్రీ కాళీ వనాశ్రమం ఆశ్రమ అధిపతి), శ్రీ భాగవతుల వెంకట భార్గవ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయంపై అధికారులకు ప్రత్యేక శిక్షణ

- ప్రారంభించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి




నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఆయా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి పూర్తి స్థాయిలో అవగాహన ఎంతైనా అవసరమని, ఈ విషయంలో వారికి ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు వ్యయంపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో శాసనసభ ఎన్నికలు -2023 అభ్యర్థులు వ్యయంపై శిక్షణా కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అధికారులైన జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కేశూరామ్ నాయక్ పాల్గొనగా, రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్, డీసీవో శ్రీనివాసమూర్తి, జిల్లా ట్రెజరీ అధికారి నర్సింహారావు, ఆయా విషయాలపై రెండు వందల మందికి అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అధికారులు ఉదయం మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల అధికారులకు, సాయంత్రం కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజవకర్గాలకు చెందిన ఎన్నికల అధికారులకు ఎన్నికల శిక్షణా కార్యక్రమంలో విధులు, ఎన్నికల ఖర్చులు తదితర విషయాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఎన్నికల వ్యయానికి సంబంధించి మానిటరింగ్ చేయడం, ఈవీఎంలు, పోలింగ్ కేంద్రాలు, చట్టపరమైన నిబంధనలు, ఫిర్యాదులు తదితర వివరాల గురించి శిక్షణా కార్యక్రమంలో వివరించారు. జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉంటుందని, అందుకు చేపట్టాల్సిన కార్యాచరణను తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ, వీఎస్టీ, వీవీటీ, అకౌంటింగ్ బందం, ఎక్సైజ్ బృందం, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ అనే పదంలో ఉండేది రెండు అక్షరాలు మాత్రమే అయినా దానికి చాలా శక్తి ఉంటుంది. కానీ ఈ రోజుల్లో 'ప్రే' అంటే ప్రేమించటం 'మ' అంటే మరిచిపోవడం అనుకుంటున్నారు చాలా మంది. సాధారణంగా ప్రేమ పుట్టేటపుడు చెప్పి రాదు. కానీ పోయేటప్పుడు మాత్రం చాలా అల్లకల్లోలం చేస్తుంది. ప్రేమ ఎలా పుడుతుందో చెప్పలేం. కొందరిలో స్నేహంతో ప్రేమ కలుగుతుంది. అయితే ఎదుటి వ్యక్తి మనల్ని నిజంగానే ప్రేమిస్తున్నారా లేదా అవసరం కోసం వాడుకుంటున్నారా అనేది మాత్రం కచ్చితంగా తెలుసుకోవాలి. లేకపోతే తర్వాత చాలా ఇబ్బందులు ఎదుర్కొవల్సి ఉంటుంది. అలాంటి సమస్యతో రెండు కుటుంబాలు ఎలా ఇబ్బందులు పడుతున్నాయో ఈ వారం ఐద్వా అదాలత్‌లో చదువుకుందాం...

# జాలితో పుట్టేది ప్రేమ కాదు




ఐద్వా అదాలత్
సెల్: 9490098024

ప్రకాష్, పూజ ఇద్దరూ ఒకే సంస్థలో ఉద్యోగం చేసే వారు. ఇద్దరూ మంచి స్నేహితులు. ప్రకాష్‌కు పూజపై ప్రేమ ఎప్పుడు కలిగిందో తెలియదు. కానీ ఆమెను చూడకుండా ఉండలేకపోయేవాడు. ప్రతిరోజూ ఆమెతో కొద్దిసేపైనా మాట్లాడాలి. ఇద్దరూ కలిసి సరదాగా బయటకు వెళ్ళేవారు. అప్పుడప్పుడు ప్రకాష్ పూజను వాళ్ల ఇంటి దగ్గర డ్రాప్ చేసేవాడు. ఇద్దరి స్నేహం గురించి ఇరు కుటుంబాల్లో తెలుసు. ప్రకాష్‌కు అమ్మ, నాన్న, అక్క ఉన్నారు. అక్కకు పెండ్లి అయింది. ఆర్థికంగా బాగా స్థిరపడ్డ కుటుంబం వారిది. ప్రకాష్ ఉద్యోగం చేయకపోయినా వారికి వచ్చే కిరాయిలతోనే హాయిగా బతకొచ్చు. అవే నెలకు రెండు లక్షల వరకు వస్తాయి. ఇంకేంటి అంతా బాగానే ఉంది కదా! అనుకుంటున్నారా?

కానీ పూజకు అప్పటికే పెండ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్తతో గొడవై వచ్చి ఇక్కడ ఉద్యోగం చేసుకుంటుంది. ఆ సమయంలోనే ప్రకాష్‌కు పూజ పరిచయం అయింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. పూజ భర్త పెద్ద తాగుబోతు, పని చేయడు. అనుమానపు భర్తను భరించలేక వచ్చేసింది ఆమె. ప్రకాష్ పూజ ప్రేమలో పూర్తిగా మునిగిపోయాడు. అప్పుడు తెలిసింది అతనికి ఆమెకు పెండ్లి అయి ఇద్దరు పిల్లలు ఉన్నారని. పెండ్లయిన అమ్మాయిని ప్రేమించడం తప్పు అనుకున్నాడు. అప్పటి నుండి ఆమెకు దూరంగా ఉండటం మొదలుపెట్టాడు. దానికి పూజ కూడా ఒప్పు కుంది. కుటుంబసభ్యులు పెద్దల సమక్షం లో పంచాయితీ పెట్టి పూజను, పిల్లలను భర్తతో పంపించారు.

ఏడాది పాటు ఇద్దరూ బాగానే ఉన్నారు. మధ్య మధ్యలో ప్రకాష్‌తో ఫోన్‌లో మాట్లాడేది. భర్త తాగి వచ్చినపుడు ఆమెను కొట్టినపుడు ప్రకాష్‌కు చెప్పుకునేది. భార్యా భర్తల మధ్య మళ్లీ గొడవలు మొదలయ్యాయి. పూజ పిల్లలను తీసుకుని మళ్లీ తల్లి దగ్గరకు వచ్చేసింది. తిరిగి ఉద్యోగం చేయడం మొదలు పెట్టింది. హైదరాబాద్ వచ్చిన తర్వాత ప్రకాష్, పూజ తరచుగా కలుస్తుండేవారు. పూజ భర్తకు విడాకులు ఇవ్వాలనుకుంది. ఆ విషయం ఇంట్లో వాళ్ళతో చెప్పింది. దానికి వాళ్ళు ఒప్పుకోలేదు. దాంతో ఎవరికీ తెలియకుండా ఒక గుడిలో పూజ, ప్రకాష్ పెండ్లి చేసుకున్నారు. పూజ తనకు ఏదైనా అవసరమైతే ప్రకాష్‌కు ఫోన్ చేసేది. అప్పుడప్పుడు పిల్లల్ని తీసుకుని బయటకు వెళ్ళేవాడు. విషయం ఇంట్లో తెలిసి ప్రకాష్‌ని మందలిం చారు. 'పెండ్లయి ఇద్దరు పిల్లలున్న అమ్మాయితో ఎందుకు తిరుగు తున్నావు, వేరే అమ్మాయిని చూసి పెండ్లి చేస్తాం' అన్నారు. కానీ దానికి అతను ఒప్పుకోలేదు. 'పూజ విడాకులు తీసుకుని నాతో పాటే ఉంటుంది. ఇంక నేను మరో పెండ్లి ఎందుకు చేసుకోవాలి' అన్నాడు.

పూజతో 'నీ భర్తకు వెంటనే విడాకులు ఇవ్వు. లేకపోతే మన విషయం అందరికీ చెబుతాను' అంటూ బెదిరించాడు. దాంతో పూజ ప్రకాష్‌తో మాట్లాడటం మానేసింది. ఫోన్ నెంబర్ కూడా మార్చేసింది. ప్రకాష్ వాళ్ళ అమ్మ పూజకు ఫోన్ చేసి తిట్టింది. అందుకే ఆమె ప్రకాష్‌తో మాట్లాడటం మానేసింది. కానీ ప్రకాష్ ఆమెతో మాట్లాడకుండా, చూడకుండా ఉండలేక పోయాడు. అది అతని బలహీనత. దాంతో అవసరం అయినపుడల్లా అతనితో మాట్లాడేది. ఒక రోజు సడన్‌గా ప్రకాష్ ఆఫీస్ దగ్గరకు వచ్చింది. ఇద్దరి మధ్య పెద్ద గొడవ జరిగింది. పూజ, ప్రకాష్‌పై చేయి చేసుకుంది. అతన్ని బాగా కొట్టి అక్కడి నుంచి వెళ్ళిపోయింది. తోటి ఉద్యోగులు అతన్ని ఆస్పత్రిలో చేర్పించారు. ఇంత జరిగినా 'నాకు పూజ కావాలి' అనడంతో వాళ్ళ అక్క ప్రకాష్‌ను తీసుకుని ఐద్వా దగ్గరకు వచ్చింది.



మేము పూజకు ఫోన్ చేసి పిలిపిస్తే 'నాకు పెండ్లి అయింది. ఇద్దరు పిల్లలున్నారు. ప్రకాష్‌కు ముందు ఆ విషయం తెలియదు. తర్వాత అతనికి తెలిసింది. ఇప్పుడు అతనితో నేను ఉండలేను. నాకు నా భర్త అంటే ప్రాణం. నేను అతన్ని వదిలిపెట్టి ఇతనితో ఎలా ఉంటాను. నాకు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. భవిష్యత్‌లో నేను నా పిల్లలకు ఏం చెప్పాలి. నువ్వే కావాలి. నువ్వే కావాలి' అంటూ వేధిస్తున్నాడు. నేను ఎంత చెప్పినా అర్థం చేసుకోవడం లేదు. అందుకే కొట్టాను' అంది.

ప్రకాష్ కంటే నీకు పెండ్లయిందని తెలియదు, నీకు తెలుసు కదా? మరి అలాంటప్పుడు నీవు ఎందుకు అతనితో ఇంత దూరం వచ్చావు? నాకు పెండ్లై ఇద్దరు పిల్లలు ఉన్నారు అన్నపుడు దూరంగా ఉన్నాడు కదా! ఎందుకు నీవు మళ్ళీ అతని జీవితంలోకి వచ్చావు' అడిగాము. 'నా భర్త వల్ల నేను ప్రకాష్‌కు దగ్గరయ్యాను. అతను నన్ను హింసించే వాడు. బాగా తాగి వచ్చి కొట్టేవాడు. అలాంటి సమయంలో ప్రకాష్‌తో పరిచయం జీవితంపై ఆశలు పెంచింది. కానీ ఇలాంటి సంబంధానికి సమాజం ఒప్పుకోదు. నేను నా భర్తకు విడాకులు ఇవ్వడానికి మా ఇంట్లో కూడా ఒప్పుకోలేదు. నేను ఆయనకు విడాకులు ఇచ్చినా ప్రకాష్ కుటుంబం నన్ను ఒప్పుకోదు. ఇలాంటి పరిస్థితుల్లో నేను నా భర్త దగ్గర ఉంటేనే నాకూ నా పిల్లలకు గౌరవం' అంది.

ఎంత చెప్పినా ప్రకాష్ మాత్రం 'పూజ భర్తతో ఉంటే అతను ఆమెను బాగా చూసుకోడు. తన పిల్లలను కూడా నేను చూసుకుంటాను. ఆమె వాడితో కష్టాలు పడటం ఎందుకు? నాతో ఉంటే ఏ కష్టం లేకుండా హాయిగా చూసుకుంటాను. అతనిలో మార్పు వచ్చేది ఉంటే ఇదివరకే వచ్చేది కానీ రాలేదు. తనని నాతోనే ఉండమని చెప్పండి' అన్నాడు.

దాంతో మేము ప్రకాష్‌తో 'నీకు పూజపై ఉన్నది ప్రేమ కాదు, జాలి మాత్రమే. జాలితో జీవితాలు గడపడం చాలా కష్టం. జాలి కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. దాన్నే నువ్వు ప్రేమ అనుకుంటున్నావు. ఇవన్నీ ఇంతటితో ఆపేసెయ్. లేదంటే పెండ్లయి ఇద్దరు పిల్లలున్న అమ్మాయిని వేధిస్తున్నావని నీపై కేసు అవుతుంది. నీకు మంచి భవిష్యత్తు ఉంది. ఇద్దరూ ఎవరికీ తెలియకుండా గుడి దగ్గర దండలు మార్చుకున్నంత మాత్రాన అది పెండ్లి కాదు. నువ్వు నిజంగా పూజను ప్రేమిస్తే ఆమె ఎక్కడున్నా సంతోషంగా ఉండాలని కోరుకోవాలి. అంతేకాని బలవంతంగా నీతో ఉంచుకోవడం సరైంది కాదు. కాబట్టి ఆమెను మరిచిపోయి కొత్త జీవితం ప్రారంభించు' అని చెప్పి పంపించారు.


'నీకు పూజపై ఉన్నది ప్రేమ కాదు, జాలి మాత్రమే. జాలితో జీవితాలు గడపడం చాలా కష్టం. జాలి కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. దాన్నే నువ్వు ప్రేమ అనుకుంటున్నావు. ఇవన్నీ ఇంతటితో ఆపేసెయ్. లేదంటే పెండ్లయి ఇద్దరు పిల్లలున్న అమ్మాయిని వేధిస్తున్నావని నీపై కేసు అవుతుంది. నీకు మంచి భవిష్యత్తు ఉంది. ఇద్దరూ ఎవరికీ తెలియకుండా గుడి దగ్గర దండలు మార్చుకున్నంత మాత్రాన అది పెండ్లి కాదు. నువ్వు నిజంగా పూజను ప్రేమిస్తే ఆమె ఎక్కడున్నా సంతోషంగా ఉండాలని కోరుకోవాలి. అంతేకాని బలవంతంగా నీతో ఉంచుకోవడం సరైంది కాదు.

- వై. వరలక్ష్మి
9948794051

## అద్భుత ప్రయోజనాలు

బఠాణీలు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వీటిని అప్పుడప్పుడు మనం తీసుకునే ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు ఏంటో చూద్దాం...

- బఠాణీలు... నోటికి రుచినివ్వడమే కాదు వీటిని తీసుకోవడం వల్ల చక్కని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
- ఒమేగా 3 ఫ్యాట్స్, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉన్న బఠాణీ



లను తీసుకోవడం వల్ల చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.
- అల్జీమర్స్, ఆర్థరైటీస్ వంటి జబ్బులు రాకుండా బఠాణీల్లోని పోషకాలు అడ్డుకుంటాయి. ఎముకల్ని కాపాడతాయి.
- కొవ్వు శాతం తక్కువగా ఉన్న బఠాణీల్లో ప్రోటీన్, ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునేవారు వీటిని అధికంగా తీసుకోవాలి.
- బఠాణీల్లోని అధికమొత్తంలో ఉన్న ఫైటో న్యూట్రియెంట్స్ పొట్ట క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడుతాయి.
- ఫ్లేవనాయిడ్స్, యాంటీయాక్సిడెంట్స్ కలిగిన బఠాణీలను తినడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ మెరుగ్గా తయారవుతుంది.
- ఫైబర్ అధికంగా ఉన్న బఠాణీలు తీసుకోవడం వల్ల రక్తసరఫరా సరిగ్గా జరుగుతుంది. దీని వల్ల టైప్ 2 డయాబెటిస్ రాకుండా ఉంటుంది.
- బీ1, బీ2, బీ3, బీ6 విటమిన్స్ కలిగిన బఠాణీలు తీసుకోవడం వల్ల గుండెసమస్యల ముప్పు నుంచు తప్పించుకోవచ్చు.
- ఒక కప్పు బఠాణీలు 44శాతం విటమిన్ కె ని కలిగి ఉంటాయి. అందువల్ల వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారతాయి.

## ఇట్ల చేద్దాం

ఉదయాన్నే ఖాళీ కడుపుతో కాఫీలు, టీలు తాగే అలవాటు ఉంటే అనారోగ్య సమస్యలకు స్వాగతం పలికినట్లే... వీటి వల్ల హైడ్రోక్లోరిక్ ఆమ్లం (హెచ్‌సీఎల్) స్థాయిలు పెరిగి, గ్యాస్ట్రైటీస్ సమస్యలు ఏర్పడతాయి.



# పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి

(మొదటిపేజీ తరువాయి)

కూడా ఉన్నారు. ఈ ఘటన ఆత్మాహుతి దాడిగా తెలుస్తోంది. మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని మస్తుంగ్ జిల్లాలోని ఓ మసీదు వద్ద శుక్రవారం మధ్యాహ్నం ర్యాలీ నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఆ సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 59 మంది మతిచెందగా.. మరో 100 మందికి పైగా గాయపడినట్టు పాక్ మీడియా వెల్లడించింది. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

**అన్ని ఆస్పత్రుల్లో అత్యవసర పరిస్థితి...**

బలూచిస్తాన్ తాత్కాలిక సమాచార మంత్రి జాన్ అచక్జారు మాట్లాడుతూ ... ఈ బాంబు పేలుడులో తీవ్రంగా గాయపడినవారిని క్వెట్టాకు బదిలీ చేస్తున్నారని తెలిపారు. అన్ని ఆస్పత్రుల్లో అత్యవసర పరిస్థితి విధించబడిందని అన్నారు.

**భద్రతలను కఠినతరం చేయండి : కరాచీ పోలీసులకు ఆదేశాలు**

బాంబు పేలుడు నేపథ్యంలో... అధికార యంత్రాంగమంతా పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, ఈద్-ఐ-మిలాద్ ఊరేగింపుల కోసం పోలీసులు భద్రతా ఏర్పాట్లను కఠినతరం చేయాలని కరాచీ అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ పోలీసులను ఆదేశించినట్టు కరాచీ పోలీసులు తెలిపారు.

# త్వరలో అందరికీ మేలు చేసే శుభవార్త



నవతెలంగాణ-రామన్నపేట

త్వరలో రాష్ట్ర ప్రజలందరి మేలుకోరే శుభవార్త వింటారని, ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే మ్యానిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించబోతున్నారని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో 50 పడకల ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి, చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన, సబ్ ట్రెజరీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు.

అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ రంగం స్వర్ణ యుగంగా నడుస్తోందన్నారు. కోతలు లేకుండా 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అని, అందులో ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి కృషి ఉందన్నారు. పింఛన్లు పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల ఆత్మగౌరవం పెంచారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

రామన్నపేట మండల కేంద్రంలో 50 పడకల ఆస్పత్రికి మరో రూ.10 కోట్లు మంజూరు చేస్తూ మొత్తం 15 కోట్లతో ఆధునిక పరికరాల ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. నకిరేకల్‌లో 35 కోట్లతో వంద పడకల ఆస్పత్రి కడుతున్నామని, నల్లగొండ, సూర్యాపేటలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి దార్శనికతతో పదేండ్లుగా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి రామన్నపేట చెరువు పూడికతీతకు రూ.2 కోట్లు, కాలువల నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మరోసారి బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమిటి సందీప్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య అధ్యక్షులు దూదిమెట్ల బాలరాజు యాదవ్, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో మైనంపల్లి ఎఫెక్ట్..!

(మొదటిపేజీ తరువాయి)

ఒడ్డేందుకు సిద్ధమైందనే టాక్ వినిపిస్తోంది.

**మెదక్ నుంచి మైనంపల్లి రాజకీయ ప్రస్థానం**

మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన మైనంపల్లి హనుమంతారావు తన రాజకీయ ప్రస్థానాన్ని టీడీపీలో ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రంలో టిడిపీ మెదక్ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు రామాయంపేట నియోజకవర్గం నుంచి 2004లో ఆయన సతీమణి మైనంపల్లి వాణి టీడీపీ నుంచి పోటీ చేసి టీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. అప్పటి నుంచి మైనంపల్లి వర్సెస్ పద్మా దేవేందర్‌రెడ్డి కుటుంబాల మధ్య రాజకీయ వైరం మొదలైంది. ఆ తర్వాత నియోజకవర్గాలు మారడంతో రామాయంపేట రద్దైంది. దీంతో మైనంపల్లి 2009 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా మెదక్ నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ ఎన్నికల్లో పద్మాదేవేందర్‌రెడ్డి టీఆర్ఎస్ రెబెల్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2008 నుంచి 2009 వరకు హనుమంతరావు ఎమ్మెల్సీగా కూడా పనిచేశారు. రాష్ట్ర రాజకీయాల్లో వచ్చిన మార్పుల నేపథ్యంలో ఆయన మెదక్ నియోజకవర్గానికి దూరమై మల్కాజిగిరి కేంద్రంగా రాజకీయాలు చేశారు. బీఆర్ఎస్‌లో చేరిన ఆయన 2017 మార్చి 5న ఎమ్మెల్యేల కోటా కింద ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మల్కాజిగిరి నుంచి పోటీ చేసి గెలిచారు. బీఆర్ఎస్ నుంచి కొడుక్కి మెదక్, తనకు మల్కాజిగిరి టికెట్ కావాలని పట్టుపట్టినా ప్రయత్నం ఫలించలేదు. దీంతో బీఆర్ఎస్‌పై తిరుగుబాటు చేసి రాజీనామా చేశారు. కాంగ్రెస్ గూటిలో చేరి మల్కాజిగిరి నుంచి తండ్రి, మెదక్ నుంచి కొడుకు పోటీ చేసేందుకు హస్తం పెద్దల నుంచి హామీ తీసుకున్నట్టు తెలుస్తోంది. హనుమంతరావు మెదక్ జిల్లాలో బీఆర్ఎస్‌ను ఢీ కొట్టాలని చూస్తుండగా.. ఆయన్ను చిత్తు చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది.

**రెండు నియోజకవర్గాలపై పట్టుకు యత్నం**

నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాల్లో పట్టుబిగించేందుకు మైనంపల్లి తండ్రీకొడుకులు ప్రయత్నిస్తున్నారు. మెదక్ సొంత జిల్లా కావడంతో ఆ రెండు నియోజకవర్గాల్లో ఊరూరా అనుచగణముంది. వారిని యాక్టీవ్ చేస్తున్నారు. ఆర్నెళ్లుగా మైనంపల్లి రోహిత్ మెదక్ కేంద్రంగా రాజకీయాలు చేస్తున్నారు. మైనంపల్లి ఫౌండేషన్ పేరిట ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ అన్ని గ్రామాల్లోనూ అనుచరుల్ని ఏర్పాటు చేసుకున్నారు. దేవాలయాలు, ఇండ్లు, కమ్యూనిటీహాల్స్ నిర్మాణం, వైద్య, విద్య అవసరాల కోసం సాయం చేస్తున్నారు. ఇదంతా ఎన్నికల్లో కలిసొస్తుందని భావిస్తున్నారు. పద్మకు టికెట్ ప్రకటించగానే మైనంపల్లి అనుచరులు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు. దేవేందర్‌రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులుగా ఉన్న గంటా తిరుపతిరెడ్డికి టికెట్ ఇవ్వకుండా రోహిత్‌కు ఇస్తారనే ప్రచారం చేసుకుంటున్నారు.

బీఆర్ఎస్ పట్ల వ్యతిరేకత ఉన్న వాళ్లను తమకు అనుకూలంగా మల్చుకునేందుకు బేరసారాలు సాగిస్తున్నారు. పక్కనే ఉన్న నర్సాపూర్ నియోజకవర్గంలోనూ పట్టు బిగించాలనుకుంటున్నారు. బీఆర్ఎస్ టికెట్ రాకపోవ్వనే అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డితో హనుమంతారావు సంప్రదింపులు జరుపుతున్నారు. సునీతాలక్ష్మారెడ్డికి టికెట్ ఓకే కానున్నందున మదన్‌రెడ్డి అనుచరులు తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. దీన్ని తమకు అనుకూలంగా మల్చుకునేందుకు హనుమంతరావు మదన్‌రెడ్డికి పోన్లు చేసి మాట్లాడుతున్నారు. మదన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేలా ప్రేరేపించడం, లేదంటే ఆయన అనుచరుల్ని కాంగ్రెస్ వైపు తిప్పుకునేలా మైనంపల్లి కుటుంబం పావులు కదుపుతోంది. మరోవైపు మైనంపల్లి తండ్రీకొడుకులిద్దరూ కాంగ్రెస్ నుంచి పోటీ చేయడం ద్వారా బీఆర్ఎస్‌కు బలమైన ప్రత్యర్థులవుతారని కాంగ్రెస్ అధిష్టానం ఆశపడుతోంది. ఈ క్రమంలో హనుమంతరావు తన సొంత జిల్లాలో పట్టు బిగించి హరీశ్‌రావుకు విసిరిన సవాల్‌ను నిలబెట్టుకుంటారో.. లేక ట్రబుల్ షూటర్ హరీశ్‌రావు ఎత్తులకు చిత్తవుతారో వేచిచూడాలి.

# రాహుల్ గాంధీని కలిసిన మైనంపల్లి

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీతో శుక్రవారం భేటీ అయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో రాహుల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటిలో మైనంపల్లి హనుమంతరావుతో సహా ఆయన కొడుకు రోహిత్, మాజీ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, నక్కా ప్రభాకర్ గౌడ్, ఇతర నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా రాహుల్ పార్టీ నేతలతో కాసేపు ముచ్చటించారు. తెలంగాణలో పార్టీ విజయానికి అనుకూల వాతావరణం ఉన్నందున... మరింత ఉత్సాహంతో ముందుకెళ్లాలని సూచించినట్టు తెలిసింది.

**కెసి వేణుగోపాల్ తో బీసీ నేతల భేటి...**

రానున్న ఎన్నికల్లో బీసీలకు పెద్ద సంఖ్యలో సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ బీసీ నేతలు పార్టీ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు.



పార్లమెంట్ నియోజక వర్గానికి రెండు చొప్పున... మొత్తం 34 సీట్లు బీసీలకు కేటాయించాలని కోరారు. దీనిపై స్పందించిన కేసీ గోపాల్.. బీసీలకు సరైన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# రాష్ట్రపతి ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

ప్రక్రియ 2026 వరకూ అమల్లో ఉండనున్నది. దీంతో ఆ తరువాతే డీలిమిటేషన్ జరగాల్సి ఉంటుంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశం ఇప్పటిది కాదు. ఈ బిల్లును 1996లో హెచ్ డి దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ప్రవేశపెట్టింది. తరువాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ప్రవేశపెట్టినప్పటికీ ఈ బిల్లు సభ ఆమోదానికి నోచుకోలేదు. చివరకు ఈ బిల్లు 2010లో రాజ్యసభ ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగు లోనే ఉండిపోయింది. 2014లో లోక్‌సభ రద్దు కావడంతో అక్కడ బిల్లు మురిగిపోయింది. తాజాగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

# ఇండియాలోనే కొనసాగుతాం

(మొదటిపేజీ తరువాయి)

మాన్ ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. వ్యక్తిగత కేసులు లేదా వ్యక్తుల గురించి నేను మాట్లాడదలచుకోలేదు. కానీ మాదక ద్రవ్యాల బెడదను నివారించేందుకు మాత్రం మేం కట్టుబడి ఉన్నాం. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించాం. ఇందుకు పాల్పడే వ్యక్తులు ఎంతటి పెద్దవాళ్లయినా విడిచిపెట్టే ప్రసక్తి లేదు' అని కేజ్రీవాల్ తెలిపారు.పంజాబ్ పోలీసులు 2015లో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం కింద నమోదు చేసిన కేసుకు సంబంధించి ఖైరాను చండీగఢ్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం ఉదయం అరెస్టు చేశారు. ఈ అరెస్టును రాజకీయ ప్రతీకార చర్యగా కాంగ్రెస్ పంజాబ్ నాయకులు ఆరోపించారు. భగవంత్ సింగ్ మాన్ ప్రభుత్వంపై విమర్శలుచేశారు. ఇది రాజకీయ ప్రతీకార చర్యేనని పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరీంద్ సింగ్ రాజా వారింగ్ ఆరోపించారు. కాగా, కాంగ్రెస్ విమర్శలను పంజాబ్ ఆప్ సీనియర్ ప్రతినిధి జగ్తార్ సింగ్ ద్యాల్‌పుర తోసిపుచ్చారు. డ్రగ్స్ స్మగ్లర్లపై ఎలాంటి రాజీలేని వైఖరిని భగవత్ సింగ్ మాన్ ప్రభుత్వం అనుసరిస్తోందని, కాంగ్రెస్ నేతపై తగిన సాక్ష్యాలు ఉన్నాయని చెప్పారు.

# కేంద్రంలో మన ప్రమేయంతోనే ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

బోయలకు ఎస్టీ హోదా కోసం రెండుసార్లు తీర్మానం పంపినా కేంద్రం పట్టించుకోలేదని విమర్శించారు.గులాబీ జెండా ఎగిరే వరకు పాలమూరును కాంగ్రెస్, బీజేపీ పట్టించుకోలేదన్నారు. జిల్లాను దత్తత తీసుకున్నోళ్లు కూడా దగా చేశారన్నారు. 'నది పక్కన నేలలున్నా ఏ ప్రభుత్వం కూడా నీళ్లివ్వలేదు. ఆర్డీఎస్ తూములు పగులగొట్టి నీళ్ల తీసుకుపోతున్నా పట్టించుకోలేదు. అక్రమంగా నీళ్ల తీసుకుపోతుంటే హారతులిచ్చి పంపించింది దగుల్బాజీ కాంగ్రెస్ నేతలే' అని విమర్శించారు. వనపర్తి నియోజకవర్గంలో లక్షా 25 వేల ఎకరాలకు నీళ్లొచ్చాయంటే అది మంత్రి నిరంజన్ రెడ్డి ఘనత, కేసీఆర్ ఆశీస్సుల వల్లే సాధ్యమైందని చెప్పారు. నిరంజన్‌రెడ్డి కేసీఆర్ కుడిభుజంగా తెలంగాణ జెండా ఎత్తి గ్రామగ్రామాన ఉద్యమాన్ని రగిలించారన్నారు. అత్యధిక మెజారిటీతో నిరంజన్ రెడ్డిని మళ్లీ గెలిపించాలని కోరారు.

# అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అక్టోబర్ 3న కేంద్ర ఎలక్షన్ కమిషన్ అధికారుల పర్యటన సందర్భంగా అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. ఈసీ అధికారుల రాష్ట్ర పర్యటనకు సంబంధించి చేసిన ఏర్పాట్లపై శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి చెందిన ఇతర సభ్యులు వచ్చే నెల 3 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఈసీ సభ్యులు తమ మూడు రోజుల పర్యటనలో ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు/సీపీలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తారని సీఎస్ తెలిపారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సంబంధిత అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, అధికారులు అన్ని వివరాలను ఒకే పద్ధతిలో అందించాలని ఆమె అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల వివరాల ను అందించాలనీ, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లతో చర్చించి వీల్‌చైర్‌లు కొనుగోలు చేసి పోలింగ్ కేంద్రాల వద్ద ఉంచాలని ఆదేశించారు. ఏఈఆర్ఓ/ఈఆర్ఓల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలనీ, సమీకృత సరిహద్దు చెక్‌పోస్టుల వివరాలను కూడా ఈసీ అధికారులకు అందుబాటులో ఉంచాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సీఈవో వికాస్‌రాజ్ వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కర్నాటక బంద్ ప్రశాంతం

**బెంగళూరు:** కావేరీ జలాలను తమిళనాడుకు విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ కర్నాటకలో శుక్రవారం జరిగిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. కన్నడ, రైతు, సినిమాలకు చెందిన సుమారు 100 సంఘాలు పిలుపు మేరకు ఈ రాష్ట్ర బంద్ జరిగింది. ఈ బంద్‌కు మద్దతుగా హోటళ్లు, విద్యా, వ్యాపార సంస్థలు మూతబడ్డాయి. ట్యాక్సీలు, ఆటోలు కూడా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. యాప్ ఆధారిత ట్యాక్సీ సేవలు కూడా పనిచేయట్లేదు. దీంతో కర్ణాటక ప్రజల సాధారణ జీవనం స్థంభించింది. ఈ బంద్ సందర్భంగా బెంగళూరులోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం ముందు జరిగిన కార్యక్రమంలో కర్ణాటకకు చెందిన ప్రముఖ సినీ నటులు పాల్గొన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ఖండించారు. కర్ణాటక రక్షణ వేదికె, జయ కర్ణాటక సంఘం, హసిరుసేన, చెరకు సాగుదారుల సంఘం, ట్యాక్సీ- ఆటోరిక్షా సంఘాలు, కర్నాటక చలనచిత్ర వాణిజ్య మండలి, సినిమా కళాకారుల సంఘం తదితర వందకు పైగా సంస్థలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఉదయం ఆరు గంటల నుంచే బంద్ మొదలైంది. బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బంద్ దృష్ట్యా శుక్రవారం అర్ధరాత్రి వరకు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పలు చోట్ల సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కేఆర్ఎస్ ఆనకట్ట, పర్యాటక, చారిత్రక కట్టడాల వద్ద ప్రభుత్వం భద్రతను పెంచింది. అటు తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బంద్ ప్రభావం విమాన రాకపోకలపైనా పడింది. బెంగళూరు విమానాశ్రయంలో శుక్రవారం 44 విమాన సర్వీసులు రద్దయ్యాయి. బంద్ నేపథ్యంలో చాలా మంది ప్రయాణికులు తమ టికెట్లను క్యాన్సిల్ చేసుకోవడంతో ఈ విమాన సర్వీసులను రద్దు చేసినట్టు తెలుస్తోంది.

# నవచిత్రం

## ఊరికి ఆత్మ ఉంటే?

మనుషులకి ఆత్మలు ఉన్నట్టే ఒక ఊరికి ఆత్మ ఉంటే?, ఆ ఆత్మ తన కథ తానే చెబితే ఎలా ఉంటుంది అనే ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'మధురపూడి గ్రామం అనే నేను'.

శివ కంఠమనేని హీరోగా నటించిన ఈ చిత్రానికి మల్లి దర్శకత్వం వహించారు. జి రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కేఎస్ శంకర్ రావు, ఆర్ వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది.



శివ కంఠమనేని, క్యాథలిన్ గౌడ


ఈ సందర్భంగా దర్శకుడు మల్లి మాట్లాడుతూ, 'ఒక డిఫరెంట్ స్ట్రీన్ ప్లే బేస్డ్ సినిమా ఒక ఊరిలో ఎమైతే ఎగ్జైటింగ్ అంశాలు ఉంటాయో అవన్నీ ఈ మట్టి కథలో ఉన్నాయి. ఒంగోలు, చీరాల బ్యాక్‌డ్రాప్‌లో జరిగే కథ ఇది. రాజమండ్రి, మచిలీపట్నం, హైదరాబాద్‌లోని పలు అందమైన ప్రదేశాల్లో షూటింగ్ జరిపాం. హీరోగా శివ కంఠమనేని అద్భుతంగా నటించారు. హీరోయిన్‌గా క్యాథలిన్ గౌడ ఒక డిఫరెంట్ పాత్రలో తప్పక మెప్పిస్తుంది. భరణి శంకర్, సత్య, నూకరాజు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు' అని అన్నారు. 'కాన్సెప్ట్ ఓరియంటేషన్‌తో ఒక మంచి యాక్షన్ డ్రామాగా ఖర్చుకి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించాం. ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. అక్టోబర్ 13న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్ చేస్తున్నాం. త్వరలోనే ట్రైలర్‌తో మీ ముందుకు వస్తాం' అని నిర్మాతలు చెప్పారు.



వరుణ్ తేజ్

## రూ.50 కోట్లకు మించి..

వరుణ్ తేజ్ నటిస్తున్న తెలుగు, హిందీ ద్విభాషా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్' పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఇప్పటివరకు చూడని భయంకరమైన వైమానిక దాడులు, భారత వైమానిక దళ ధైర్య సాహసాలని చూపే చిత్రంగా ఇది రూపొందుతోంది. వరుణ్ తేజ్ బ్రేవ్ ఎయిర్ ఫోర్స్ పైలట్‌గా నటిస్తున్న ఈ చిత్రం జాతీయ నేపథ్యంలో గ్రాండ్ స్కేల్ మేకింగ్‌తో భారీ బజ్‌ను సంపాదించింది. దీంతో ఈ సినిమా నాన్-థియేట్రికల్ హక్కులు, శాటిలైట్, డిజిటల్/స్ట్రీమింగ్, ఆడియో అన్ని భాషలకు సంబంధించిన ఇతర హక్కులతో సహా రూ. 50 కోట్లకి పైగా అమ్ముడయ్యాడని చిత్ర బృందం తెలిపింది. వరుణ్ తేజ్‌కి ఇప్పటివరకు ఇదే బిగ్గెస్ట్ ప్రైస్. ఈ విజువల్ గ్రాండియర్‌తో వరుణ్ తేజ్ హిందీలో అరంగేట్రం చేస్తుండగా, రాడార్ ఆఫీసర్ పాత్రను పోషించిన మానుషి చిల్లర్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతున్నారు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్ నుండి సందీప్ ముద్దా నిర్మించారు. నందకుమార్ అబ్బినేని, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహ నిర్మాతలు. యాడ్-ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రాఫర్, వీఎఫ్ఎక్స్ నిపుణుడు శక్తి ప్రతాప్ సింగ్ హడా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శక్తి ప్రతాప్ సింగ్ హడా, అమీర్ ఖాన్, సిద్ధార్థ్ రాజ్ కుమార్ రాసిన ఈ చిత్రం డిసెంబర్ 8న తెలుగు, హిందీలో విడుదల కానుంది.



ప్రభాస్

## సలార్ పార్ట్-1 డిసెంబర్ 22న రిలీజ్

ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని అటు ప్రభాస్ ఫ్యాన్స్ ఇటు ప్రేక్షకుల ఎదురు చూపులకు ఎట్టకేలకు హోంబలే ఫిల్మ్స్ తెరదించుతూ, 'సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్' రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేసింది. ప్రభాస్, ప్రశాంత్‌నీల్ కాంబోలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.

ఈ నేపథ్యంలో ఈ చితాన్ని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేయనుండటంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక రిలీజ్ డేట్ పోస్టర్‌ను చూసిన ఆయన ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోతున్నారు. ఈ పోస్టర్‌లో ప్రభాస్ బీభత్సం సృష్టించినట్టుగా కనిపిస్తోంది. ఒళ్లంతా రక్తంతో ప్రతినాయకులను వేటాడి, వెంటాడినట్టుగా ఆయన చేతిలో కత్తిని చూస్తేనే ఇందులో ఎలాంటి యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతోన్నాయో అర్థం అవుతోంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన శృతిహాసన్ నటించింది.



విజయ్ ఆంటోని

## నియంతలపై సామాన్యుడి పోరాటం

విజయ్ ఆంటోనీ 'హిట్లర్'గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. చెందూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ 7వ ప్రాజెక్ట్‌గా దీన్ని నిర్మిస్తోంది. డీటీ రాజా, డీఆర్ సంజయ్ కుమార్ నిర్మాతలు. ధన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైన్ జర్నీ నేపథ్యంగా రూపొందించిన ఈ మోషన్ పోస్టర్ సినిమా పై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ప్రజాస్వామ్యం పేరుతో కొందరు పాలకులు నియంతల్లా వ్యవహరిస్తున్నారు. అలాంటి నియంతను ఎదుర్కొనే ఓ సాధారణ పౌరుడి కథే హిట్లర్. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ మూవీని త్వరలో పాన్ ఇండియా స్థాయిలో హిందీతో పాటు తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో మేకర్స్ రిలీజ్ చేయబోతున్నారు.



శ్రద్ధా శ్రీనాథ్

## భయపెట్టే కలియుగం

శ్రద్ధా శ్రీనాథ్, ' కాంతార' ఫేమ్ కిషోర్ నటించిన చిత్రం 'కలియుగం'. 2064లో ఈ మానవాళికి ఏమవుతుంది?, ఎలాంటి మార్పులు సంభవిస్తాయి? అనే అంశాల ఆధారంగా ఇండియాలోనే తొలిసారి పోస్ట్ అపోకలిప్స్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని ఆర్ కె ఇంటెర్నేషనల్ బ్యానర్‌లో కె ఎస్ రామకృష్ణ నిర్మిస్తున్నారు. ప్రకటనల రంగంలో ఎన్నో యాడ్స్‌కి డైరెక్టర్‌గా పనిచేసిన ప్రమోద్ సుందర్ తొలిసారిగా మెగా ఫోన్ పట్టి ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. భారతీయ సినిమాల్లో ఇప్పటివరకు రాని కథతో హర్రర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలోనే తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో రిలీజ్ కానుంది.



క్రిష్ సిద్దిపల్లి, కాష్వీ

## ఆద్యంతం వినోదభరితం

సస్ స్టూడియో బ్యానర్ పై శ్రీనిధి క్రియేషన్స్ సమర్పణలో నిర్మిస్తున్న తాజా చిత్రం 'జంధ్యాల గారి జాతర 2.0'.

శుక్రవారం ఈ సినిమా అతిరథమహారథులు సమక్షంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. పృథ్వీ, హీరో, హీరోయిన్‌పై తొలిషాట్‌ను చిత్రీకరించారు. ఈ సందర్భంగా పృథ్వీ మాట్లాడుతూ,'ఈ సినిమా ఫుల్ లెన్త్ కామెడీ చిత్రంగా తెలుగు పరిశ్రమలో ఒక ముద్ర వేసుకుంటుంది. నా కూతురు శ్రీలు కూడా ఈ సినిమాలో నటించడం సంతోషంగా ఉంది' అని అన్నారు.

'ఈ సినిమాకి జంధ్యాల పేరు పెట్టడంతో ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడతాయి. అయితే ఆ అంచనాలను ఈ సినిమా కచ్చితంగా అందుకుంటుంది' అని దర్శకుడు వాల్మీకి చెప్పారు. హీరో క్రిష్ సిద్దిపల్లి మాట్లాడుతూ, 'సినిమా ఆద్యంతం హాస్య భరితంగా ఉంటుంది. ప్రేక్షకులకు విందు భోజనం లాంటి సినిమా ఇది' అని తెలిపారు. క్రిష్ సిద్దిపల్లి, కాష్వీ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, పోసాని కృష్ణ మురళి, సత్య అజయ్ గోష్, రాజీవ్ కనకాల, రఘుబాబు, ప్రిన్స్, నాగినీడు, పవిత్ర నరేష్, పూర్ణ, సురేఖ వాణి, దువ్వాసి మోహన్ తదితరులు నటిస్తున్నారు.

# ఇషా మళ్లీ డబుల్ ధమాకా

- తెలంగాణ షూటర్‌కు రెండు రజతాలు
- 50మీ రైఫిల్ 3పీలో ప్రపంచ రికార్డుతో పసిడి
- సాకేత్, రామ్‌కుమార్‌లకు సిల్వర్ మెడల్
- హాంగ్జౌ ఆసియా కీడలు 2023



**హాంగ్జౌలో టీమ్ ఇండియా షూటర్ల గురి తప్పటం లేదు. వరుసగా పతకాలు కొల్లగొడుతున్న మన షూటర్లు.. 2006 దోహా ఆసియా క్రీడల్లో నెలకొల్పిన 14 మెడల్స్ ఆల్ టైమ్ రికార్డును బద్దలు కొట్టారు. తెలంగాణ స్టార్ ఇషా సింగ్ రెండు మెడల్స్‌తో మెరువగా.. పాలక్ పసిడి సొంతం చేసుకుంది. మెన్స్ విభాగంలోనూ ప్రపంచ రికార్డుతో పసిడి పతకంతో పాటు మరో సిల్వర్ మెడల్ సొంతమైంది. టెన్నిస్‌లో వెండి, స్క్వాష్‌లో కాంస్యం సాధించిన టీమ్ ఇండియా.. ఓవరాల్‌గా 33 మెడల్స్‌తో పతకాల పట్టికలో నాల్గో స్థానానికి చేరుకుంది.**

నవతెలంగాణ-హాంగ్జౌ

తెలంగాణ స్టార్, భారత వర్ధమాన షూటర్ ఇషా సింగ్ మళ్లీ మెరిసింది. బుధవారం 25 మీటర్ల ఎయిర్ రైఫిల్ జట్టు విభాగంలో గోల్డ్, వ్యక్తిగత విభాగంలో వెండి సాధించిన ఇషా సింగ్.. ఓ విరామం అనంతరం మరో రెండు పతకాలు కొల్లగొట్టింది. దీంతో ఆసియా క్రీడల చరిత్రలో నాలుగు పతకాలు సాధించిన తొలి షూటర్‌గా ఇషా సింగ్ చరిత్ర సృష్టించింది. శుక్రవారం జరిగిన పోటీల్లో తొలుత మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగం జట్టు ఈవెంట్‌లో ఇషా సింగ్ సిల్వర్‌తో మెరిసింది. పాలక్, దివ్య సుబ్బరాజు జతగా జట్టు విభాగంలో ఇషా సింగ్ సత్తా చాటింది. పసిడి వేటలో ఇషా సింగ్ వరుసగా 95, 97, 95, 99, 97, 96 స్కోరు నమోదు చేసింది. పాలక్ 97, 97, 96, 95, 96, 96 స్కోర్లతో మెరువగా.. దివ్య సుబ్బరాజు 95, 97, 95, 99, 93, 96 స్కోర్లు సాధించింది. ఓవరాల్‌గా 1731 పాయింట్లు సాధించిన భారత్ రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది. 1736 పాయింట్లతో చైనా అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం దక్కించుకోగా.. చైనీస్ తైపీ 1723 పాయింట్లతో కాంస్య పతకం ఖాతాలో వేసుకుంది. ఇక 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత్ తిరుగులేని ఆధిపత్యం చెలాయించింది. పాలక్ పసిడి పతకం నెగ్గగా.. ఇషా సింగ్ వెండి పతకం సాధించింది.



మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన ఇషా సింగ్, పాలక్, దివ్య సుబ్బరాజు

అర్హత రౌండ్‌లో పాలక్ 577 పాయింట్లతో ఏడో స్థానంలో నిలువగా.. ఇషా సింగ్ 579 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఇక పతక వేటలో పాలక్ 242.1 పాయింట్లతో ఆసియా క్రీడల రికార్డు నమోదు చేసి పసిడి పతకం సాధించింది. 239.7 పాయింట్లతో ఇషా సింగ్ వెండి పతకం దక్కించుకుంది. పాకిస్థాన్ అమ్మాయి ఇషామాలె 218.2 పాయింట్లతో కాంస్యంతో సరిపెట్టుకుంది.

**ప్రపంచ రికార్డుతో పసిడి :** మెన్స్ విభాగంలోనూ షూటర్లు అదరగొట్టారు. 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ ఈవెంట్‌లో భారత్ పసిడి పతకం కొల్లగొట్టింది. ఐశ్వరీ ప్రతాప్ సింగ్, స్వప్నిల్ కుశాలె, అఖిల్ షియోరాన్ త్రయం తొలి సిరీస్ నుంచీ ముందంజ వేసింది. ప్రతాప్ సింగ్ వరుస సిరీస్‌ల్లో 292, 297 పాయింట్లు సాధించగా.. స్వప్నిల్ 296, 297 పాయింట్లు.. అఖిల్ 295, 292 పాయింట్లు గురి పెట్టారు. ఓవరాల్‌గా 1769 పాయింట్లు సాధించిన మనోళ్లు.. అమెరికా 2022 పెరూలో నెలకొల్పిన 1761 పాయింట్ల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టారు. అమెరికా షూటర్లు నెలకొల్పిన రికార్డును ఎనిమిది పాయింట్లు మెరుగుపర్చిన మనోళ్లు.. పసిడి పతకం దక్కించుకున్నారు. 1763 పాయింట్లతో చైనా సిల్వర్ మెడల్, 1748తో దక్షిణ కొరియా కాంస్య పతకం సాధించాయి. ఇక మెన్స్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ విభాగం వ్యక్తిగత ఈవెంట్‌లోనూ భారత్‌కు పతకం దక్కింది. అర్హత రౌండ్‌లో స్వప్నిల్, ఐశ్వరీ ప్రతాప్ సింగ్‌లు ఫైనల్స్‌కు అర్హత సాధించారు.

క్వాలిఫికేషన్‌లో అఖిల్ షియోరాన్ 587 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచినా.. ఓ దేశం నుంచి గరిష్టంగా ఫైనల్స్‌కు ఇద్దరు మాత్రమే అర్హత సాధించగలరు. దీంతో మెరుగైన స్థానాల్లో నిలిచిన స్వప్నిల్, ఐశ్వరీలు పతక పోరుకు చేరుకున్నారు. ఫైనల్లో ప్రతాప్ సింగ్ తోమర్ మెరిశాడు. 459.7 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించాడు. 438.9 పాయింట్లు సాధించిన స్వప్నిల్ కుశాలె నాల్గో స్థానంలో నిలిచి పతకానికి అడుగు దూరంలో ఆగిపోయాడు. చైనా కుర్రాడు 460.6 పాయింట్లతో ఆసియా క్రీడల రికార్డు స్కోరుతో పసిడి పతకం సాధించాడు. చైనా షూటర్‌కే 448.3 పాయింట్లకు కాంస్య పతకం లభించింది. ఆసియా క్రీడల్లో శుక్రవారం పోటీల్లో భారత్ షూటింగ్‌లోనే ఏకంగా ఐదు పతకాలు సొంతం చేసుకుంది.

**సాకేత్, రామ్‌కుమార్‌కు సిల్వర్ :** టెన్నిస్‌లో సాకేత్ మైనేని, రామ్‌కుమార్ రామనాథన్ జోడీ సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది. పురుషుల డబుల్స్ ఫైనల్లో పసిడి వేటలో మనోళ్లు తడబడ్డారు. 4-6, 4-6తో వరుస సెట్లలో చైనీస్ తైపీ జోడీ చేతిలో ఓటమి చెందారు. చైనీస్ తైపీ జంట పసిడి సాధించగా.. రామ్‌కుమార్, సాకేత్ జోడీ వెండి పతకం సొంతం చేసుకున్నారు. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రోహన్ బోపన్న, రుతుజ జంట ఫైనల్లో అడుగుపెట్టింది. 6-1, 3-6, 10-4తో చైనీస్ తైపీ జోడీపై విజయం సాధించిన మనోళ్లు పసిడి వేటకు సిద్ధమయ్యారు. ఇదిలా ఉండగా, స్క్వాష్‌లో భారత్‌కు మహిళల జట్టు తొలి పతకం అందించింది. మహిళల జట్టు విభాగంలో సెమీఫైనల్లో టీమ్ ఇండియా పరాజయం పాలైంది. హాంగ్‌కాంగ్ 2-1తో భారత్‌పై గెలుపొంది ఫైనల్లోకి ప్రవేశించింది. సెమీస్‌లో పోరాడిన మన అమ్మాయిలు కాంస్య పతకంతో సరిపెట్టుకున్నారు. స్క్వాష్ మెన్స్ జట్టు కనీసం రజతం ఖాయం చేసుకుంది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో మలేషియాపై 3-1తో గెలుపొందిన భారత్ ఫైనల్లోకి చేరుకుంది. 11-8, 11-6, 10-12, 11-3తో మలేషియాను మనోళ్లు చిత్తు చేశారు. పసిడి పోరులో పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది.

'తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ ఆసియా క్రీడల్లో నాలుగు పతకాలు సాధించటం రాష్ట్రానికి, దేశానికి ఎంతో గర్వకారణం. జట్టు విభాగంలో, వ్యక్తిగత విభాగంలో రెండేసి పతకాలతో ఈ ఘనత సాధించిన తొలి అథ్లెట్‌గా నిలిచింది. ఇషా సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.2 కోట్లు, ఇంటి స్థలంతో గొప్పగా ప్రోత్సహించింది. రానున్న పారిస్ ఒలింపిక్స్‌లోనూ ఇషా సింగ్ మెడల్ సాధించేందుకు అవసరమైన ప్రోత్సాహం రాష్ట్ర ప్రభుత్వ, శాట్స్ అందిస్తాయి'

- డాక్టర్ ఆంజనేయ గౌడ్, శాట్స్ చైర్మెన్



## అథ్లెటిక్స్‌లో తొలి మెడల్

ఆసియా క్రీడల్లో టీమ్ ఇండియా ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో పతకాల ఖాతా తెరిచింది. అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం నుంచే ఆరంభం కాగా.. తొలి రోజే భారత్‌కు పతకం దక్కింది. మహిళల షాట్‌పుట్‌లో కిరణ్ బలియన్ కాంస్య పతకం సాధించింది. ఫైనల్లో మూడో ప్రయత్నంలో ఇనుప గుండును 17.36 మీటర్ల దూరం విసిరిన కిరణ్ బలియన్.. పతకం సొంతం చేసుకుంది. పతక పోటీలో వరుసగా



15.42, 16.84, 17.36, 16.76, 16.79, 16.87 మీటర్లు దూరం విసిరింది. చైనా అథ్లెట్లు చెన్ గాంగ్, చెన్ సాంగ్‌లు వరుసగా 19.58 మీటర్లు, 18.92 మీటర్లతో పసిడి, రజత పతకాలు సాధించారు.

## ఆ సొమ్ము 6 వారాల్లో చెల్లించండి!

### హెచ్‌సీఏ ఆస్తులు, ఖాతాలు పునరుద్ధరణ

హైదరాబాద్ : ఆర్బిట్రేషన్ కోర్టు తీర్పు అమలు చేయకుండా ఏడేండ్లు కాలయాపన చేసిన హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఆస్తులు, బ్యాంక్ ఖాతాలు స్తంభింపజేస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను శుక్రవారం తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. 2004లో ఉప్పల్ క్రికెట్ స్టేడియం నిర్మాణం సమయంలో విశాఖ ఇండస్ట్రీస్‌తో హెచ్‌సీఏ ఒప్పందం చేసుకుంది. రూల్స్‌కు విరుద్ధంగా విశాఖతో ఒప్పందాన్ని హెచ్‌సీఏ రద్దు చేసింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విశాఖ ఇండస్ట్రీస్ ఆర్బిట్రేషన్ కోర్టుకు వెళ్లగా.. రూ.25.92 కోట్లు విశాఖకు





చెల్లించాలని హెచ్‌సీఏను కోర్టు ఆదేశించింది. ఏడేండ్లుగా హెచ్‌సీఏ ఈ తీర్పును పట్టించుకోలేదు. దీంతో బిజెపి నాయకుడు, హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు వివేకానంద్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైదరాబాద్‌లో ప్రపంచకప్ మ్యాచులు, సుప్రీంకోర్టు నియమిత ఏకసభ్య కమిటీ విధులకు విఘాతంతో జిల్లా కోర్టు ఆదేశాలను హైకోర్టు పక్కనపెట్టింది. హెచ్‌సీఏ ఆస్తులు, బ్యాంక్ ఖాతాలను డీఫ్రీజ్ చేసింది. ఇదే సమయంలో ఆరు వారాల్లో విశాఖ ఇండస్ట్రీస్‌కు రూ.17.5 కోట్లు చెల్లించాలని హెచ్‌సీఏను ఆదేశించింది.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.